Crime News
# క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

### ఢిల్లీలో అవినీతి ఆప్‌ను
## చీపురుతో ఊడ్చేశారు



**కరీంనగర్,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):** ఢిల్లీ ప్రజలు చీపురుతో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని , ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ప్రజాస్వామ్య బద్ధమైన పాలన ఢిల్లీ ప్రజలు కోరుకున్నారని చెప్పారు. ఇక తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలవబోతున్నామని అన్నారు. తెలంగాణలో రాబోయేది బిజెపి అధికారమేనని అన్నారు. శనివారం కరీంనగర్‌లో బీజేపీ పట్టభద్రుల సంకల్పయాత్ర జరిగింది. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఈ యాత్రలో పాల్గొన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు తమకు వద్దని ప్రజలు అనుకున్నారని బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందేనని అన్నారు. మేధావివర్గం అంతా బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు.

సంపుటి : 2 | సంచిక : 111 | ఆదివారం 9-02-2025 | పేజీలు : 4 | వెల: 5.00



### 10న చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం

అమరావతి,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్): ఏపీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు, రుణాలు అందించి వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఈ నెల 10వ తేదీన సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాం కర్ల సమావేశం జరుగనున్నది. 229, 230వ బ్యాంకర్ల సమావేశాలను ఒకేసారి నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



### భీమిలి బీచ్‌లో అక్రమంగా నిర్మాణాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 8 (హైదరాబాద్ న్యూస్): సీఆర్‌జడ్ నిబంధనలకు విరుద్ధంగా భీమిలి బీచ్‌లో నిర్మాణాలు చేపట్టారని హైకోర్టులో పిటిషన్ దాఖలు కాగా, దీని విచారణ చేసిన కోర్టు విచారణకు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో భీమిలి బీచ్‌లో జీవీఎంసీ అధికారులు శనివారం సర్వే చేపట్టారు. సీఆర్‌జడ్, ఆర్‌డీవో, పీసీబీ, మున్సిపల్ అధికారులు సర్వేలో పాల్గొన్నారు.



### ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8(హైదరాబాద్ న్యూస్): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిజెపికే పట్టం కట్టారు. 47 సీట్లలో బిజెపి ముందంజలో ఉంది. దీంతో బిజెపికి గెలుపు ఖరారు కానుందనే సంకేతం కనిపిస్తోంది. మరోవైపు ఆప్ 23 సీట్లలో ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యంలో ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ప్రజా తీర్పును అంగీకరిస్తున్నామని అన్నారు. అధికారంలోకి రానున్న బిజెపికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆ పార్టీకి ఆయన విజ్ఞప్తి చేశారు.

**ఆప్ నుంచి..కేజ్రీవాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి లభించిందని ప్రధాని మోదీ అన్నారు. ఇది ఢిల్లీ ప్రజలకు పండగ రోజని అన్నారు. ఇంతటి విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్ధిలో చూపిస్తామన్నారు. ఢిల్లీలో బీజేపీ విజయం సామాన్యమైనది కాదు.. ఢిల్లీ వికాస్ , విజన్ కోసం ముందుకెళ్తామన్నారు. ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారు. ఢిల్లీ ప్రజల సేవకోసమే బీజేపీ ఉన్నదని అన్నారు.**



- ఇది ఢిల్లీ ప్రజలకు ముమ్మాటికీ పండగ రోజే
- ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్ధిలో చూపిస్తాం
- ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ
- జీరోతో పోటీపడ్డ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ
- బిజెపి కార్యాయలంలో విజయోత్సవ సభలో మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8(హైదరాబాద్ న్యూస్):** ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిన విషయం తెలిసిందే. మొత్తం70 కి పైగా అసెంబ్లీ స్థానాలకు బీజేపీ48 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. మ్యాజిక్ ఫిగర్ ను దాటి 27 ఏళ్ల తర్వాత అధికారం చేపట్టబోతుంది. బిజెపి కార్యాలయంలో జరిగిన విజయోత్సాహ సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు అమిత్ షా, నడ్డాలు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ఢిల్లీ నేతలు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..ఆప్ అరాచకాలు.. ఆడంబరాలకు ఇది అంతం అన్నారు.. మూడో సారి లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించాం. మోదీ గ్యారంటీలను ఢిల్లీ ప్రజలు నమ్మారు.. షార్ట్ కట్ రాజకీయాలకు షాకిచ్చి ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. దిల్లీలో విజయం సామాన్య విజయం కాదు. వికసిత్ రాజధానిగా మార్చే అవకాశం మాకు ఇచ్చారు. దిల్లీని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాం. మా పార్టీపై నమ్మకం ఉంచిన దిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు. దిల్లీ ప్రజలు చూపించిన ప్రేమను అనేక రెట్లు పెంచి తిరిగిస్తాం. పదేళ్ల కష్టాలు, సమస్యల నుంచి దిల్లీకి విముక్తి లభించింది. పదేళ్లపాటు దిల్లీని అహంకారంతో పరిపాలించారని అన్నారు. ఇక నుంచి దిల్లీలో వికాస్, విజన్, విశ్వాస్ నినాదాలతో

-మిగతా 2లో



### ఆప్‌నుంచి.. కేజ్రీవాల్ నుంచి
# ఢిల్లీ ప్రజలకు విముక్తి

### కాగజ్‌నగర్‌ను
## మహారాష్ట్రలో కలపాలా?

- బిజెపి ఎమ్మెల్యే వ్యాఖ్యలు దారుణం
- క్షేత్రస్థాయిలో స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి
- ఆర్ఎస్ ప్రవీణ్ కష్టకాలంలో మనతో కలిశారు
- తెలంగాణ భవన్‌లో కాగజ్‌నగర్ కార్యకర్తల భేటీలో కెటిఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):**సిర్పూర్ కాగజ్ నగర్‌ను మహారాష్ట్రలో కలపమని అక్కడి బీజేపీ ఎమ్మెల్యే సోయిలేకుండా మాట్లాడుతున్నాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాగజ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మనసులో ఉన్న మాట తనకు అర్థమైందని.. ఇదే విషయాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకతను ఉపయోగించుకొని వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్న మనపార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి

-మిగతా 2లో

### ఆర్థికమంత్రి నిర్మలతో
## ఆర్‌బిఐ గవర్నర్ భేటీ

- రూపాయి విలువను నిర్ణయించేది మార్కెట్ శక్తులే
- ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8(హైదరాబాద్ న్యూస్):** డాలరుతో రూపాయి విలువను మార్కెట్ శక్తులు నిర్ణయిస్తాయని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. దేశీయ కరెన్సీ రూపాయి విలువ క్షీణించడంపై సంజయ్ మల్హోత్రా స్పందించారు. రూపాయి విలువ రోజువారీ మార్పులపై ఆర్‌బీఐ పెద్దగా ఆందళన చెందబోదని తెలిపారు. దీర్ఘకాల, మధ్యస్థ కాలంలో రూపాయి విలువ మార్పుపైనే ఆర్‌బీఐ దృష్టి సారిస్తుందని చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. డాలరుతో రూపాయి మారకం విలువ 87.50గా ఉంది. ఆర్‌బీఐ తాజాగా 25 బేసిస్ పాయింట్ల మేర రెపోరేటును సవరించిన నేపథ్యంలో 9 పైసలు మేర బలపడింది. ఈ నేపథ్యంలో మీడియా ప్రతినిధుల నుంచి రూపాయి పతనంపై ప్రశ్న ఎదురవ్వగా.. ఆర్‌బీఐ గవర్నర్ స్పందించారు. 'రూపాయి విషయంలో ఆర్‌బీఐ వైఖరిలో ఎలాంటి మార్పు లేదు. రూపాయి విలువ స్థాయిని గానీ, ఒక బ్యాండ్‌ను గానీ మేం చూడబోం. ఎప్పుడైన భారీ స్థాయిలో ఒడుదొడుకులు ఎదుర్కొంటే జోక్యం చేసుకుంటాం. రోజువారీ విలువ తగ్గడం, పెరగడం గురించి పట్టించుకోం' అని గవర్నర్ పేర్కొన్నారు. రూపాయి విలువ 5 శాతం క్షీణిస్తే దేశీయంగా ద్రవ్యోల్బణం 30-35 బేసిస్ పాయింట్ల మేర ప్రభావం పడుతుందని మల్హోత్రా చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి, వృద్ధి ద్రవ్యోల్బణ అంచనాలను రూపొందించినప్పుడు ప్రస్తుత డాలరు- రూపాయి విలువను పరిగణనలోకి తీసుకున్నామన్నారు. అంతర్జాతీయ పరిణామాల వల్లే రూపాయి వల్లే రూపాయి విలువ క్షీణిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై చేస్తున్న ప్రకటనలు ఇందుకు కారణమవుతున్నాయని చెప్పారు. త్వరలోనే దీనికో పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.

### త్వరలోనే పట్టాలకెక్కనున్న
## వందేభారత్ స్లీపర్ రైళ్లు
### కసరత్తు చేస్తున్న భారతీయ రైల్వే శాఖ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (హైదరాబాద్ న్యూస్):** భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెడుతున్నది. ఇప్పటికే పలుమార్గాల్లో సెమీహైస్పీడ్ రైళ్లు పరుగులుపెడుతున్నాయి. త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. సుదూర ప్రయాణాల్లో విప్లవాత్మక మార్పులను వందే భారత్ స్లీపర్ రైలు తీసుకువస్తుందని రైల్వేశాఖ పేర్కొంది. రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ తొలి వందే భారత్ స్లీపర్ ముంబయి- అహ్మదాబాద్ మార్గంలో 540 కిలోమీటర్ల దూరం ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించింది. 16 కోచ్‌లతో రైలు పరుగులు తీసింది. త్వరలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రారంభించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. ట్రయల్ రన్‌కు సంబంధించిన డేటాను విశ్లేషించిన అనంతరం ఆర్‌డీఎస్‌ఓ ÷నైల్ ధ్రువీకరణ పత్రం జారీ చేయనున్నది. రైల్వే సేఫ్టీ కమిషనర్ రైలును గరిష్ఠ వేగాన్ని పరిశీలించనున్నారు. ఈ ఏడాది జనవరి తొలివారం రైలు కోటాలో 30-40 కిలోమీటర్ల స్వల్ప దూరంలో ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సమయంలో రైలు 180 కిలోమీటర్ల వేగంతో దూసుకుని వెళ్లింది. వందే భారత్ స్లీపర్ రైళ్లు రాబోయే కాలంలో రాత్రి ప్రయాణాన్ని పునర్నిర్వహించబోతున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రోటోటైప్ విజయవంతమైన ట్రయల్ రన్ పూర్తి చేసిందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఏడాది మరో తొమ్మిది వందే భారత్ ట్రైన్ సెట్స్‌ను ఉత్పత్తి చేయాలని రైల్వేశాఖ భావిస్తుంది. ఏప్రిల్, డిసెంబర్ మధ్య ఐసీఎఫ్ డెలివరీ చేయనున్నది. ఈ రైలులో మూడు కేటగిరిలు అందుబాటులో ఉంటాయి. ఇందులో ఏసీ ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ ఏసీ, ఏసీ త్రీ టైర్ అందుబాటులో ఉంటాయి. మొత్తం 1,128 బెర్తులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. గత నెలలో భారతీయ రైల్వేశాఖ 24 వందే భారత్ స్లీపర్ రైలు 50 రేకుల కోసం ఆర్డర్ వచ్చింది. రాబోయే రెండేళ్లలో సిద్ధమయ్యే అవకాశం ఉంది. 2026-27 సంవత్సరంలో 24 సెట్స్ ఉత్పత్తి కానున్నాయి. ఇది రైల్వే టెక్నాలజీలో భారత్ స్వావలంభనను మరింత బలోపేతం చేస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

### ఢిల్లీలో విజయంతో
## సిఎం అభ్యర్థిపై చర్చ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (హైదరాబాద్ న్యూస్):** ఢిల్లీ రాష్ట్రం బీజేపీ వశం అయ్యింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ అసెంబ్లీని భారతీయ జనతా పార్టీ దక్కించుకున్నది. ఈ గెలుపుతో బీజేపీలో కొత్త ఉత్సాహం వచ్చింది. ఢిల్లీలో 70 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. మ్యాజిక్ ఫిగర్ 36 స్థానాలకు మంచి బీజేపీ స్పష్టమైన ఆధిక్యంలో దూసుకెళ్లింది. ఈ క్రమంలోనే ఢిల్లీలో బీజేపీ సీఎం అభ్యర్థి ఎవరు.. రేసులో ఎవరు ఉన్నారు అనేది చర్చగా మారింది. పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ. బీజేపీ కీలక నేత. ఆప్ అగ్రనేత కేజ్రీవాల్‌ను గట్టిగా ఢీకొట్టిన లీడర్ గా పేరుంది. న్యూ ఢిల్లీ స్థానం నుంచి అరవింద్ కేజ్రీవాల్ పై బీజేపీ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. కేజ్రీవాల్ ను ఓడించారు. 3 వేల 182 ఓట్లతో కేజ్రీవాల్ పై గెలిచారు. ఇతను ఢిల్లీ మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడే ఇతను. సీఎం రేసులో ఉన్న మొదటి వ్యక్తి ఇతనే. ఆప్ పార్టీని ఛాలెంజ్ చేసి.. కేజ్రీవాల్ పై పోటీ చేసి మరీ గెలిచి.. ఢిల్లీ సీఎం రేసులో మొదటి స్థానంలో ఉన్నారు పర్వేష్ సాహెబ్ సింగ్ వర్మ.మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీనే రమేష్ బిదూరి. ఇతను కరుడుగట్టిన ఆర్ఎస్ఎస్ వాది. మొదటి నుంచి బీజేపీ పార్టీలోనే ఉన్నారు. సంఘ్ పరివార్ తో గట్టి అనుబంధం ఉంది. ఢిల్లీ సీఎం ఆతిశీపై పోటీ చేశారు. చివరి వరకు గట్టి పోటీ ఇచ్చారు. కేవలం వెయ్యి ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఢిల్లీలోనే పుట్టి పెరిగిన రమేష్ బిదూరి.. వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ తరచూ వార్తల హెడ్ లైన్స్ లో ఉంటుంటారు. ప్రియాంక గాంధీ, ఆతిశీలపై ఈ ఎన్నికల ప్రచారంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసి హైలెట్ అయ్యారు. ఢిల్లీ సీఎం రేసులో గట్టిగా వినిపిస్తున్న పేర్లలో రమేశ్ బిదూరి ఒకరు. కాకపోతే ఓడిపోవటం అనేది ఆయన కొద్దిగా మైనస్. అయినా సంఘ్ పరివార్ నుంచి గట్టి మద్దతు

-మిగతా 2లో

### మోడీపై విశ్వాసం
## మరోమారు రుజువైంది
### ఢిల్లీ ఫలితాలపై పవన్ కళ్యాణ్ వ్యాఖ్య



**అమరావతి, ఫిబ్రవరి 8 (హైదరాబాద్ న్యూస్):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయాన్ని అందుకోవడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఢిల్లీలో బీజేపీ విజయంపై స్పందించిన జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై విశ్వాసం మరోమారు రుజువైందన్నారు.. 2047 నాటికి మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా నరేంద్ర మోడీ చిత్తశుద్ధితో పరిపాలన సాగిస్తున్నారు. సంక్షేమాన్ని విస్మరించని అభివృద్ధి కార్యక్రమాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు ఇస్తున్నారు. నరేంద్ర మోడీ నిర్దేశిరచిన లక్ష్యాన్ని అందుకోవడం లో దేశ రాజధాని ఢిల్లీ పాత్ర అత్యంత కీలకంగా పేర్కొన్నారు ..ఈ తరుణంలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూటమి ఘన విజయం సాధించడం స్వాగతించదగ్గ పరిణామం అన్నారు పవన్ కల్యాణ్.. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయి. ఢిల్లీ అభివృద్ధికి, దేశ రాజధానిలోని ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప్ పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలు ప్రజల మెప్పు పొందాయి. నరేంద్ర మోడీపై ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అక్కడి ఘన విజయం. ఆర్థిక అవకతవకలకు ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాల అమలు, పరిపాలన సాగుతాయని అక్కడి ప్రజలు విశ్వసించారు. కేంద్ర హోం శాఖామాత్యులు అమిత్ షా.. దేశ రాజధాని ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకొన్నారు. ఆయన రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలను ఇచ్చాయి. కేంద్ర ఆరోగ్య శాఖామాత్యులు, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా.. కూటమిని ముందుకు తీసుకువెళ్లడంలో సఫలీకృతుల య్యారని పేర్కొన్నారు.. ఇక, ఢిల్లీ శాసన సభ ఎన్నికల్లో విజయానికి మూల కారకులైన ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, జేపీ నడ్డా, బీజేపీ, దాని మిత్ర పక్ష నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ..ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు..

## మొదటి పేజీ తరువాయి...

### ఆప్ నుంచి..కేజీవ్రాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి

పరిపాలన. ఢిల్లీ విజయానికి కష్టపడిన కార్యకర్తలకు అభినందనలు. నిజమైన విజేతలు ఢిల్లీ ప్రజలే. అడ్డదారుల్లో వచ్చిన వారికి ప్రజలు షాక్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా 3 సార్లు మొత్తం సీట్లు మాకే ఇచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కారుపై ఇక్కడి ప్రజలు నమ్మకం ఉంచారు. హరియాణా, మహారాష్ట్రలో కూడా గొప్ప విజయం సాధించాం అన్నారు. ఢిల్లీ మామూలు నగరం కాదు.. మినీ భారత్. ఢిల్లీలో గెలిచామంటే దేశమంతా భాజపాను దీవించినట్లే. ఢిల్లీ అభివృద్ధికి నాది గ్యారెంటీ. మెట్రో పనులు ముందుకెళ్లకుండా ఆప్ నేతలు అడ్డుకున్నారు. ఆయుష్మాన్ భారత్ లాభం ఢిల్లీ ప్రజలకు దక్కకుండా చేశారు. ఢిల్లీలో అభివృద్ధికి ఎవరు అడ్డు పడుతున్నారో ప్రజలు గ్రహించారు. అన్నీ ఆలోచించే ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకున్నారు. ఢిల్లీ అభివృద్ధి కోసం పగలు, రాత్రి పనిచేస్తాం. పూర్వాంచల్ ప్రజల ప్రేమ, విశ్వాసం ఎప్పటికీ మరిచిపోలేం. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చు. మన పనితీరు చూసే అనేక రాష్ట్రాల్లో మళ్లీ మనకే అధికారం కట్టబెట్టారు. హరియాణాలో సుపరిపాలనకు నాంది పలికాం. మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలా అండగా ఉన్నాం. ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారు. సుపరిపాలన ఫలాలు పేదలు, మధ్యతరగతి ప్రజలకు దక్కాయి. ఢిల్లీ మెట్రోను మొట్టమొదట మేమే ప్రారంభించాం. అనేక నగరాల్లో విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తున్నాం. ఢిల్లీని వాయుకాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పీడిస్తున్నాయి. ఢిల్లీని సరికొత్త ఆధునిక నగరంగా మారుస్తాం' అని మోదీ హామీ ఇచ్చారు. ఇక కాంగ్రెస్ జీరోతో పోటీ పడిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గతకొంతకాలంగా హిందూగా నటించే ప్రయత్నం చేసి భంగపడ్డారని అన్నారు. ఢిల్లీలో చరిత్రాత్మక విజయం సాధించాం. ఈ విజయం కోసం కార్యకర్తలు ఎంతో కృషి చేశారని, వారికి కృతజ్ఞతలని అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. మోదీ నేతృత్వంలో పార్టీ వరుస విజయాలు సాధిస్తోంది. ఢిల్లీ ప్రజలు మా పార్టీపై విశ్వాసం ఉంచారు. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లోనూ ఢిల్లీ ప్రజలు మా వెంట ఉన్నారు. 7 లోక్‌సభ సీట్లలోనూ మా పార్టీని గెలిపించారు. పేదలు, బలహీనవర్గాల జీవితాల్లో మార్పు తేవడమే మోదీ లక్ష్యం. ఢిల్లీలో సుపరిపాలన అందించేందుకు కట్టుబడి ఉన్నాం. ఢిల్లీ ప్రజలు సురక్షితమైన తాగునీరు, మంచి రహదారులు కోరుకుంటున్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ.. అబద్ధాలు ఆడే పరిశ్రమ లాంటిదని ఎద్దేవా చేశారు.

### కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలపాలా?

భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శనివారం జరిగిన సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం కోసం 400 కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చిన పార్టీ కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. అధికారం లేకున్నా.. అర్ధ రూపాయి డబ్బులు ఇవ్వకున్నా.. కేసీఆర్ మీద ప్రేమతో 400 కిలోమీటర్లు ప్రయాణించి హైదరాబాద్ వచ్చిన ప్రతి ఒక్క సోదర సోదరీమణునికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలుగుతామని అన్నారు. అందరికీ వెలుగునిచ్చే సూర్యుడు కూడా అప్పుడప్పుడు మబ్బుల చాటుకు వెళ్లొస్తాడని.. అలాగే కేసీఆర్ కూడా ప్రజల ఆశీర్వాదంతో తిరిగి అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. 2009లో శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా పది సీట్లు మాత్రమే గెలిచినా సిర్పూర్ కాగజ్ నగర్ లో కూడా గులాబీ జెండా ఎగిరిందని అన్నారు. కాగజ్ నగర్ లో ఉన్న ప్రత్యేకమైన ప్రేమతో అక్కడ ఉన్న ఏకైక పరిశ్రమ కాగజ్‌నగర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని చెప్పారు. పేపర్ మిల్లును ఓపెన్ చేసేందుకు ముంబై, కలకత్తా వంటి అనేక ప్రాంతాల్లో పర్యటించి అనేక కంపెనీలను కలిసి జేకేతో మాట్లాడి పేపర్ మిల్లును తిరిగి ఓపెన్ చేయించానని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న మన పార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ గారి ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఇచ్చిన అనేక అవకాశాలను, పదవులను వదులుకొని బహుజన అభివృద్ధి కోసం మన పార్టీలో ఆయన చేరారని పేర్కొన్నారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని అన్నారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్ నగర్ కార్యకర్తలు పనిచేసి అద్భుతమైన ఫలితాలను సాధించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాగజ్ నగర్ లో కమిట్మెంట్ ఉన్న నాయకులు చాలామంది ఉన్నారని తెలిపారు. కాగజ్ నగర్ నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాల్లో గులాబీ జెండా ఎగరాలని ధీమా వ్యక్తం చేశారు.

### ఢిల్లీలో విజయంతో సిఎం అభ్యర్థిపై చర్చ

అతని ప్లస్ కాబోతున్నది. ఢిల్లీ మాజీ సీఎం సుష్మా స్వరాజ్ కుమార్తెనే బన్సూరి స్వరాజ్. న్యూ ఢిల్లీ లోక్ సభ స్థానం నుంచి బీజేపీ ఎంపీగా ఉన్నారు. లాయర్ కూడానూ. అధిష్ఠానం దగ్గర మంచి పరిచయాలు ఉన్నాయి. మోదీ, అమిత్ షాతో ఉన్న పరిచయాలు కలిసి వచ్చే అంశం. ఢిల్లీ సీఎంగా మహిళను చేయాలి అనుకుంటే మాత్రం పరిశీలించే పేర్లలో బన్సూరి స్వరాజ్ ఒకరు. మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ పేరు కూడా ఢిల్లీ సీఎం రేసులో వినిపిస్తున్న పేర్లలో ఒకరు. మాజీ ఎంపీ. రాహుల్ గాంధీని 2019 ఎన్నికల్లో ఓడించారు. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీపై ఓడిపోయారు. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో బాగా పని చేశారనే పేరు ఉంది. మీడియాలో కాకుండా గ్రౌండ్ వర్క్ చేశారని నేతలు చెబుతున్నారు. మోదీకి దగ్గర వ్యక్తి. హైకమాండ్ తో మంచి సంబంధాలు ఉన్నాయి. ఢిల్లీ సీఎం రేసులో వినిపిస్తున్న పేర్లలో స్మృతి ఇరానీ ఒకరు. దుష్యంత్ గౌతమ్ బీజేపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. దళిత నాయకుడిగా పేరుంది. ఈ ఎన్నికల్లో కరోల్ బాగ్ అసెంబ్లీ సీటు నుంచి పోటీ చేసిన దుష్యంత్ కుమార్ గౌతమ్.. ఆప్ అభ్యర్థి విశేష్ రవి చేతిలో ఓడిపోయారు. ఇది ఆయన మైనస్ పాయింట్. ఇదే సమయంలో దళిత నాయకుడిగా.. బీజేపీ పొలిట్ బ్యూరోలో మంచి పట్టున్న నేత. ఇది ప్లస్ అయినా.. ఓడిపోవటం అనేది మైనస్. దళిత లీడర్ నుంచి చూస్తే అతనికే ప్రయార్టీ ఉంటుంది అంటున్నారు.

### కేజ్రీవాల్‌కు యమునా శాపం తగిలింది

#### భాజపా ఎంపీ మనోజ్ తివారీ విమర్శలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఎన్నికల ఫలితాల్లో భాజపా తిరుగలేని ఆధిక్యం సాధించింది. ఆధిక్యాల్లో మ్యాజిక్ ఫిగర్ దాటి జోరు ప్రదర్శించింది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ , మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా పరాజయం పాలయ్యారు. వెనుకంజలో ఉన్న ఆప్‌పై కాషాయ పార్టీ విమర్శలు గుప్పిస్తోంది. యమునా నది శాపం తగలడం వల్లే వారు ఓడిపోయారంటూ వ్యాఖ్యానించింది. కేజ్రీవాల్ ప్రజలకు తీరని ద్రోహం చేశారు. మంచి నీటికి బదులుగా మద్యం పంపిణీ చేశారు. యమునా నది శాపం వారికి తగిలింది. కాంట్రాక్టు కార్మికులు, ఉపాధ్యాయులు జీవితాలను అతలాకుతలం చేశారు. బస్సు డ్రైవర్లను తొలగించి.. వారి పెన్షన్‌ను నిలిపివేశారు. ఆయుష్మాన్ భారత్ ప్రయోజనాలను ప్రజలకు అందనివ్వకుండా అడ్డుపడ్డారు. భాజపా ప్రభుత్వం ఏర్పాటుచేశాక.. తొలి కేబినెట్ సమావేశంలో ఆరోగ్య పథకాల అమలుపై దృష్టిసారిస్తుంది' అని భాజపా ఎంపీ మనోజ్ తివారీ పేర్కొన్నారు. 'మా పార్టీ యమునా నదిని పరిశుభ్రంగా మారుస్తుంది. ప్రజలు ఎప్పుడు కావాలంటే అప్పుడు నదీ తీరాలకు వెళ్లేలా సౌకర్యాలు కల్పిస్తుంది. నీటిలో మునిగేలా శుభ్రపరుస్తాం. ఢిల్లీ సీఎం అభ్యర్థి అంశంపై భాజపా అతిత్వరలో నిర్ణయం తీసుకుంటుంది. 20 ఏళ్ల పాటు ప్రభుత్వాన్ని నడిపించే సామర్థ్యం ఉన్న వ్యక్తినే నియమించే అవకాశం ఉంటుంది. ఇక కేజ్రీవాల్ పంజాబ్‌కు పారిపోక తప్పదు' అని ఎద్దేవా చేశారు. న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానంలో భాజపా అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ చేతిలో ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ పరాజయం పాలయ్యారు. జంగ్‌పురలో మనీశ్ సిసోదియా ఓడిపోయారు. ఈ స్థానంలో భాజపా అభ్యర్థి తర్వీందర్‌సింగ్ గెలిచారు. మరోవైపు, కాషాయ పార్టీ అభ్యర్థి రమేశ్ బిధూరిపై స్వల్ప తేడాతో సీఎం ఆతిశీ విజయం సాధించింది. ముందునుంచి వెనకంజలో కొనసాగిన ఆతిశీ.. చివరి రౌండ్‌లో పుంజుకున్నారు.

# ఢిల్లీలో మారోమారు చేతులెత్తేసిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (ఆర్ఎన్ఎ):** కాంగ్రెస్ మరోసారి ఢిల్లీలో చేతులెత్తేసింది. ఒకప్పుడు ఢిల్లీ కోటను అప్రతిహతంగా ఏలిన హస్తం పార్టీ వరుసగా మూడో సారి కూడా సున్నా సీట్లకే పరిమితమై రిక్త హస్తాలతో మిగిలింది. చివరకు ఢిల్లీలో ఆ పార్టీ ఉనికే ప్రశ్నార్థకంగా మారిపోయింది. పంతాలకు పోయి తాను అవమానం పాలవడమే కాకుండా ఆప్ పార్టీకి కూడా కష్టాలు తెచ్చిపెట్టింది. 2008లో చివరిసారిగా ఢిల్లీలో అధికారం సాధించిన కాంగ్రెస్ ఆ తర్వాత క్రమంగా బలహీన పడింది.వ్యూహాత్మకంగా కాంగ్రెస్ చేసిన తప్పులు ఆ పార్టీతో పాటు ఆప్‌ను కూడా ఢిల్లీ ఎన్నికల్లో దెబ్బకొట్టాయి. ఇండియా కూటమిలో భాగస్వాములైన కాంగ్రెస్, ఆప్ పార్టీల మధ్యన కొరవడిన సమన్వయం బీజేపీకి కలిసి వచ్చింది. ఇన్నాళ్లూ ఆప్‌తో కలిసి బీజేపీని తిట్టిన కాంగ్రెస్, ఢిల్లీ ఎన్నికలకు వచ్చే సరికి ఆప్‌ను కూడా తీవ్రంగా విమర్శించింది. ఆ ద్వంద్వ నీతిని చాలా మంది హర్షించలేదు. అలాగే ఎన్నికల్లో నడిపించే నాయకుడు కూడా లేకుండా పోవడంతో కాంగ్రెస్ నామమాత్రపు పార్టీగా మిగిలిపోయింది. ఢిల్లీ పీఠాన్ని 1998లో గెలుచు కున్న కాంగ్రెస్ వరుస విజయాలు సాధించి తనకు ఎదురు లేదనిపించుకుంది. షీలా దీక్షిత్ నాయకత్వంలో 1998, 2003, 2008 ఎన్నికల్లో వరుస విజయాలు సాధించింది. అయితే ఆ తర్వాత ఢిల్లీలో పరిస్థితి మారింది. 2012లో దేశ రాజధానిలో జరిగిన నిర్భయ ఘటన దేశం మొత్తాన్ని ఉలిక్కి పడేలా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతకు కారణమైంది. ఆ తర్వాత అన్నా హజారే, అరవింద్ కేజ్రివాల్ అవినీతిపై చేసిన వ్యతిరేక పోరాటం ఢిల్లీలోనే కాదు, దేశం మొత్తం మీద కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించింది. అప్పట్నుంచి ఢిల్లీలో కాంగ్రెస్ కోలుకోలేకపోయింది. 2013లో ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావం కాంగ్రెస్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టింది. 2013 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్ బ్యాంక్ చాలా వరకు ఆప్ వైపు మొగ్గింది. దీంతో కాంగ్రెస్ కేవలం 8 సీట్లకే పరిమితమైంది. ఇక, 2015 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆ ఎనిమిది స్థానాలను కూడా కోల్పోయి చేతులెత్తేసింది. అప్పట్నుంచి వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా సాధించలేక చతికిలపడింది. బీజేపీ విధానాలు, సిద్ధాంతాలు నచ్చని వారు ఇంతకు ముందు కాంగ్రెస్ వైపు ఉండేవారు. ఆప్ వచ్చిన తర్వాత ఢిల్లీ, సరిహద్దు రాష్ట్రాల్లో కాంగ్రెస్ మసకబారడం మొదలైంది. కాంగ్రెస్ సాంప్రదాయ ఓటు బ్యాంక్ ఆప్ వైపు మళ్లిపోయింది.

# ఢిల్లీ విజయంతో ఏపిలో బిజెపి సంబరాలు

### -జైలుపార్టీకి చరమగీతం పాడారన్న శ్రీనివాసవర్మ

**అమరావతి,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించడంతో ఏపీలోని పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠం కైవసం చేసుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. 'ఢిల్లీ గడ్డ భాజపా అడ్డా' అంటూ నినాదాలు చేశారు. విజయవాడలోని భాజపా కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు. సామాన్యుల పార్టీగా ప్రారంభమై.. అవినీతి ఊబిలో కూరుకుపోయిన ఆప్ పార్టీకి అన్ని వర్గాల ఓటర్లు గుణపాఠం చెప్పారని



అన్నారు. అవినీతి, కుంభకోణాలు, వారసత్వ, జైలు పార్టీలకు ఢిల్లీ ప్రజలు చరమగీతం పాడారని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కమలం జెండా ఎగరేయడమే లక్ష్యంగా పనిచేసిన అందరినీ 'ఎక్స్' వేదికగా ఆయన అభినందించారు. లక్ష్య సాధనలో అఖండ విజయం సాధించిన విజేతలకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం ప్రజలకే చెందుతుందని ఆ పార్టీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. ప్రజలంతా నిబద్ధతతో శ్రమించి భాజపాను గెలిపించారని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. సుపరిపాలన, మౌలిక వసతుల కల్పన, కాలుష్య రహిత యమునను ప్రజలంతా ఆశించారని, పేదలకు ఇళ్లు, శుభ్రమైన తాగునీటి వసతులను కోరుకున్నారని అన్నారు. కులమతాలు, వర్గాలకు అతీతంగా ప్రజలంతా భాజపాపై తిరుగులేని విశ్వాసం ఉంచారని తెలిపారు. ఢిల్లీ ప్రజలు, భాజపా కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఢిల్లీ ఫలితాలపై నేతల సానుకూల స్పందన

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8(హైదరాబాద్ న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీ లో భాజపా విజయంతో పార్టీ నేతలంతా సంబరాల్లో మునిగిపోయారు. గత 27 ఏళ్లుగా కాంగ్రెస్, ఆప్‌లకు అధికారమిచ్చిన ప్రజలు ఈసారి కాషాయ పార్టీకి పట్టం కట్టారు. ఫలితాలపై భాజపా నేతలతో పాటు ప్రతిపక్ష నేతలు కూడా స్పందించారు. 'తప్పుడు వాగ్దానాలతో తమను మోసం చేయలేరని ఢిల్లీ ప్రజలు ఓటేసి నిరూపించారని హోంమతిరి అమిత్ షా అన్నారు. కలుషితమైన యమునా, తాగునీటి సమస్య, అస్తవ్యస్తంగా మారిన రోడ్లు, మురుగు కాలువలు, మద్యం దుకాణాలు ఇలా ప్రతి దానికి సమాధానం ఇచ్చారని అన్నారు. ఢిల్లీలో భాజపా విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు నా అభినందనలు. మహిళల పట్ల గౌరవం, స్వయం ఉపాధికి అవకాశాలు ఇలా ఎన్నో భాజపా ప్రభుత్వంలోనే సాధ్యం. ప్రధాని మోదీ నేతృత్వంలో ఇప్పుడు ఆదర్శవంతమైన రాజధానిగా రూపుదిద్దుకుంటుందని కేంద్రమంత్రి అమిత్ షా హామీఇచ్చారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించినదాని కన్నా భాజపా భారీ విజయం సాధించిందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ప్రజలు మాపై విశ్వాసం ఉంచారు. దేశ రాజధానికి కాలుష్యం నుంచి విముక్తి కల్పిస్తాం. సుందరమైన నగరంగా తీర్చిదిద్దుతాం అని స్పష్టం చేశారు. ఢిల్లీ ప్రజలకు



నా ధన్యవాదాలు. ఇది ప్రధాని మోదీ విజయం. ఇప్పుడున్న ఆప్.. 2015 నాటిది కాదని నేను ఆ పార్టీకి రాజీనామా చేసిన సమయంలోనే చెప్పాను. ఇప్పుడు దానికి ప్రజలు సమాధానం ఇచ్చారని భాజపా నేత కైలాశ్ గహ్లోత్ అన్నారు. అవినీతి, కుంభకోణాల పార్టీలను ఢిల్లీ ప్రజలు తిప్పికొట్టారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ద్వారా అభివృద్ధిని కోరుకున్నారని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అభిప్రాయపడ్డారు. ఇది ఆమ్‌ఆద్మీకి ఎదురుదెబ్బే. కానీ, ప్రజల తీర్పును అంగీకరిస్తున్నాం. వారి అభిప్రాయాన్ని గౌరవిస్తున్నాం. భాజపా నియంతృత్వానికి వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగిస్తాం అని ఢిల్లీ సీఎం ఆతిశీ అన్నారు. ప్రధాని మోదీ విధానాలకు సమర్థన కన్నా.. కేజ్రీవాల్ మోసపూరిత రాజకీయాలకు తిరస్కరణను ఈ ఫలితాలు చాటిచెప్పాయి. కేజ్రీవాల్ హయాంలో జరిగిన వివిధ కుంభకోణాలను కాంగ్రెస్ కూడా ఎత్తిచూపిందని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ అన్నారు. ప్రస్తుత పాలనతో ఢిల్లీ ప్రజలు విసిగిపోయారు. వారు మార్పు కోరుకున్నారని వయనాడ్ ఎంపి, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ అన్నారు. ఈ ఫలితాలను తాము విశ్లేషించుకుంటామని అన్నారు. మహిళల గౌరవానికి భంగం కలిగించి.. వారిని ఇబ్బందులకు గురి చేసే వాళ్లని భగవంతుడు శిక్షిస్తాడని ఆప్ ఎంపీ స్వాతి మాలీవాల్ అన్నారు.

# పంచాయితీ ఎన్నికలకు సిద్ధం కావాలి

**రంగారెడ్డి, ఫిబ్రవరి 8(హైదరాబాద్ న్యూస్):** రాష్ట్రంలో త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కార్యకర్తలు ఎక్కడా ఇబ్బందులకు గురి కావాలని ఆయన పిలుపునిచ్చారు.అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్‌ను బొంద పెట్టేందుకు బీఆర్ఎస్ శ్రేణులు నడుం బిగించాలని మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బుగ్గరాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అమలు కాని అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలను నట్టేట ముంచిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెడితే, కాంగ్రెస్ సర్కారు వాటిని



అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. ప్రజల ఓట్లతో గెలుపొంది గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాల్సిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పెత్తందారిగా వ్యవహరిస్తున్నారని మంచిరెడ్డి కిషన్ రెడ్డి విమర్శించారు. సమస్యలు పరిష్కరించాలని తమ వద్దకు వెళ్లిన కార్యకర్తలను గ్రామీణ ప్రాంత ప్రజలను పట్టించుకోవటం లేదని తెలిపారు. అతనితోపాటు వెళ్లిపోతున్న ఇతర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కోట్లాది రూపాయల నిధులతో తమ నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకుంటుంటే, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాత్రం ప్రజల ఓట్లతో గెలుపొంది ప్రజలను పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తవుతున్నప్పటికీ ఇబ్రహీంపట్నం ప్రాంతంలో ఏ అభివృద్ధి పనికి కూడా తట్టెడు మట్టి పోయలేదని విమర్శించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండాలని క్యాంప్ కార్యాలయాలు నిర్మించి ఇచ్చారని.. కానీ అది ఇబ్రహీంపట్నంలో ఎందుకు పనికి రాకుండా పోయిందని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ క్యాంపు కార్యాలయంలో నివాసం ఉన్నానని ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా ఎప్పటికప్పుడు పరిష్కరించేవాడని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలను కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పోలీసుల అండదండలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. మా కార్యకర్తలను ఎక్కడ కూడా ఇబ్బందుల గురిచేసిన పోలీస్ స్టేషన్ ముందు ధర్నా దిగుతామని ఆయన హెచ్చరించారు. పోలీసు అధికారులు ప్రభుత్వ ఉద్యోగుల సమాజంలో మెలగాలని అన్నారు. మా కార్యకర్తల దగ్గరికి వస్తే ఊరికించి కొడతామన్నారు.

# అవినీతిని సహించేది లేదన్న ఢిల్లీ ప్రజలు

**హైదరాబాద్,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):** అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతామని రాజకీయాల్లోకి వచ్చిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్.. చివరికి ఆయనే అవినీతికి చిరునామాగా మారిపోయారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. అవినీతిలో మునిగిన కారణంగానే ఢిల్లీ ప్రజలు తిరస్కరించి ఓడించారని అన్నారు. చివరకు లిక్కర్ స్కామ్‌లో కూడా తేలియాడారని అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతిలో కూరుకుపోతే ఏం జరుగుతుందో ఢిల్లీ ఫలితాలు ఉదాహరణ అని పేర్కొన్నారు. 'కేజ్రీవాల్, సిసోదియా లాంటి నేతలను ఢిల్లీ ప్రజలు ఓడించారు. కాంగ్రెస్ దీనస్థితి చూస్తే అందరికీ జాలి కలుగుతోంది. రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌కు ఇది ఎన్నో ఓటమో లెక్కపెట్టాలి. ఢిల్లీలో వరుసగా 3 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ డకౌట్ అయ్యింది. అసలు గెలవాలనే ఆలోచన కాంగ్రెస్‌కు ఎప్పుడూ ఉండదు. మోదీని, భాజపాను ఓడించాలని మాత్రమే రాహుల్‌గాంధీ ఆలోచిస్తారు. రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరగటం కాదు.. రాజ్యాంగ విలువలు పాటించాలి. కేజ్రీవాల్ నాయకత్వంలోనే ఢిల్లీలో లిక్కర్



స్కామ్ జరిగిందని ప్రజలు నమ్మారు. లిక్కర్ స్కామ్‌పై ఢిల్లీ ప్రజలు తీర్పు ఇచ్చారు.. ఇక కోర్టు తీర్పు రావాల్సి ఉంది. ఎన్ని ఉచితాలు ఇస్తామన్నా కేజ్రీవాల్‌ను ప్రజలు నమ్మలేదు. జైలు నుంచే పరిపాలన చేసిన కేజ్రీవాల్ డ్రామాలను ప్రజలు తిప్పికొట్టారు. పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఢిల్లీలో ఇకపై అభివృద్ధి జరగనుంది' అని కిషన్‌రెడ్డి అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాకు భారీ విజయాన్ని కట్టబెట్టినందుకు అక్కడి ప్రజలకు ఎంపీ ఈటల రాజేందర్ అభినందనలు తెలిపారు. కేజ్రీవాల్ పాలనలో ఢిల్లీ ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం బాగుపడలేదన్నారు. లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్ ఇరుక్కుపోయి ఢిల్లీ ప్రజల పరువు తీశారన్నారు. కేజ్రీవాల్ విధానాలను ఢిల్లీ ప్రజలు తిరస్కరించారనే దానికి ఈ ఫలితాలే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీపైన దేశ ప్రజలకు నమ్మకం లేదన్నారు. మోదీ పాలన వల్లే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో కాషాయ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# వ్యాపారుల జీవితాలను రోడ్డుమీద పడేయడమేనా అభివృద్ధి

- గోదావరిఖని వ్యాపారులంటే ఎమ్మెల్యేకు ఎందుకంతా కక్ష
- భయాందోళనలకు గురవుతున్న వ్యాపారవర్గాలు
- తొలగించిన నిర్మాణాలకు నష్టపరిహారం చెల్లించాలి
- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని ప్రధాన వ్యాపార కేంద్రం లక్ష్మినగర్‌లో అభివృద్ధి పేరుతో రోడ్డు వెడల్పుల సాకుతో దుకాణాలు కుల్చడంతో వ్యాపారులంతా భయాందో ళనలకు గురైతున్నారు. వ్యాపారస్తుల జీవితాలను కొల్లగొట్టి వారి జీవితాలను రోడ్లపాలు చేయడమేనా అభివృద్ధా అని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ ప్రశ్నించారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధి, సుందరీకరణ పేరుతో చిరు వ్యాపారులు దుకణాలు కుల్చి సామాన్యుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. వ్యాపారులకు శాపంగా కాంగ్రెస్ పాలన మారిందన్నారు. గోదావరిఖని పై స్థానిక ఎమ్మెల్యేకు ఎందుకు అంతా కక్ష అని ప్రశ్నించారు. రాజకీయంగా మాపై ఏమైనా కక్ష ఉంటే ఉండొచ్చు కానీ దాన్ని వ్యాపారస్తులపై చూపించడం సరైన పద్ధతి కాదని అన్నారు. తమ హాయంలో రామగుండం నియోజకవర్గ?నికి మెడికల్ కళాశాల, సబ్ రిజిస్టర్ కార్యాలయం తీసుకువచ్చామని, సబ్




రిజిస్టర్ కార్యాలయాన్ని స్దానిక ఎమ్మెల్యే రామగుండం లో ఎర్పాటు చేయుంచుకున్నారని చెప్పారు. పెళ్లిల్ల సీజన్ కావడంతో చిన్న చిన్న వ్యాపారస్తులకు వ్యాపారాలు జరిగే సమయమని ఈ క్రమంలో వ్యాపార కేంద్రంలో కుల్చివేతలు చెపట్టడంతో వ్యాపారాలు దివాళా తీస్తున్నయన్నారు. అప్పులు చేసి వ్యాపారాలు చేసుకుని జీవించే వారికి దుకాణాలు కూల్చివేయడంతో వారు రోడ్డున పడుతున్నారని వ్యాపారస్తులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రత్యామ్నాయం చూపెట్టిన తర్వాతనే కూల్చివేతలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ గాంధీ నగర్లో కుల్చివేసిన చిరు వ్యాపారులకు ఇప్పటి వరకు ప్రత్యామ్నాయం చూపలేదని వెంటనే వారికి నష్టపరిహారం చేల్లించాలన్నారు. ఈ విలేఖరుల సమావేశం లో మాజీ కార్పోరేటర్ బాదె అంజలి నాయకులు నారాయణదాసు మారుతి రాకం వేణు బోడ్డు రవీందర్ సట్టు శ్రీనివాస్ జక్కుల తిరుపతి మేతుకు దేవరాజ్ తోకల రమేష్ ఇరుగురాళ్ల శ్రావన్ ఆవునూరి వెంకటేష్ బచ్చాల రాములు కనకలక్ష్మి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతో సంబరాల్లో బిజెపి శ్రేణులు

## - అభివృద్ధికే పట్టం: మాధవరం కాంతారావు

**కూకట్ పల్లి ఫిబ్రవరి 08 (ది క్రైమ్ న్యూస్):** ఢిల్లీ అసెంబ్లీకి జరిగిన తాజా ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు. అన్నారు, శనివారం కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీనగర్ డివిజన్ వద్ద అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భాజపా విజయోత్సవ సంబరాలకు మాధవరం కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులతో కలిసి బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ చెప్పినట్లే జరిగిందని, ఫలితాల్లో బీజేపీ అతిపెద్ద విజయం సాధించిందన్నారు. ప్రజాస్వామ్యంలో అవినీతికి స్థానం లేదన్నది మరోసారి రుజువైందని, దేశమే ముందు' అనే వారితో తప్ప 'కుర్చీయే ముందు' అనే వారిని ఓటర్లు నమ్మరనే విషయం తేలిపోయిందన్నారు. డిల్లీ లిక్కర్ కేసుతొ సంబంధంతోనే అక్కడ ఆప్, ఇక్కడ తెలంగాణలో బీఆర్ఎస్ ఓడిపోయిందని, విద్యావంతులు, మేధావులు ఆలోచించి ఓటు వేసారని తెలిపారు, ఇక కాంగ్రెస్ పార్టీకి ఒక్క



సీటు కూడా దక్కకపోవడం ప్రజలకు ఆ పార్టీ పట్ల ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తుందని ఎద్దేవా చేశారు. దేశ రాజధానిలో ఇరవై ఏడేళ్ల తర్వాత బిజెపి అధికారంలోకి రావడం పార్టీ శ్రేణులకు ఉత్సాహం నింపిందని, రానున్న గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతుందని, అదేవిధంగా భవిష్యత్తులో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ బిజెపి అధికారంలోకి ఖచ్చితంగా వస్తుందని ఈ సందర్భంగా కాంతారావు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి శ్రేణులు భగవంత్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి,



సత్యనారాయణ, అనీల్, కోటేశ్వరరావు, రాము, బాలనారాయణ, సంతోష్, సూరిబాబు, ప్రేమ్ కుమార్, అర్జున్, లహరి తదితరులు పాల్గొన్నారు.

# సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఢిల్లీని గెలుచుకున్న బిజేపి

**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఢిల్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టిన ఢిల్లీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ రామగుండం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మహవాది రామన్న ఆధ్వర్యంలో మిఠాయిలు పంచుతూ సంబరాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిల్వ లక్ష్మీ నరసయ్య బిజెపి జిల్లా మాజీ కార్యదర్శి జక్కుల నరహరి హాజరై మాట్లాడుతూ ఢిల్లీ ఎన్నికల్లో విజయాన్ని అందించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుల ైనటువంటి సోనియా రాహుల్ గాంధీ ఓటర్లుగా ఉన్నప్పటికీ ఢిల్లీ ప్రజల మనసులను దోచుకోలేక పోయారు.



అలాగే రేవంత్ రెడ్డి ఢిల్లీ ప్రజలు గాడిద గుడ్డును బహుమానం ఇవ్వడం జరిగింది. రానున్న కాలంలో తెలంగాణలో కూడా బిజెపి అధికారం రావడం జరుగుతుంది. నరేంద్ర మోడీ, అమీషా, జెపి నడ్డా నాయకత్వంలో దేశంలో బిజెపి అభివృద్ధి పథంలో ముందుకు వెళు ్తన్నదనడానికి ఢిల్లీ గెలుపే ఒక నిదర్శనం ఇలాగే రానున్న ప్రతి ఎన్నికల్లోనూ బిజెపి ముందుకు సాగుతుందని ఢిల్లీ గెలుపు యొక్క ఉత్సాహాన్ని కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలను కైవసం చేసుకుంటామని అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లను కైవసం చేసుకుంటారని వారు ధీమా వ్యక్తం చేయడం జరిగింది. బిజెపి మండల అధ్యక్షులు గోపగోని నవీన్ గౌడ్, బిజెపి ఎస్సీ మోక్ష రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనగామ శివరాం, సాగి కిషన్ రావు, సతీష్, గచ్చకాయల శ్రావణ్ , గాండ్ల స్వరూప, రామ్మోహన్, సంపత్, రాకేష్ గౌడ్, ఒకే రాజుగ, మేడి రాజు, మేకల శివ, మరియు తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# జన శ్రేణులతో సంబరాలు జరుపుకున్న జనసేన పార్టీ నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్






**కూకట్ పల్లి ఫిబ్రవరి 08 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ గాజు గ్లాసు కు గుర్తింపునిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా శనివారం కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గం జనసేన పార్టీ నేత, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమారు పాల్గొన్నారు. సందర్భంగా కష్టపడి పని చేసిన జనసేన కార్యకర్తలకు, వీర మహిళలకి, నాయకులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ గాజు గ్లాస్ గుర్తును, పార్టీ సిద్ధాంతాలను, ప్రజల పక్షాన వారికి అండగా నిలబడి పోరాడుతుందనే విషయాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని, జనసైనికులకు, వీర మహిళలకు సూచనలు చేశారు.

# అంత్యక్రియలకు ఆర్థికసాయం



**కూకట్ పల్లి ఫిబ్రవరి 08 (ది క్రైమ్ న్యూస్):** కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గురుగోవింద్ సింగ్ నగర్ కాలనీలో నివసించే బౌరి నథన్ సింగ్(95) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులను అదేశించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. షౌకత్ అలీ మున్నా, రాజు గౌడ్, లకన్ సింగ్, కాలనీ వాసులు తదితరులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## వెన్నెముక సమస్యలతో బాధ పడుతున్న వారి కోసం

# ఉచిత వైద్య శిబిరం

**కూకట్ పల్లి ఫిబ్రవరి 08 (ది క్రైమ్ న్యూస్):** వెన్నెముక సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారి కోసం కూకట్ పల్లి లోని రాందేవ్ రావ్ ఆసుపత్రిలో నేడు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ యోబు తెలిపారు. ఈ శిబిరంలో నడుము నొప్పి, మెడ నొప్పి, సయాటికా నొప్పి, వెన్నుపూస క్షీణత కలిగిన వారు, రాడిక్యూలోపతి, చేతులు, కాళ్ల బలహీనత, ఎముకల విరుగుదల, వెన్నుపూస వంకర, కాళ్లు, చేతులు తిమ్మిర్లు, గుచ్చుట, దురద, నాడి అసమతుల్యత వంటి సమస్యల పై కూకట్ పల్లి లోని రాందేవ్ రావ్ ఆసుపత్రిలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వెన్నెముక సర్జన్ హిమాన్షు ఆర్. ప్రసాద్ పరీక్షిస్తారని డాక్టర్ యోబు తెలిపారు. అవసరమైన వారికి ఈ ఉచిత వైద్య శిబిరంలో ఎక్స్ రే, సీటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్, బోన్ మినరల్ టెస్ట్, న్యూరోపతి టెస్టులు నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. సీటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్ లపై 50 శాతం రాయితీ తొ పాటు డాక్టర్ సూచించిన రక్త పరీక్షలు పూర్తి ఉచితమన్నారు. ఈ సదావకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# వర్గీకరణ విజయోత్సవ సభలో పాల్గొన్న పిడమర్తి రవి





**కూకట్ పల్లి ఫిబ్రవరి 08 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఏబిసిడి వర్గీకరణ 9% అమలైన సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ లోని ఏఎస్ రాజు నగర్ కమ్యూనిటీ హాల్లో శనివారం మాదిగ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు చిరుమర్తి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్గీకరణ విజయోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు ఎప్పుడు కాంగ్రెస్ వైపే ఉంటారని అన్నారు.

## ఆప్ ఓటమి స్వయంకృతమన్న ఆమ్ ఆద్మీ

### -కేజ్రీవాల్‌అ వినీతే కొంపముంచిందన్న హజారే

**ముంబయి,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):** ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై అన్నా హజారే స్పందించారు. అధికార దాహంతోనే మాజీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ హారే ఓడిపోయారని ధ్వజమెత్తారు. కేజీవ్రాల్‌పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు. లిక్కర్ స్కామ్‌తో కేజీవ్రాల్ అప్రతిష్ఠపాలయ్యారని, అందుకే ఆప్ ను ప్రజలు ఓడించారరని దుయ్యబట్టారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి దూసుకుపోతోంది. ఇప్పటివరకు జరిగిన ఓట్ల లెక్కింపులో బిజెపి మ్యాజిక్ ఫిగర్ 36 దాటింది. ప్రస్తుతం బిజెపి 46స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతుండగా అధికార పార్టీ ఆప్ 24 సీట్లలో ముందంజలో ఉంది. కేజ్రీవాల్‌తో పాటు సిఎం అతిషి కూడా ఓటమి చెందారు. ఈ క్రమంలో సామాజిక కార్యకర్త అన్నా హజారే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమిపై స్పందించారు. ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తికి మంచి క్యారెక్టర్ ఉండాలని, మంచి ఆలోచనపరులనే ప్రజలు ఎన్నుకుంటారంటూ మాజీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ పార్టీ ఓటమిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పటినుంచో ఎన్నికల విషయంపై కేజీవ్రాల్ ను హెచ్చరించినా, వాటిని పెడచెవిన పెట్టారని.. దాని ఫలితమే ఇదన్నారు అన్నా హజారే. ఎన్నికల్లో పోటీ చేయడంపై పలుమార్లు హెచ్చరించాను. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థికి మంచి వ్యక్తిత్వంతో పాటు, మంచి ఆలోచనలు ఉండాలని నేను భావిస్తాను. వ్యక్తికి సంబంధించిన క్లీన్ ఇమేజ్ ఉండాలి. లేకపోతే ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆప్ నేతలు అవినీతి ఆరోపణల్లో చిక్కుకుని జైలుకు వెళ్లారు. ఇలాంటివి ఉండకూడదని చాలా కాలం నుంచి చెబుతున్నాను. ఆప్ నేతలు లిక్కర్ స్కామ్, అనివీతి ఆరోపణలలో చిక్కుకున్నారు. వాటి ఫలితంగా అరవింద్ కేజీవ్రాల్ ఇమేజ్ దెబ్బతింది. అందువల్లే ఆప్ నేతలకు, కేజీవ్రాల్‌కు ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ప్రజలకు సేవ చేయడం భగవంతుడికి సేవచేయడమేనని, అలాంటి భావన లేకుంటే ఏ పార్టీ కూడా రాణించదని అన్నారు.

## రిజల్ట్ చూసైనా కాంగ్రెస్ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలి : రఘునందన్‌రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):** ఢిల్లీ ఎన్నికలు చూసైనా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, సీఎం రేవంత్‌రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ఏబీఎన్‌తో రఘునందన్ రావు మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు దమ్ము ఉంటే 76 అసెంబ్లీ 12 పార్లమెంట్‌ల పరిధిలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడం లేదో చెప్పాలని అన్నారు. ఢిల్లీ ఎన్నికలకు కేటీఆర్‌కు ఏం సంబంధమని ప్రశ్నించారు. కేటీఆర్‌కు కాంగ్రెస్ మీద అంత ప్రేముంటే బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ పార్టీలో మెర్జ్ చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో బీజేపీ సత్తా ఏంటో తెలుస్తోందని అన్నారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే మొహం లేని వాళ్లు మాట్లాడితే తాము స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. కేటీఆర్ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత బెటర్ అని చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో రాహుల్ గాంధీకి గాడిదగుడ్డు వచ్చిందని ఎద్దేవా చేశారు. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఢిల్లీ ఫలితాలే పునరావృతం అవుతాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తెలిపారు. 27 ఏళ్ల తర్వాత అవినీతి సామ్రాజ్యం హస్తినలో కూలిందని అన్నారు. మార్పు కోసమే ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆదరించారని ఉద్ఘాటించారు. తాను ఢిల్లీలో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని తెలిపారు. దేశ రాజధానిలో మంచినీళ్లు దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో తాను ఉండొచ్చని.. అది హై కమండ్ నిర్ణయమని చెప్పారు. రేవంత్ రెడ్డికి లోకల్ బాడి ఎన్నికల భయం పట్టుకుందని విమర్శించారు. అందుకే ముందు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు తర్వాత సర్పంచ్ ఎన్నికలు అంటున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ఎదురు అవుతోందని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.

## కొత్తవారు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలి

### -డబ్బులు పడకపోతే అధికారులను సంప్రదించాలని సూచనలు

**హైదరాబాద్,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావించిన పథకాల్లో రైతు భరోసా ఒకటి. ఈ పథకం కింద రాష్ట్రంలోని రైతులకు ఏడాదికి రెండు సీజన్ లలో ఎకరానికి రూ. 6వేలు చెప్పున పెట్టుబడి సాయం అందిస్తోంది. తొలి విడతలో ఎకరం భూమి ఉన్న రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం ప్రారంభించారు. క్రమంగా సాగుకు యోగ్యమైన భూమి ఉన్న అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులను జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. రైతుల సంఖ్య పెరిగింది.. బీఆర్ఎస్ హాయాంలో తీసుకొచ్చిన రైతు బంధు పథకాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి సాగుకు యోగ్యం కాని భూములను తొలగించారు. దీంతో రైతు భరోసా నిధుల జమకు కొంత ఆలస్యం అయింది. అయితే పెట్టుబడి సాయం పొందే రైతుల సంఖ్య మాత్రం పెరిగినట్లు అధికారుల లెక్కలు చెప్తున్నాయి. జనవరి 26న రైతు భరోసా పథకం ప్రారంభోత్సవంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాలో 563 గ్రామాల్లో 9లక్షల 48వేల 333 ఎకరాలకు రూ.4,41,911 మంది అన్నదాతలకు రూ. 6వేల చొప్పున రూ. 569 కోట్ల పెట్టుబడి సాయం అందించారు. తొలుత ఎకరం భూమి ఉన్న రైతులు, ఆ తర్వాత ఆపైన ఉన్నవారికి క్రమంగా నగదు జమ అవుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రైతు భరోసా డబ్బులు రాలేదా..? రైతు భరోసా డబ్బులు జమ కాని రైతులు సంబంధిత ఏఈఓ,ఏఓ లను సంప్రదించాలి. వాళ్లు సాంకేతిక కారణాలు ఏమైనా ఉన్నాయా ? చూసి వాటిని పరిష్కరించి సంబంధిత రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారని అధికారులు సూచించారు. అంతేకాక కొత్తగా అంటే జనవరి 1 వరకు పాసు పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. దీంతో మరి కొంత మంది అన్నదాతలకు రైతు భరోసా అందనుంది.

## ఏపీ ప్రభుత్వం మరో నిర్ణయం

### -మహానాడు రోడ్డు పేరును యథాయధంగా కొనసాగించాలని నిర్ణయం

**అమరావతి, ఫిబ్రవరి 8 (హైదరాబాద్ న్యూస్):**మహానాడు రోడ్డు పేరును యథాతధంగా ఉంచాలంటూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో దేవినేని అవినాష్ ప్రోద్బలంతో మహానాడు రోడ్డు పేరును దేవినేని రాజశేఖర్ రెడ్డి పేరుగా మార్చారు. మహానాడు పేరు కొనసాగించాలంటూ స్థానికుల నుంచి పెద్దఎత్తులో విజ్ఞప్తులు ప్రభుత్వానికి వచ్చాయి. స్థానికుల విజ్ఞప్తితో పాటు రోడ్డు చరిత్రను వివరిస్తూ మున్సిపల్ కమిషనర్‌కు విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించి రికార్డును పరిశీలించి, సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి మున్సిపల్ కమిషనర్ నివేదించారు. కౌన్సిల్ తీర్మానం వివాదాస్పదంగా ఉండటంతో ఆ తీర్మానాన్ని రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## శాసన మండలి ఎన్నిక నుంచి పారిపోయిన వైసీపీ

### -ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ జీవీ రెడ్డి

**అమరావతి,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):** రాష్ట్రంలో జరుగుతున్న శాసన మండలి ఎన్నికల బరి నుంచి వైసీపీ ఎందుకు తప్పుకుందో సమాధానం చెప్పాలని ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ జీవీ రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా గుంటూరు జిల్లా మాచర్ల టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం వైసీపీ ఈవీఎంలపై ఆరోపణలు చేసిందని, ఇప్పుడు శాసనసమండలి ఎన్నికలు బ్యాలట్ పేపర్లో జరుగుతాయని, కనుక వైసీపీ తాను చేసిన ఆరోపణలు నిరూపించుకునేందుకు ఇది చక్కటి అవకాశం కదా అని అన్నారు. కానీ, ఇప్పుడు ఎన్నికల బరి నుంచి తప్పుకోవడంతో వారు చేసిన ఆరోపణలు నిరాధారమైనవిగా రుజువైందని చెప్పారు. రాష్ట్రాన్ని జగన్ ఆర్థికంగా పాతాళానికి తొక్కేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం 9 నెలల కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలోని ఆర్థిక సమస్యల దృష్ట్యా ఇచ్చిన హామీలు అమలులో కాస్త ఆలస్యం కావొచ్చు గానీ అమలు చేయబోమని చెప్పడం లేదని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని ఏదో తెలియని గందరగోళంలో ప్రజలు బతికారని, నేడు సగర్వంగా రాష్ట్ర నడిబొడ్డున ఉన్న అమరావతి రాజధాని అని ప్రజలు తలెత్తుకు తిరిగేలా చేశామని చెప్పారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా రెచ్చగొట్టేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని జీవీ రెడ్డి ఆరోపించారు. కూటమి నేతల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించుకోవాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. సమావేశంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఫలితాలు మోడీపై నమ్మకానికి నిదర్శనం : పవన్‌కళ్యాణ్



**అమరావతి, ఫిబ్రవరి 8(హైదరాబాద్ న్యూస్):** ఢిల్లీ ఫలితాలు ప్రధాని నరేంద్ర మోడీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మోడీ లక్ష్యాలను అందుకోవడంలో ఢిల్లీ పాత్ర కీలకమని ప్రశంసించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘన విజ యం సాధించడంతో జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మీడి యాతో మాట్లాడారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి విజయం శుభపరిణామం అని కొనియాడారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారానే అభివృద్ధి సాధ్యమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బిజెపి హామీలను ప్రజలు నమ్మారని, మిత్రపక్ష నాయకులకు అభినందనలు తెలిపారు.

# కువైట్ వేధింపులు తాళలేకపోతున్నా

### -రక్షించాలని మంత్రికి వేడుకోలు



**అమరావతి,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):** ఉపాధి కోసం కువైట్ వెళ్లి పని ప్రదేశంలో తాను పడుతున్న ఇబ్బందులను బాధితురాలు తెలిపింది. బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం కువైట్‌కు వెళ్లిన ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది 'నన్ను చాలా ఇబ్బందులు పెడుతున్నారు.. కాపాడండి' అంటూ వీడియోలో వాపోయింది. చాలీచాలని జీతాలతో బతుకుభారంగా మారిన కొందరు సగటు జీవుల కష్టాల కడలి నుంచి గట్టెక్కడానికి ఎడారి దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్నారు. ఇబ్బందుల్లో ఉన్నామంటూ బాధితులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నారు. తాజాగా కోనసీమ జిల్లాకు చెందిన మహిళ వీడియో అందరినీ కదిలిస్తోంది. బతుకుదెరువునకు కువైట్ వెళ్లిన ఓ మహిళకు అగచాట్లు తప్పలేదు. తనను ఓ గదిలో బంధించి చిత్రహింసలు పెడుతున్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తన ఏజెంట్ తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని తెలిపింది. తనను కువైట్ తీసుకెళ్లిన ఏజెంట్ పెట్టే బాధలు భరించలేక స్వదేశానికి రప్పించేలా ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకోవాలని వేడుకుంటూ ఆ మహిళ వీడియో విడుదల చేసింది. కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు ఆరు నెలల క్రితం ఓ ఏజెంట్ ద్వారా కువైట్‌కు వెళ్లింది. అక్కడ ఇళ్లలో పని చేసేందుకు ఓ ఏజెంట్ బాధితురాలిని నియమించాడు. అక్కడ ఇళ్లలో పరిమితికి మించి పనులు చెప్పడంతో బాధిత మహిళ ఆ పనులు చేయలేకపోయింది. పనిలో నుంచి తీసేసి రూ.2 లక్షలు కట్టే వరకు వదిలేది లేదని ఆ ఏజెంట్ గదిలో బంధించాడు. తన పరిస్థితిని వివరిస్తూ కాకినాడ జిల్లా ఉప్పాడలోని తన కోడలు దుర్గకు ఆ మహిళ వీడియో పంపించింది. ఈ వీడియో చూసిన వారు బంధుమిత్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత మహిళను స్వదేశానికి తీసుకువచ్చేలా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఏజెంట్ల చేతిలో మోసపోతున్నారు. మరికొందరేమో పని ప్రదేశంలో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఉపాధి పేరుతో ఆయా దేశాలకు తీసుకెళ్లిన తర్వాత పని ఇప్పించకపోవడం, లేదా ఎవరూ చేయలేని అతికష్టమైన పనులను అప్పగిస్తూ బాధితులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్న ఘటనలు ఇటీవల కాలంలో ఎక్కువ అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు కువైట్, మస్కట్, సౌదీ వెళ్లి అక్కడ మోసపోయి.. దేశం కాని దేశంలో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా, ఉపాధికోసం కువైట్‌కు వెళ్లి.. అక్కడ నరకయాతన అనుభవిస్తోన్న కొంతమంది బాధితులను ఏపీ ప్రభుత్వం క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చింది. అలాగే కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు అనే మహిళ కూడా పనిచేసే చోట తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులను వీడియో ద్వారా వివరించింది. స్వస్థలానికి సురక్షితంగా తీసుకురావాలని వీడియోలో వేడుకుంది. కాగా, ఇటీవల తెలుగు రాష్ట్రాలకు చెందిన బాధితులు ఎడారిలో తమ కష్టాలను వివరిస్తూ రక్షించాలని వేడుకున్న ఘటనలు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే.

# కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి వెళ్తే వెంటపడి మరీ తంతారు



**హైదరాబాద్,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):** సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత పాలన వల్ల ఆ పార్టీ నాయకులు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని, ఒకవేళ వెళితే మాత్రం వెంటపడి మరీ తంతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా పోలీస్ సెక్యూరిటీ లేకుండా బయట తిరిగే అవకాశం లేదని చెప్పారు. ప్రజలు తిడుతున్న తిట్లకు రేవంత్ రెడ్డి కాకుండా వేరే వాళ్లు ఉంటే ఆత్మహత్య చేసుకునేవారని ఆరోపించారు. తెలుగు భాషలో ఉన్న అన్ని తిట్లను ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిడుతున్నారని చెప్పారు. సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం శనివారం తెలంగాణ భవన్‌లో జరిగింది. స్థానిక ఎన్నికలపై బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. 140ఎకరాల భూమి కోసం కొడంగల్‌లోని ఒక ఊరికి 450మంది పోలీసులను సీఎం రేవంత్ పంపించారని ఆరోపించారు. తెలంగాణలో పేదవాళ్లు బతుక వద్దా అని ప్రశ్నించారు. ఖచ్చితంగా వాళ్ల ఇళ్లను, దుకాణాలను రేవంత్ రెడ్డి కూలగొడతారని అన్నారు. అప్పుడప్పుడు సూర్యుడు కూడా మబ్బుల చాటుకు వెళ్తాడని.. కేసీఆర్ కూడా తప్పకుండా తిరిగి ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ అధికారంలోకి వస్తారని తెలిపారు. సిర్పూర్ కాగజ్‌నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉందని తెలిపారు. కాగజ్ నగర్‌లో బీఆర్ఎస్‌ను బలోపేతం చేశామని అన్నారు. కాగజ్‌గర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని గుర్తుచేశారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని తెలిపారు. 8మంది చొప్పున కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణ నుంచి గెలిచిన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తెచ్చింది శూన్యమని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వలేమని చెప్పినా.. ఒక్క కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎందుకు నోరు మెదపలేదని నిలదీశారు. లోక్‌సభలో తాము ఉండుంటే కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడే వారమని కేటీఆర్ తెలిపారు.

# శీష్‌మహల్ ఆరోపణలతో ఉక్కిరిబిక్కిరి

### -ఆమ్ ఆద్మీకి అద్దాల మేడ ఎలా అంటూ విమర్శలు
### -అవినీతి వ్యతిరేక ఉద్యమంతో రాజకీయాల్లోకి కేజ్రీవాల్
### -అన్నా హజారే సూచనలు సైతం పాటించని నైజం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):** 2011 ఢిల్లీ జంతర్‌మంతర్.. అవినీతికి వ్యతిరేకంగా జన్‌లోక్‌పాల్ వ్యవస్థను తీసుకురావాలని గాంధేయవాది అన్నాహజారే దీక్ష.. ఆ వేదికపై కళ్లద్దాలు పెట్టుకొని అటూ ఇటూ తిరుగుతున్న ఒక మధ్యవయస్కుడు మీడియా దృష్టిలో పడ్డాడు. మధ్యతరగతికి ప్రతిబింబంగా ఉన్న ఆయనే అరవింద్ కేజీవ్రాల్. అన్నా హజారే ఉద్యమంతో ఎదిగి అనంతరం ఆమ్‌ఆద్మీ పార్టీని నెలకొల్పి దేశంలో అవినీతి వ్యతిరేక ఉద్యమకారులకు ఆశాకిరణంగా కనిపించాడు. ఎమర్జెన్సీ కాలంలో లోక్‌నాయక్ జయప్రకాశ్ ఉద్యమం తరహాలో దేశానికి ఆదర్శవంతంగా మారుతాడని ప్రజాస్వామ్యవాదులు ఆకాంక్షించారు. అయితే జన్‌లోక్‌పాల్ అని నినదించిన కేజీవ్రాల్ కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చుబెట్టి తన అధికార నివాసాన్ని మరమ్మతులు చేసుకోవడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమైంది. ఢిల్లీ ఓటర్లకు దేశంలోని ఇతర ప్రాంతాల ఓటర్లకు చాలా తేడా ఉంటుంది. ఎక్కువ మధ్యతరగతి ఉద్యోగ ఓటర్లతో పాటు దేశం నలుమూలల నుంచి వచ్చిన వారితో సహజంగానే చైతన్యం ఎక్కువగా ఉంటుంది. అందుకనే ఆయన సారథ్యంలో ఏర్పడిన ఆమ్‌ఆద్మీ పార్టీకి వారు మద్దతు ప్రకటించారు. స్థాపితమైన కొద్దినెలల్లోనే 2013లో జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 సీట్లకు గాను ఏకంగా 28 సీట్లు గెలుచుకున్నారు. అనంతరం కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసినా కొద్దికాలానికే పడిపోవడంతో 2015లో ఎన్నికలు నిర్వహించగా ఏకంగా 67 సీట్లు గెలవడంతో ప్రధాన రాజకీయపక్షాలు ఉలిక్కిపడ్డాయి. తరువాత 2020లో జరిగిన ఎన్నికల్లో 62 సీట్లు గెలుచుకున్నారు. మరోసారి విజయం సాధిస్తామని ఆశిస్తున్న తరుణంలో ఓటమి పాలవడం గమనార్హం. అవినీతి వ్యతిరేక ఉద్యమానికి నేతృత్వం వహించిన అన్నాహజారే అప్పట్లో కేజీవ్రాల్‌ను పార్టీ పెట్టవద్దని కోరారట. అయితే అందుకు భిన్నంగా కేజీవ్రాల్ ఆమ్‌ఆద్మీని నెలకొల్పి ఢిల్లీ అంటే ఆమ్ ఆద్మీకి కోటగా మార్చాడు. మూడోసారి సీఎంగా ఉన్న పదవీకాలంలో ఆమ్‌ఆద్మీ అవినీతి ఆరోపణలతో కూరుకుపోయింది. పలువురు మంత్రులతో పాటు సీఎంగా ఉన్న కేజీవ్రాల్ మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లాల్సివచ్చింది. అవినీతికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన పార్టీ అదే ఆరోపణల్లో కూరుకుపోవడంపై మీడియాలోనూ, ప్రజల్లోను పెద్ద ఎత్తున చర్చజరిగింది. సంప్రదాయ రాజకీయపక్షాలన్నీ అవినీతితో ఉన్నవని ఆరోపించిన కేజీవ్రాల్ అందుకు భిన్నంగా పార్టీ నిర్మాణం ఉంటుందని ప్రకటించినా ఆచరణలో విఫలమయ్యాడు. ఢిల్లీ సీఎం అధికార నివాసానికి దాదాపు 33 కోట్ల రూపాయల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్టు 'కాగ్' నివేదిక పేర్కొనడం భాజపాకు ఆయుధమైంది. విపక్షాలు ఇదే అంశాన్ని భారీ ఎత్తున ప్రచారం చేశాయి. ఢిల్లీ ఓటర్లలో ఎక్కువమంది విద్యాధికులు కావడంతో ఈ అంశాన్ని గుర్తించారు. కేజీవ్రాల్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు. హరియాణా ప్రభుత్వం యుమునానది నీటిని విషంగా మార్చి సరఫరా చేస్తుందన్న ప్రచారం పనిచేయలేదు. ప్రధాని మోదీ తాను ఆ నీటినే తాగుతానని ప్రచారంలో స్పష్టం చేశారు. దీంతో కేజీవ్రాల్‌ను ఓటర్లు నమ్మలేదు. హరియాణా సీఎం సైనీ సైతం ఆ నీటిని తాగి చూపించడంతో కేజీవ్రాల్ ఆరోపణలకు హేతుబద్ధత లభించలేదు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ స్థానే ఆమ్‌ఆద్మీపార్టీని తీర్చిదిద్దాలని కేజీవ్రాల్ ఆశించారు. దీంతో 2014 ఎన్నికల్లో ఏకంగా వారణాసిలో భాజపా పీఎం అభ్యర్థి నరేంద్రమోదీపై పోటీచేసి దారుణమైన ఓటమి చెందారు. అనంతరం కొన్నిరాష్ట్రాల్లో లభించిన ఓట్ల శాతంతో ఆమ్‌ఆద్మీని దేశ రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా రూపొందించాలని అనుకున్నారు. అయితే అందుకు మోడల్‌గా ఢిల్లీని రూపొందించలేదు. పంజాబ్‌లో శిరోమణి అకాలీదళ్, భాజపా విడిపోవడం కాంగ్రెస్ ప్రభావం తగ్గిపోవడంతో ప్రత్యామ్నాయంగా అక్కడి ఓటర్లు ఆమ్‌ఆద్మీని ఎన్నుకున్నారు. కానీ శాంతి భద్రతల సమస్యతో పాటు మాదక ద్రవ్యాలను అరికట్టకపోవడం...తదితర అంశాలతో ఢిల్లీలో ఉన్న పంజాబ్‌కు చెందిన ఓటర్లు భాజపాకు ఓట్లు వేశారు.

# ఢిల్లీ అభివృద్ధి కోసం బీజేపీకి పట్టంకట్టిన ప్రజలు

### - కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



**అమరావతి,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):**ఢిల్లీ అభివృద్ధి కోసం ప్రజలు ప్రధాని మోదీకి పట్టంకట్టారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సంక్షేమం, తాయిలాలతో ప్రజలను మభ్యపెట్టాలని కేజ్రీవాల్ చూశారని విమర్శించారు. ప్రజల్లో స్పష్టమైన మార్పు తాము ప్రచారం చేసినప్పుడే కనిపించిందని అన్నారు. ఢిల్లీలో వెహికల్ పొల్యూషన్‌తో పాటు పొలిటికల్ పొల్యూషన్ ఉందని అన్నారు. బీజేపీ గెలుపుతో పొలిటికల్, వెహికల్ పొల్యూషన్ పోతాయని చెప్పారు. సీఎం చంద్రబాబు, తాను ఢిల్లీ ఎన్నికల్లో ప్రచారం చేసిన చోట బీజేపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచారని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఓడిపోయిన వారు ఏం మాట్లాడాలనేది ముందుగానే నిర్ణయించుకుంటారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్‌ను కోరుకున్నారని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ మాటలు ప్రజలు విశ్వసించడం లేదన్నారు. ఢిల్లీ ప్రజలు మార్పు కోరుకున్నారని అన్నారు. కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజలకు తాగునీరు, సరైన రోడ్లు కూడా ఇవ్వలేకపోయారని మండిపడ్డారు. కేజ్రీవాల్ మంచి చేస్తారని రెండుసార్లు గెలిపిస్తే అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారని చెప్పారు. నీతి నిజాయితీతో రాజకీయం చేస్తానని గెలిచిన కేజ్రీవాల్ ఆ విధంగా చేయలేకపోయారని .. అందుకే ప్రజలు ఆప్‌ను ఘోరంగా ఓడించారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. 27 ఏళ్ల తరువాత బీజేపీ అధికారంలోకి వచ్చింది: అద్దూరి శ్రీరామ్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో ఏపీ కమలం నేతలు సంబురాలు చేసుకుంటున్నారు. బీజేపీ ఏపీ కార్యాలయంలో ఆనందోత్సవాలు మిన్నంటాయి. ఢిల్లీ గడ్డ బీజేపీ అడ్డా అనే నినాదాలతో బాణసంచా కాల్చి, బీజేపీ నాయకులు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేత అద్దూరి శ్రీరామ్ మీడియాతో మాట్లాడారు. 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఢిల్లీలో బీజేపీ అధికారం చేపట్టిందని గుర్తుచేశారు. అవినీతి, అక్రమాల ఆరోపణలు ఎదుర్కొవటంతో ఆమ్ ఆద్మీ పార్టీని ప్రజలు తిప్పి కొట్టారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీలో అధికారంలో ఉన్నా అవినీతి పార్టీలను ప్రజలు తరిమి కొట్టారని చెప్పారు. రానున్న రోజుల్లో దక్షిణాది రాష్ట్రాల్లో కూడా బీజేపీకి ప్రజలు అధికారం ఇస్తారని తెలిపారు. ఢిల్లీలో బీజేపీకి అధికారం కట్టబెట్టిన ప్రజలకు అద్దూరి శ్రీరామ్ ధన్యవాదాలు తెలిపారు. బీజేపీకి అన్నివర్గాల నుంచి ఆదరణ లభించిందని ఏపీ బీజేపీ అధికార ప్రతినిధి శివన్నారాయణ తెలిపారు. అవినీతి అంతం అంటూ అధికారంలోకి ఆమ్ ఆద్మీ పార్టీ వచ్చిందని.. కానీ ఆ అవినీతిలోనే కేజ్రీవాల్ కూరుకుపోయారని విమర్శించారు. యమున నది కాలుష్యం అంటూ బీజేపీపై విమర్శలు చేశారని.. కానీ ప్రజలు మాత్రం బీజేపీ భారతదేశం విలువలు పెంచిన పార్టీ అని తెలుసుకున్నారని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ సాధారణ పార్టీ అని చెప్పి... ఇక్కడ జగన్ ఏ విధంగా ప్యాలెస్‌లు కట్టుకున్నారో... ఢిల్లీలో కేజ్రీవాల్ కూడా అదే విధంగా వ్యవహరించారని ఆరోపించారు. అందుకే ఆప్‌ను ప్రజలు తిప్పి కొట్టారని శివన్నారాయణ పేర్కొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలు మరింత మెరుగ్గా నిర్వహించాలి

- ఫిబ్రవరి 10న అంగన్వాడీలలో పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు అందించాలి
- ఫిబ్రవరి నెలాఖరు నాటికి అంగన్వాడీ కేంద్రాల విద్యుత్ సరఫరా పనులు పూర్తి
- గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని రెగ్యులర్ గా మానిటర్ చేయాలి - ప్రీ స్కూల్లో పిల్లలకు బోధన పకడ్బందీగా జరగాలి
- మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను మరింత మెరుగ్గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అంగన్ వాడి కేంద్రాల పనితీరు, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు లబ్ధిదారుల వివరాలు, ప్రీ స్కూల్ నిర్వహణ, అనేమియా నివారణ మొదలగు వివరాలను కలెక్టర్ సంక్షేమ అధికారిని అడిగి తెలుసుకున్నారు. నెలలో ఎన్ని అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేశారు, అక్కడ గమనించిన పరిస్థితులు మొదలగు వివరాలను కలెక్టర్ సూపర్వైజర్ లను ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో నులిపురుగుల దినోత్సవం దృష్ట్యా ఫిబ్రవరి 10న పూర్తిస్థాయిలో పిల్లలందరికీ మాత్రలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు పాలు, గుడ్లు, పల్స్, ఇతర పౌష్టికాహార సరఫరా లో ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లు వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సూపర్వైజర్ తన పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ అవసరమైన పౌష్టికాహారం సెంటర్ కు అందుతుందా, గర్భిణీ మహిళలకు, బాలింతలకు పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ సక్రమంగా జరుగుతుందా వివరాలు తెలుసుకోవాలని, ప్రతి సోమవారం దీని పై నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా, ఫ్యాన్ ,లైట్లు, విద్యుత్ మరమ్మతు పనులు చేపట్టేందుకు సంబంధిత విద్యుత్ శాఖ కు నిధులు విడుదల చేశామని , ఈ పనులు సజావుగా జరిగేలా అంగన్ వాడి సిబ్బంది సహకరించాలని, ఫిబ్రవరి చివరి నాటికి ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా సంబంధించి ప్రస్తుత స్థితిగతుల పై సంపూర్ణ నివేదికను అందించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్ వాడి కేంద్రాలలో సొంత భవనాలు, అద్దె భవనాల్లో వైట్ వాష్, పేయింటింగ్ చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. సామ్, మాల్ న్యూట్రిషన్ సంబంధించి వాస్తవిక పరిస్థితులు రిపోర్ట్ చేయాలని, ఎంత ఎక్కువ మంది నీ గుర్తిస్తే అంత మంచిదని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకుంటున్నారో లేదా, ఐరన్ మాత్రలు వేసుకుంటున్నారా అనే అంశం పై నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. గర్భిణీ మహిళలకు సంబంధించి ప్రతి అంశాన్ని ట్రాక్ చేసుకునేలా అంగన్వాడీ కేంద్రాల వద్ద వ్యవస్థ ఏర్పాటు చేయాలని, గర్భిణుల ఏఎన్సీ రిజిస్ట్రేషన్, చెక్ అప్ సకాలంలో జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రీ స్కూల్లో పిల్లల అటెండెన్స్ తగ్గకుండా చూసుకోవాలని, అంగన్ వాడి కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా పరీక్షించాలని, పిల్లలకు యూనిఫామ్ సరిగ్గా ఉండాలని, ప్రతి సూపర్ వైజర్ పరిధిలో ఉన్న అంగన్ వాడి కేంద్రాల సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించాలని, అనవసరమైన ధర్నాలకు ఆస్కారం ఇవ్వవద్దని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను 100% మానిటరింగ్ చేయాలని, పోషణ లోపంతో బాధపడే పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ప్లస్ సరఫరా అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. అంగన్ వాడి కేంద్రాలలో గుడ్లు, బాలామృతం ప్లస్ కు ఎటువంటి లోటు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సిడిపివోలు, అంగన్వాడి సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన టిఎన్జిఓ ఉద్యోగులు




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గల శ్రీ అలిమేలు మంగ, పద్మావతి సమేత శ్రీ వేంకేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈ నెల 13 నుండి 22 తేదీ వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరణ చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు ఉద్యోగుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ చైర్మన్ టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, 1975 లో ఇరిగేషన్ ఉద్యోగుల చే నిర్మించడిన ఈ ఆలయ ప్రత్యేకత గురించి వివరించారు. అంతే కాకుండా గత ఏడాది నిర్వహించిన మాదిరిగా ఈ సంవత్సరం కూడా స్వామి వారి బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా నిర్వహించ బోతున్నమని చెప్పారు. ఈ నెల 13 న అంకురార్పణ తో మొదలుకుని 17 న పెద్దపల్లి కమాన్ నుండి జండా చౌరస్తా మీదుగా అయ్యప్ప టెంపుల్ వరకు శోభాయాత్ర మరియు 19 న కలెక్టరేట్ లోని స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించ బోతున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు, సమస్త ఉద్యోగులు, స్వామి వారి భక్తులు పాల్గొని స్వామి వారి కృపకి పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు భాష్యం రంగాచార్యులు, ముఖ్య సలహాదారుగా విందు ప్రభాకర్, కమిటీ సభ్యులు సత్యనారాయణ, కొమురయ్య, కెపి రాజ్ కుమార్, రాకేష్, శ్రీధర్, రాజ ప్రసాద్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# యూరియా కొరత అనే ప్రచారం పూర్తిగా అవాస్తవం

- రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి యూరియా కొరత లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగి సీజన్ లో సాగు విస్తీర్ణం, రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 37000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని ప్రణాళికలు తయారు చేసి సరఫరా కోసం అన్ని మండలాల్లో సమగ్రచర్యలు చేపట్టామని అన్నారు. మార్కెఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు, జిల్లా కోపెరేటివ్ మార్కెటింగ్ సోసైటీస్, రైతు ఉత్పత్తిదారుల సంస్థలుద్వారా రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో యూరియా కొరత ఉందని వచ్చిన వార్త పూర్తిగా అవాస్తవమని, రైతులు యూరియా కొరకు బారులు తీయడం అనేది పెద్దపల్లి జిల్లాలో ఎక్కడా జరగడం లేదని , యూరియా అమ్మకాలు జరిగే ప్రక్రియ లో భాగంగా ఈ-పాస్ మెషిన్ లో రైతుల వేలి ముద్రలు తీసుకొని, తదుపరి కాప్ కౌంటర్ లో నగదు చెల్లించి పక్కన వున్నా గోడౌన్ లో యూరియా బస్తాను తోసుకోవడం జరుగుతుందని, ఈ ప్రక్రియ లో వేగవంతమైన ఇంటర్నెట్ సదుపాయం ఎక్కడైనా లేనపుడు కొంత సమయము పట్టడం జరుగుతుందని అన్నారు. యాసంగి సీజన్ లో అక్టోబర్ 1- 2024 నుండి ఫిబ్రవరి 8-2025 వరకు 28293 మెట్రిక్ టన్నుల యూరియా మన జిల్లాకు రావడం జరిగిందని, రైతులకు ఇప్పటి వరకు 22 వేల 720 మెట్రిక్ టన్నులు అమ్మడం జరిగిందని, జిల్లాలో ప్రస్తుతం 5573 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నాయని, ఫిబ్రవరి మార్చ్ నెలలో మరో 11 వేల 531 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు వస్తుందని కలెక్టర్ తెలిపారు. రైతుల అవసరాలను సకాలంలో తీర్చేందుకు మార్క్ ఫెడ్ వద్ద 2759 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ నిల్వలు సిద్ధంగా ఉన్నాయని, ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా కొనసాగించేందుకు జిల్లా యంత్రాగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయింపుల కోసం వ్యవసాయ శాఖా డైరెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. యూరియా సరఫరా అనేది నెల సప్లై ఫ్లాన్ ప్రకారం ప్రతి రోజు సరఫరా ఉంటుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరంలేదు. జిల్లా యంత్రాగం , జిల్లా వ్యవసాయ శాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా మీ 'మండల వ్యవసాయ అధికారిని" సంప్రదించవచ్చని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# కార్మిక పిల్లలు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

## - సహాయ కార్మిక అధికారి ఎంకే.హేమ లత

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఫిబ్రవరి 15 లోపు కార్మిక పిల్లలు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సహాయ కార్మిక అధికారి ఎంకే. హేమ లత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి క్రింద అమలు చేసే సంక్షేమ పథకాలలో భాగంగా 2023-24 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన దుకాణాలు, వాణిజ్య సంస్థలు, ఫ్యాక్టరీలు, మోట రవాణా సంస్థలు , సహకార సంస్థలు, ధార్మిక లేదా ఇతర ట్రస్టు లలో పనిచేసే కార్మికుల పిల్లలు, కార్మికులకు ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఐటిఐ ఉత్తీర్ణత సాధించిన వారికి 1000 రూపాయలు, పాలిటెక్నిక్ పాసైన వారికి 1500 రూపాయలు, ఇంజనీరింగ్, మెడిసిన్ ,లా, బిఎస్సి అగ్రికల్చర్, బిఎస్సి వెటర్నరీ, బిఎస్సి నర్సింగ్, విఎస్సి హార్టికల్చర్, బీసీఏ, ఎంసీఏ, బిబిఏ, ఎంబిఏ, బి.ఫార్మసీ ,ఎం.ఫార్మసీ, డిప్లమా మెడికల్ లాబరేటరీ టెక్నీషియన్, పీజీ డిప్లమా ఇన్ మెడికల్ లాబరేటరీ టెక్నీషియన్ వంటి కోర్సులు ఉత్తీర్ణత సాధించిన వారికి 2000 రూపాయల ఉపకార వేతనాలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల వారి క్లాసు లేదా కోర్సులలో మార్కుల శాతం ఆధారంగా ఎంపిక చేయబడతారని, ఎంపికైన అభ్యర్థులకు ఉపకార వేతనాలను సంబంధిత సహాయ కమిషనర్ మేడే నాటికి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని అన్నారు. ఆసక్తి గలవారు దరఖాస్తు ఫారంలో సంబంధిత సహాయ కార్మిక కమిషనర్ కార్యాలయంలో పొందాలని, పూర్తి చేసిన దరఖాస్తులను ఫిబ్రవరి 15 లోపు కార్మిక శాఖ కార్యాలయంలో సమర్పించాలని, అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు, గడువు తర్వాత సమర్పించిన దరఖాస్తులు తిరస్కరించబడ్తాయని సహాయ కార్మిక అధికారి ప్రకటనలో పేర్కొన్నారు.

# ఢిల్లీ పీఠంపై కాషాయ జెండా






**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీ రాష్ట్రానికి జరిగిన శాసనసభ ఎన్నికలలో ప్రియతమ నాయకులు దేశ ప్రధాని నరేంద్ర మోడీ మార్గదర్శనంలోని భారతీయ జనతా పార్టీ అత్యధిక సీట్లు సాధించి అధికారాన్ని కైవసం చేసుకోవడం పట్ల రామగుండం బీజేపీ శ్రేణులు గోదావరిఖని చౌరస్తాలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి స్వీట్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న రామగుండం బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మాట్లాడుతూ దేశంలో బీజేపీ అప్రహిత విజయాలతో దూసుకుపోతుందని ఢిల్లీలో అవినీతి పాలనకు అంతమొందించి ప్రజలు బీజేపీ కి పట్టం కట్టారని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీరివాల్ లిక్కర్ కుంబకోణం తో పాటు అసమర్థ పాలనతో ప్రజలు విసుగుచేంది సమర్థ బీజేపీ పాలనకు అధికారాన్ని ఇవ్వడం కార్యకర్తలలో ఉత్సాహం నింపింది అని ఏకంగా ఆప్ పార్టీ ముఖ్యనాయకులు కేజరివాల్ తో సహా అనేక మంది మంత్రులు ఓటమి చెందడం ఎన్నికలలో ఆప్ పార్టీ పట్ల ప్రజలు ఎంత విసిగి పోయారో అర్థం అవుతుంది అన్నారు. ఒక వైపు ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ రిక్త హస్తలతో (0) ఫలితం రావడం ఆ పార్టీ దుస్థితి అర్థం పడుతుందని ఒకవైపు దేశ ప్రజలు బీజేపీకి అధికారం అందిస్తుంటే నానాటికి కాంగ్రెస్ పార్టీని తిరస్కరిస్తున్నారని ఎన్నికల ఫలితలే నిదర్శనం అని ఇప్పుడు రాబేయే కాలంలో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల సత్తా బీజేపీ కి మాత్రమే వుంది అని దీనికి నరేంద్ర మోడీ లాంటి సమర్థవంతమైన నాయకుల పని తీరే నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మేరుగు హన్మంత్ గౌడ్, కోమల మహేష్, గాండ్ల ధర్మపురి, జక్కుల నరహరి, మండల అధ్యక్షులు కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్,కొండపర్తి సంజీవ్, బాణాల స్వామి, సిలివెరీ అంజి, తడగొండ నర్సయ్య, రాకేష్, కుర్ర రాజేందర్, మేరుగు శ్రీనివాస్, అందె రాజకుమార్, చిరంజీవి, పంగ రవి, అపర్ణ, పద్మ, శ్యామ్ పటేల్, పృథ్వీ యాదవ్, వీరేశం, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అవగాహన కల్పిస్తూ చ్కైతన్యం చేయాలి

## - గోదావరిఖని ఎసిపి మడత రమేష్




**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ చ్కైతన్యం చేయాలని గోదావరిఖని ఎసిపి మడత రమేష్ సూచించారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ 1 ఇంద్రసేనా రెడ్డి, ఇన్‌స్పెక్టర్ 2 రవీందర్‌లతో కలిసి పోలీస్ స్టేషన్‌లో సిబ్బందితో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారుల యొక్క విధులు, బాధ్యతలు, పోలీస్ స్టేషన్‌లోని కేసులపై, దర్యాప్తు ప్రక్రియపై పోలీసులకు ఎసిపి అవగాహన కల్పించారు. డయల్ 100, సిసి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత, ట్రాఫిక్ రూల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ చ్కైతన్యం తీసుకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా సిబ్బంది వ్యక్తిగత సమస్యలు అడిగి తెలుసుకుని తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఆటలు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయి

- ప్రభుత్వం ఆటలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది
- శ్రీచైతన్య స్కూల్స్ జోనల్ లెవెల్ రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన సుడా చైర్మన్



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి8(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లాలో కొత్తపల్లి మండలంలోని చింతకుంట శ్రీ చైతన్య సీబీఎస్ఈ సిఓఐపీఎల్ పాఠశాలలో ఘనంగా కరీంనగర్, మంచిర్యాల, సిద్దిపేట, నిజామాబాద్ జోనల్స్ లెవెల్ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ సీమా మేడం జిఎం నాగేంద్ర చైర్మన్ శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్యా కరీంనగర్ జోన్ ఏజీఎం ఏం రాజు మంచిర్యాల జోన్ ఏజీఎం అరవింద్ రెడ్డి సిద్దిపేట జోన్ ఏజిం మధుసూదన్ రెడ్డి నిజామాబాద్ జోన్ ఏజీఎం సతీష్ రెడ్డి ఏజిఎం సదాశివరెడ్డి జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కొత్తపల్లి ఎంఈవో ఆనంద్ చింతకుంట మాజీ సర్పంచ్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్ సీబీఎస్ఈ సీఈఓ ఐపీఎల్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఆచార్య జెండా ఊపి రాష్ట్ర స్థాయి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ చదువులోనే కాదు ఆటలలో కూడా రాణించడానికి ఇటువంటి ఆటల పోటీలు దోహదపడతాయని అన్నారు. నేడు రాష్ట్రస్థాయిలో మరియు జాతీయస్థాయిలో మన రాష్ట్ర నుంచి అనేకమంది ప్రతిభను కనబరుస్తున్నారని శ్రీ చైతన్య పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు శ్రీలంక మరియు థాయిలాండ్ లో జరిగిన చేస్టోబర్ జాతీయస్థాయి పోటీలలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని సహస్ర క్రికెట్ అండర్ 19 వరల్డ్ కప్ లో మన రాష్ట్రం నుంచి త్రిష అనే అమ్మాయి జాతీయస్థాయిలో వరల్డ్ కప్ సాధించడంలో కీలకపాత్ర పోషిం చడం గర్వించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు మానసికంగ మరియు శారీరకంగా అభివృద్ధి చెందాలంటే వాళ్లకి ఆటలు అనేది అవసరమని గెలుపు ఓటములు సహజమని విద్యార్థిని విద్యార్థులు అందరూ క్రీడా స్ఫూర్తిని కొనసాగిస్తూ చదువుల్లో కూడా రాణించాలని నరేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న జట్లు కబడ్డీ, కొక్కో, వాలీబాల్, త్రో బాల్, చెస్, క్యారం, 100 మీటర్స్ రన్నింగ్. దాదాపు 60 బ్రాంచుల నుండి, కరీంనగర్ మంచిర్యాల నిజామాబాద్ సిద్దిపేట జోన్ల నుంచి దాదాపు 600 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు గెలిచిన జట్ల అందరికీ నరేందర్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సీబీఎస్ఈ సివో ఐపిఎల్ ప్రిన్సిపాల్ రాజకుమార్ ఆచార్య గెలుపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు శ్రవణ్ నాయక్, దండి రవీందర్, అస్థపురం తిరుమల, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# 26 ఏళ్ల తర్వాత ఢిల్లీ చరిత్ర తిరగరాసిన బిజెపి

- ఢిల్లీ ఓటర్లు చారిత్రకమైన తీర్పునిచ్చారు - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి8(ది క్రైమ్ న్యూస్):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి చరిత్ర తిరగరాసిందని, దాదాపు 20 ఏళ్ల తర్వాత బిజెపి ఢిల్లీ పీఠం కైవసం చేసుకుందని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి భారీ విజయం సాధించిన నేపథ్యంలో జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్లో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగడి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఆమ్ఆద్మీ పార్టీ పాలనకు ఢిల్లీ ప్రజలు చరమగీతం పాడారని, చారిత్రకమైన తీర్పునిచ్చిన ఢిల్లీ ఓటర్లకు జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదం గట్టిగానే పని చేసిందన్నారు. ఎన్నడూ లేనివిధంగా బీజేపీ కి దళిత, ఓబీసీ ఓటర్లు మద్దతు లభించిందన్నారు. మరోవైపు ఆమ్ఆద్మీ, కాంగ్రెస్ పార్టీ చేసిన రాజకీయ కుట్రలను ఢిల్లీ ప్రజలు తిప్పి కొట్టారన్నారు. దేశంలో కాంగ్రెస్ పని అయిపోయిందని, హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ పరిస్థితి పూర్తిగా దిగజారి పోయిందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి జెండా ఎగురుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, సాయిని మల్లేశం, దండు కొమురయ్య, పుప్పాల రఘు, లింగంపల్లి శంకర్, నాగసముద్రం ప్రవీణ్, సురేష్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అస్థి పన్నుల వసూళ్లలో రాష్ట్ర స్థాయి మొదటి స్థానంలో కొనసాగుతున్న జమ్మికుంట మున్సిపాలిటీ

- మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్






**జమ్మికుంట ఫిబ్రవరి 8 (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో మున్సిపాలిటీల ఆస్తి పన్ను లలో రాష్ట్ర స్థాయిలో మొదటి వరుస సాధించినందుకు మాజీ మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మన్ పాలక వర్గానికి, మున్సిపాలిటీ ప్రజలకు, పత్రిక మిత్రులకు మున్సిపల్ కమిషనర్ ముహమ్మద్ అయాజ్ ధన్యవాదాలు తెలిపారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుసలో నిలిచామని ఆయన అన్నారు. 12.5 జిడిపి సాధించము, 15,16వ ఆర్థిక సంఘం నిధులకు అర్హత సాధించమ్ము. జమ్మికుంట మున్సిపాలిటీలో ఇంకా పన్నులు చెల్లించె వారు ఉన్నారని వచ్చే నెల చివరి వరకు పూర్తిస్థాయిలో పన్నుల వసూళ్లు చేయాలని కమిషనర్ ఆయాజ్ అన్నారు. మార్చి నెల చివరి వరకు వంద శాతం వసులు చేయాలని చెప్పినారు. పన్నుల వసూళ్లకు సహకరిస్తున్న మున్సిపల్ మాజి చైర్మన్, వైస్ చైర్మన్, పాలక వర్గానికి, పట్టణ ప్రజలకు, మున్సిపల్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఢిల్లీ గెలుపుతో కమలాపూర్ బీజేపీ కార్యకర్తల సంబరాలు





**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా హుజరాబాద్ ఏకత్వం కమలాపూర్ మండల కేంద్రంలో ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన ఢిల్లీ ఫలితాలలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయాన్ని సాధించి 27 సంవత్సరాల కలను నరేంద్రుడి నాయకత్వంలో ముద్దాడిన సందర్భంగా ఢిల్లి ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ కమలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతు రేపు రాబోయే రోజుల్లో దేశంలో అన్ని రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ అధికారాన్ని కైవసం చేసుకుంటుందని ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు ఉన్నారని మరోసారి చెప్పారని అవినీతి పాల్పడే ఏ పార్టీ కూడా రాష్ట్రంలో కానీ దేశంలో కానీ అవకాశం ఇవ్వరని ఢిల్లీ ప్రజలు రుజువు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో గుండు సున్నా తెచ్చుకోవడం ఆ పార్టీ దేశంలో మరింత దిగజారి పోయిందని చెప్పడానికి నిదర్శనం అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అంటే కేవలం గాంధీ కుటుంబాన్ని మాత్రమే ఉంచుతారని కార్యకర్తల లేని పార్టీ ఏదైనా ఉంటుందంటే అది కాంగ్రెస్ పార్టీ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి బెద్రం తిరుపతి రెడ్డి ఫౌండేషన్ చేయుత



**ఇల్లంతకుంట (ది క్రైమ్ న్యూస్):** సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగపూర్‌లోని నిరుపేద కుటుంబానికి చెందిన కార్రవుల రమ్య వివాహనికి బెద్రం తిరుపతిరెడ్డి ఫౌండేషన్ వారు పదివేల రూపాయల విలువ గల టేకు మంచాలను సహాయంగా రమ్య తల్లిదండ్రులు కార్రవుల రాజు-యాదవ్వకు శనివారం అందజేశారు. ఈసందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ.... మండల వ్యాప్తంగా నిరుపేద యువతుల వివాహలకి ఫౌండేషన్ ద్వారా ఎల్లప్పుడు సహాయాన్ని అందిస్తూనేవుంటామని దీనికి అన్ని గ్రామాల్లోని యువకులు ,సేవా ప్రతినిధులు ఫౌండేషన్ కు సమాచారం అందిచాలని కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సేవా ప్రతినిధులు నాయకులు గన్నారం నర్సయ్య, పసుల.వెంకటి, ఎలావేణి.రమేష్, అరకాల.రంజిత్ రెడ్డి, కర్రావుల శ్రీను, తిప్పరవేణి.మదు, కీర్తి రాజు, దర్శనమ్. ప్రవీణ్, పసుల.బాబు, గజ్జల.శ్రీనివాస్, కుమ్మరవేని మహేందర్, బొంగోని.శ్రీనివాస్, దుర్శేటి పర్శారములు, లింగంపల్లి హరీష్, జుట్టు బాబు, మల్లయ్య, మహేశ్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలిగా కవ్వ పద్మ



**శంకరపట్నం (ది క్రైన్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లింగాపూర్ మాజీ సర్పంచ్ కవ్వ పద్మ మానకొండూర్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా రెండవసారి నియమితు లయ్యారు .ఈ మేరకు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు, జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నా రెడ్డి కవ్వ పద్మకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావుకు, జిల్లా అధ్యక్షురాలు సత్య ప్రసన్నారెడ్డికి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు పిసిసి సభ్యులు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ కు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్ కు కవ్వ పద్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపారు. మహిళా కాంగ్రెస్ బలోపేతానికి తనవంతు కృషి చేస్తూ మహిళల సమస్యల్లో అన్ని విధాల ముందుంటూ పార్టీకి విధేయురాలుగా కృతజ్ఞతా భావంతో పనిచేస్తానని తెలియజేశారు.

## బంజారా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వైద్యాధికారి సల్మాన్



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఓ గా విధులు నిర్వహిస్తున్న బాదావత్ రాజు నాయక్ వైద్య ఆరోగ్యశాఖలోని బంజారా ఉద్యోగుల సంఘానికి రాష్ట్ర కార్యదర్శిగా వ్యవహరిస్తున్నాడు. ఈ సందర్భంగా బంజారా ఉద్యోగులకు సంబంధించిన క్యాలెండర్ ను స్థానిక వైద్యాధికారి వైద్యులు సల్మాన్ చే రాజు నాయక్ శనివారం ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర నర్సులు షహనాజ్, ఖలీద్, జ్యోతి, లత పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి పార్టీ ఘనవిజయం

- గ్రామాలలో సంబరాలు చేసుకున్న కార్యకర్తలు



**ధర్మారం, ఫిబ్రవరి,8 (ది క్రైమ్ న్యూస్):** ధర్మారం మండలంలోని బిజెపి శ్రేణుల సంబరాలు ఢిల్లీలో బిజెపి 48 స్థానాలలో గెలిసి ఘనవిజయం సాధించిన సందర్భంగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని పత్తిపాక నర్సింగాపూర్ గ్రామాలలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. నర్సింగాపూర్ పత్తిపాక బస్టాండ్ ఆవరణంలో టపా కాయలు పేల్చి అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2028 వ సంవత్సరంలో జరగే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వంశి రెడ్డి, రవి, లచ్చన్న, గంగరాజు, మహేంద్ర, అక్షయ్, కోలా నరేష్, శ్రీను, రఘుపతి రెడ్డి, అజయ్, లక్పతిరెడ్డి, గుండ సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బిజెపి ఘన విజయం

## • పెద్దపల్లిలో బిజెపి శ్రేణుల సంబరాలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ఘన విజయాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి పార్టీ నాయకులు జెండా కూడలిలో బాణా సంచలు కాల్చి, సీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ అంచనాలకు తగ్గట్లుగానే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యతను చూపిస్తూ విజయం పథంలో దూసుకుపోయిందని, బీజేపీకి ఇది చారిత్రాత్మక విజయమని తెలిపారు. ఆప్‌ను చిత్తుగా ఓడించడం గొప్ప ఆనందం ఇచ్చిందని తెలిపారు. గత ఎన్నికల తీర్పునకు భిన్నంగా డబుల్ ఇంజన్ సర్కార్‌కు ఢిల్లీ ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. మరోసారి మోదీ నాయకత్వానికి ఢిల్లీ ఓటర్లు జైకొట్టారని అన్నారు. ఆప్ వాగ్దానాలను ప్రజలు విశ్వసించలేదని, అవినీతి పాలనకు ప్రజలు చరమగీతం పాడారన్నారు. ఆప్ నేతలు అధికార దుర్వినియోగం చేశారని, సామాన్యుడిని అని చెప్పుకునే కేజ్రీవాల్ ఆడంబరాలకు పోయి అవినీతికి పాలనలో కురుకుపోయారు అన్నారు. పోటీ చేసిన స్థానంలో గెలుపుకోసం ఆరాటపడే స్థాయికి కేజ్రీవాల్ దిగజారిపోయారని, ఢిల్లీ ప్రజలు ఆప్‌కు చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చారని అన్నారు. ఢిల్లీలో బీజేపీ పార్టీ మోడీ గారి నాయకత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని అన్నారు. మోదీ అంటేనే విశ్వాసం, నమ్మకం ఇచ్చిన హామీలను అమలు చేస్తారాని చెప్పారు. ప్రజలకు మేలు చేసేలా బిజెపి పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు.ఇక కాంగ్రెస్ పార్టీ అయితే ఒక స్థానంలో కూడా గెలవలేక పోయిందని కనీసం ఒక అసెంబ్లీ స్థానంలో కూడా రెండో స్థానంలో లేదు చేసిన ప్రతి చోట మూడో స్థానంలో ఉండిపోయారు అన్నారు .ఈకార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, సీనియర్ నాయకులు తంగేడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, కౌన్సిల్ మెంబర్స్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, వొళ్లే తిరుపతి, పడాల శ్రీధర్, ఆడెపు రమేష్,గుడ్ల సతీష్, గాదాసీ సతీష్, పిట్ట వినయ్, సోడా బాబు, జాపతి సంతోష్, శివయ్య, లింగయ్య వేణు, రాజా, ఉదయ్, కిరణ్ ,మధు కరణ్, కుక్క ఆంజనేయులు, శివ శ్రావణ్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అహంకారాని వ్యతిరేకంగా ఢిల్లీ ప్రజల అద్భుత తీర్పు

## • తెలంగాణాలోనూ కాంగ్రెస్‌ను సాగనంపుతా • దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అధికారదాహంతో పీకలలోతు అవినీతిలో కూరుకుపోయిన ఆమ్‌ఆద్మీ పార్టీకి ఢిల్లీ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని భారతీయ జనతా పార్టీ దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం అన్నారు. ఢిల్లోలో అద్వితీయమైన విజయం సొంతం కావడంతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సదాననదం మాట్లాడుతూ, 12యేళ్ళుగా ఢిల్లీ ప్రజల అభివృద్ధిని గాలికి వదిలేసి విలాసవంతమైన జీవితాన్ని కోరుకున్న మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కేవలం మాటలతో కాలం వెల్లబుచారని ఆరోపించారు. ఉగ్రవాదులతో సంబందాలు ఉన్న వారికి అనుకూలంగా కేజ్రివాల్ మంత్రివర్గంలోని కుటుంబసభ్యులు కేసులు వాధించడం దేశప్రజలను విస్మయానికి గురిచేసిందని అన్నారు. మరోవైపు దేశ ప్రజల్లో విద్వేశం నింపడమే లక్ష్యంగా కుటిల రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీ ఎన్నికలు కోలుకోలేని దెబ్బని, నవయువ నేత రాహుల్ గాంధీ అసమర్థతకు తార్కాణమని పేర్కొన్నారు. తెలంగాణాలో సైతం కాంగ్రెస్ పార్టీకి టాటా చెప్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నాటికి బలోపేతం అవుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్శ సమ్మయ్య, జంగా చక్రధరరెడ్డి, అక్కెపల్లి క్రాంతి కుమార్, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, పెండ్యాల కరుణాకర్, మొలుగూరి రాజవీర్ గౌడ్, వెల్లంపల్లి శ్రీనివాసరావు, మోర మనోహర్, రాజం కొమురయ్య, ఎండి ఫహీం, మౌఠం నర్సింగం, రేవెల్లి సందీప్, వేల్పుల వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, జీవన్ ప్రకాష్, కరుణాకర్, వెంకటేష్, పెండ్యాల కుమార్, మంథని క్రిష్ణ, విజయ్, అభి, అఖిల్, శ్రీనివాస రెడ్డి, చుంచు సంపత్, కాసనగొట్టు వరప్రసాద్, వేల్పుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బీజేపీ ఘన విజయంతో ధర్మపురిలో నాయకుల సంబరాలు




**ధర్మపురి, ఫిబ్రవరి 8, (ది క్రైమ్ న్యూస్):** ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా ధర్మపురి పట్టణంలో స్థానిక నంది, గాంధీ, అంబేద్కర్ చౌక్ లలో పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేస్తూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ మాట్లాడుతూ అవినీతి ఆరోపణలు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమై జైలు కెళ్ళినటువంటి అరవింద్ కేజ్రీవాల్ కు ఢిల్లీ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఆయన పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ మత తత్వ రాజకీయాలు మైనార్టీ ఓట్లకు కక్కుర్తి పడి కాంగ్రెస్ పార్టీ కి డిల్లీ ప్రజలు గుండుసూన్నాగా గుణపాఠం చెప్పారని భాస్కర్ తెలిపారు. ఢిల్లీ ప్రజలు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నారని దీన్ని బట్టే తెలుస్తుందని ప్రజలకు హామీలతో కాదని పనులు చేస్తేనే గెలుపు సాధ్యం అవుతుందని ఢిల్లీ ప్రజలు రుజువు చేశారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్ తో పాటు మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, అసెంబ్లీ కో కన్వీనర్ బండారి లక్ష్మణ్, ఓబిసి జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు నలుమసు వైకుంఠం, మాజీ పట్టణ అధ్యక్షులు బెజ్జరపు లవన్, స్తంభం కాడి శ్యామ్, నరెడ్ల శంకర్, తిరుమందస్ సత్యనారాయణ, దివిటి శ్రీధర్ శ్రీధర్, మండలాజి సూరజ్, కాసెట్టి హరీష్, సోమిశెట్టి శివ సాయి, కోడిగంటి కిరణ్, వేలగందుల ప్రణీత్, బండారి గణేష్, అప్ప మల్లేష్, ముత్తినేని సత్యనారాయణ అయ్యోరి సత్యనారాయణ, కాసెట్టి రాజేష్, ఉయ్యాల వెంకటేష్, కొంపల గణేష్, నేరెడ్ల విగ్నేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ విద్యార్థిని అదృశ్యం పైన యాజమాన్యం సమాధానం చెప్పాలి

## - బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి8(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బిసి కుల సంఘాల నాయకులతో కలిసి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలోని అల్ఫోర్ కాలేజీలో విద్యార్థిని అదృశ్యం అయినట్లు గత రెండు రోజుల నుండి సమాజిక మాధ్యమాలలో మరియు ఇతర సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు జగిత్యాల జిల్లాలోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని అదృశ్యమైన యాజమాన్యం నుండి ఇప్పటి వరకు సమాధానం రాలేదు. అదేవిధంగా ఈమధ్యనే వారంరోజుల క్రింద అల్ఫోర్ స్కూల్ వావిలాలపల్లి బ్రాంచ్ లో ఒక విద్యార్థిని టీచర్ బల్లకు వేసి కొడితే అ పిల్లవాడికి కుట్లు పడిన కూడ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించింది దానికి సంబంధించిన వార్తలను బయటకు రాకుండా అల్ఫోర్ యాజమాన్యం కప్పి పిచ్చే ప్రయత్నం చేసిందని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. గతంలో హుస్నాబాద్ అల్ఫోర్ స్కూల్‌లో కూడ ఒక పిల్లవాడిని వాతలు వచ్చే విధంగా కొట్టారు. విద్యార్థి అదృశ్యం అయి రెండు రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు అల్ఫోర్ యాజమాన్యం నుండి కనీస సమాచారం కూడ ఇవ్వడం లేదు పైన వారి తల్లిదండ్రులు పైననే దురుసుగా వ్యవహరి స్తున్నారు. లక్షల రూపాయలు ఫీజుల చెల్లించి పిల్లలను చదివిస్తుంటే కన్నబిడ్డల పట్ల ఇలా అల్ఫోర్ యాజమాన్యం వ్యవహరించే తీరను చూసి పిల్లల తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఇప్పటి వరకు యాజమాన్యం కనీస స్పందన లేకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని జిల్లా విద్య అధికారులు, జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# బీసీ కులగణన తప్పుల తడక

- రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే మున్నూరు కాపులను తప్పుడు లెక్కలు ప్రకటించారు
- కొండ దేవయ్య మున్నూరుకాపు రాష్ట్ర అధ్యక్షులు
- చల్ల హరిశంకర్, మున్నూరుకాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి8(ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కులగణన పూర్తిగా తప్పుల తడక అని మున్నూరు కాపు సంఘం కొండ దేవయ్య పెర్కొన్నారు. కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కాపులున్నప్పటికి ఇప్పుడు కేవలం 13లక్షల 60వేలు మాత్రమే ఉన్నట్లుగా చూపించడం సరికాదన్నారు. 2014లో చేసిన సర్వేలో 28లక్షల మున్నూరు కాపులున్నట్లు సర్వేలు వెల్లంచడగా ఇప్పుడు తప్పుడు లెక్కలు చూపిస్తు ప్రభుత్వం తన పబ్బం గడుపుకోవాలని చూస్తుందని ఆయన ఆరోపించారు. చల్లా హరిశంకర్ మాట్లాడుతూ సమగ్ర సర్వే సరిగ్గా నిర్వహించలేదని, బీసీ కుల గణన పూర్తిగా తప్పని ప్రస్తుత సర్వేలో 15లక్షల మందిని తగ్గించి చూపించారని ఆయన ఆరోపించారు. బీసీలు రాజకీయంగా ఎదుగుతున్నరనే అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపట్ల వివక్ష చూపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. సర్వే తిరిగి చేయాలని, లేని పక్షంలో ఇందిరా పార్కు వద్ద భారీ ఎత్తున ధర్నా చేస్తామని ఆయన హెచ్చారించారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్, రాష్ట్ర మున్నూరు కాపు యూత్ ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం నాయకులు ఆవుల శ్రీనివాస్, మ్యాడం శివకాంత్, మహేష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన స్వదేశీ మేళా పనులు భూమి పూజ చేసిన నిర్వాహకులు

- స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో స్వదేశీ మేళా నిర్వహణ
- భారీ ఎత్తున సందర్భించనున్న స్వదేశీ మేళా 5 వేల మందితో భారీ ఎత్తున స్వదేశీ జాగరణ మంచ్ జాబ్ మేళా



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి8(ది క్రైమ్ న్యూస్):** స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుండి 16 వరకు కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో తలపెట్టిన స్వదేశీ మేళా ప్రారంభం కోసం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వదేశీ మేళా బాధ్యులు చల్మెడ రాజేశ్వరరావు, ముక్క హరీష్ బాబులు మాట్లాడుతూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో స్వదేశీ మేళ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా 6 రోజుల పాటు జరిగే ఈ స్వదేశీ మేళాలో దాదాపు 2 లక్షల మంది పాల్గొనేలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రధానంగా దేశీయ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. 210కి పైగా స్టాల్స్ ను ఏర్పాటు చేయనున్నట్లు, ఉద్యోగాల కల్పన కోసం 120 కంపెనీలు స్వదేశీ మేళాలో స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు.అలాగే 9వ తేదీన ఉదయం 6 గంటలకు కరీంనగర్లోని పలు ప్రాంతాల మీదుగా సైకిల్ ర్యాలీ ని,10 తేదీన 5 కె రన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు. స్వదేశీ మేళాను విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ మేళా బాధ్యులు మాధవరావు, నిరంజనా చారి, ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, గంప వెంకట్, కళ్లెం వాసుదేవ రెడ్డి, గోపికృష్ణ, పాక సత్యనారాయణ, నాగమల్ల వేణుమాధవ్, పుల్లూరి సంతోష్ అభిలాష్, అభిలాష్, మునీందర్ వేదపండితులుశ్రీమంగళంపల్లి శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కొత్తగట్టు మత్స్యగిరీంద్రుని కళ్యాణం



**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టు గుట్టపై ఈనెల 19వ తేదీ వరకు నిర్వహిస్తున్న శ్రీమత్స్య గిరీంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం11:45 నిముషాలకు బ్రాహ్మణోత్తముల వేదమంత్రోచ్చారణల నడుమ భూదేవి - నీలాదేవి అమ్మవార్లతో మత్స్య గిరీంద్రుని కళ్యాణాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీమహావిష్ణువు మత్స్యావతారంలో వెలసిన ఏకైక ఆలయంకావడంతో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి భక్తులు స్వామి కళ్యాణాన్ని తిలకించండానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ వేడుకలో పాల్గొని స్వామితో పాటు అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణాన్ని తిలకించారు.అశేష భక్త జనుల నడుమ స్వామివారి కళ్యాణ వేడుక కన్నుల పండువగా జరిగింది. కళ్యాణాంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని అలయ కమిటీ నిర్వాహకులు ఎర్పాటు చేశారు. కార్యక్రమంలో టీపీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, అర్చకులు శేషం మురళీధరచార్యులు, శేషం మాధవాచార్యులు, యజ్ఞకులు చిమిరాల రామకృష్ణాచార్యులు, ఈవో కే.సుధాకర్, ఆలయ ధర్మకర్తలు గరిగే ప్రభాకర్, మొకిరాల కళింగరావు, తీగల కుమారస్వామి, కేశినేని ఐలయ్య, ఎడ్ల తిరుపతి, కొయ్యడ నీలమ్మ ఆలయ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడం
# హిందూ సమాజానికి పెను ప్రమాదం...

- బీసీలకు ఘోరమైన అన్యాయం జరుగుతుంటే సంఘాలు నోరెందుకు మూతబడ్డయ్
- కాంగ్రెస్ పై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చిన బండి సంజయ్




**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి8(ది క్రైమ్ న్యూస్):** బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడం వెనుక పెద్ద కుట్ర ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడంవల్ల భవిష్యత్తులో తెలంగాణలోని బీసీలో పోటీ చేసే స్థానాల్లో హిందూ సమాజం గెలిచే పరిస్థితి ఉండబోదని హెచ్చరించారు. గతంలో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శమన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 4 శాతం రిజర్వేషన్లను అమలు చేయడంతో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీలు గెలవాల్సిన స్థానాల్లో ముస్లింలు గెలిచారన్నారు. ఒకవైపు కుల గణన సర్వేలో బీసీల జనాభా శాతాన్ని తగ్గించి దెబ్బతీస్తున్నారు. ఇంకోవైపు బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి యావత్ హిందూ సమాజాన్నే దెబ్బతీసే ఘోరమైన కుట్ర జరుగుతోంది. ఇంత అన్యాయం జరుగుతుంటే బీసీ సంఘాలు ఎందుకు స్పందించడం లేదు? వాళ్ల నోళ్లు ఎందుకు మూతపడ్డాయి?"అని మండిపడ్డారు. మేధావులు, పట్టభధ్రులు ఈ విషయంలో మౌనంగా ఉండటం సమాజానికే అరిష్టమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణ పాఠం చెప్పాలంటే బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. మోసకారి కాంగ్రెస్ కు ఢిల్లీ ప్రజలు గాడిద గుడ్డును బహుమతిగా ఇచ్చి తగిన బుద్ది చెప్పారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు సాయంత్రం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని రాంనగర్ చౌరస్తా నుండి గీతాభవన్ చౌరస్తా వరకు "పట్టభద్రుల సంకల్ప యాత్ర" నిర్వహించారు. ఈ యాత్రకు భారీ ఎత్తున యువకులు, ఉద్యోగులు, బీజేపీ కార్యకర్తలు తరలివచ్చారు. ఈ యాత్రకు బండి సంజయ్ తోపాటు మెదక్, ఆదిలాబాద్ ఎంపీలు రఘునందన్ రావు, గోడం నగేశ్, ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకరమణారెడ్డి, పాల్వాయి హరీష్ బాబు, రామారావు పటేల్, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, ఉమ్మడి మెదక్–నిజామాబాద్– ఆదిలాబాద్–కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య, జిల్లా అధ్యక్షులు గంగడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ మేనిఫెస్టోను బండి సంజయ్ ఆవిష్కరించారుఢిల్లీలో కాంగ్రెస్ కు ఏం మిగిలింది...ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ కు ఇచ్చింది గాడిద గుడ్డు. ఇక్కడ కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీకి వచ్చేది గాడిద గుడ్డే.నిరుద్యోగ భ్రుతి 4 వేల రూపాయలిస్తామన్నారు. 14 నెలలైంది. ఈ లెక్కన ప్రతి నిరుద్యోగికి 56 వేల రూపాయలు బాకీ పడింది. ఒక్కరికైనా నయాపైసా ఇచ్చారా ఏమిచ్చారు గాడిద గుడ్డు,ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని హామీ ఇచ్చారు. డిగ్రీ పూర్తి చేస్తే 50 వేలు, పీజీ చేస్తే లక్ష రూపాయలిస్తామన్నారు. నయాపైసా సాయం చేశారా? ఈ లెక్కన ప్రతి విద్యార్థికి 5 లక్షల రూపాయల బాకీ పడ్డరు. కానీ ఏమిచ్చారు...గాడిద గుడ్డు ఇచ్చారు.18 సంవత్సరాలు చదివిని ప్రతి యువతికి స్కూటీ ఇస్తామన్నారు. విద్యారంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారు. కానీ బీఆర్ఎస్ మాదిరిగానే 7 శాతం నిధులు దాటలేదు.... మాట తప్పిన కాంగ్రెస్ కు పట్టభద్రులు, టీచర్లు ఇవ్వాల్సింది కూడా 'గాడిద గుడ్డే'. కేసీఆర్ మాదిరిగానే రేవంత్ రెడ్డి కూడా ఐరన్ లెగ్. వీరు ఎక్కడ ఏ పార్టీ తరపున ఎన్నికల ప్రచారం చేసినా ఆ రాష్ట్రాల్లో ఆ పార్టీలు మటాష్ అవుతున్నాయి. రేవంత్ రెడ్డి హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో ప్రచారం చేస్తే.. అక్కడ కాంగ్రెస్ పార్టీ మటాష్ అయ్యింది. ఇగ కేసీఆర్ కూడా అంతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓట్లేస్తే మీ ప్రమోషన్ల గురించి, డీఏల గురించి, నిరుద్యోగుల సమస్యలపై మాట్లాడే వారుండరు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ దే. ఫీజు రీయంబర్స్ మెంట్ అందక లక్షలాది మంది డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యార్థులు అల్లాడుతున్నరు. కాలేజీల యాజమాన్యాలు నష్టపోయి కాలేజీలు మూసుకునే దుస్థితి ఏర్పడింది. డబ్బులిస్తామని టోకెన్లు ఇచ్చి కూడా నయాపైసా చెల్లించకుండా విద్యార్థుల, కాలేజీల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ కు బుద్ది చెప్పాలని ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. ఓటు హక్కు లేని రైతులు, మహిళలు కూడా కాంగ్రెస్ ను ఓడించి బీజేపీని గెలిపించాలని కోరుకుంటున్నారు. 317 జీవోకు వ్యతిరేకంగా టీచర్ల పక్షాన నిలబడి కలబడిందెవరు? పోలీసుల లాఠీదెబ్బలు తిని జైలు పాలైంది మేము. మీ కోసం రక్తం చిందించింది మేం. ఆరోజు సీఎం, మంత్రులుసహా ఎవరూ మీకు అండగా లేరు.నిరుద్యోగ సమస్యపై గల్లీగల్లీలో పోరాడింది బీజేపీ. పీఆర్సీ కోసం ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన కొట్లాడింది బీజేపీనే. కానీ పొరపాటున గత ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేయడంతో గాడిద గుడ్డు తప్ప మీకేం మిగిలింది. కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలంటే మీ అమూల్యమైన ఓటును బీజేపీ అభ్యర్థులకు ఓటేయాలి.మోదీ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదు. ఇచ్చిన మాట మేరకు 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తున్నం. 12.75 లక్షల రూపాయల పన్ను మినహాయింపు ఇచ్చింది. మేధావులారా మీ తీర్పు కోసం యావత్ దేశం ఎదురు చూస్తోంది. మేధావులు తప్పు చేస్తే సమాజానికి తీరని నష్టం. దయచేసి మాట ఇచ్చిన తప్పిన కాంగ్రెస్ ను ఓడించండి. బీజేపీని గెలిపించండి.ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు అభ్యర్థే లేరు. ఎందుకో




తెలుసా? కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతోంది. ఆ రెండు పార్టీలు ఒక్కటే. మీకో విషయం తెలుసా? డ్రగ్స్ కేసులో ఆధారాలున్నా అరెస్ట్ చేయలే. కాళేశ్వరం స్కాంలో, ఫాంహౌజ్ కేసు ఏమైంది? ఫార్ములా ఈ రేస్ కేసులో అరెస్ట్ తప్పదని చెప్పిన కాంగ్రెస్ నేతలు ఎందుకు ముఖం చాటేశారో తెలుసా? ఎందుకంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం కుదిరింది. ఢిల్లీలోనే కేసీఆర్ ఒప్పందం కుదుర్చుకున్నరు. ఫలితంగా బీఆర్ఎస్ కూడా అభ్యర్థిని నిలబెట్టకుండా కాంగ్రెస్ కు సహకరిస్తోంది. బీసీల్లో ముస్లింలను చేర్చడం వెనుక పెద్ద కుట్ర జరుగుతోంది. బీసీలను దెబ్బతీసే కుట్ర జరుగుతోంది. గతంలో వైఎస్ హయాంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు ఇస్తే... జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీల స్థానాల్లో బీసీలు గెలవాల్సిన స్థానాల్లో ఒక్క హిందువూ గెలవలేదు. బీసీ జాతిని కాంగ్రెస్ అవమానిస్తోంది. పొరపాటున ముస్లింలను బీసీలుగా గుర్తిస్తే... గ్రామాల్లో వాళ్లదే రాజ్యం అవుతుంది. హిందూ సమాజం గెలవలేని దుస్థితి ఏర్పడుతుంది. బీసీ సమాజమంతా చేవ చచ్చిపోతుంటే బీసీ సంఘాలు ఏమైనయ్? ఎందుకు నోరు విప్పడం లేదు? కులాల పేరుతో పాపులేషన్ ను తగ్గిస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు.మేధావి వర్గం ఆలోచించాలి. బీసీ కులాలకు అన్ని అగ్రవర్ణ కులాలు మద్దతు పలుకుతున్నయ్. బీసీలకు ఇంత ఘోరమైన అన్యాయం జరుగుతుంటే బీసీలు ఏం చేస్తున్నారని అడుగుతున్నయ్. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ ఓటు ద్వారా బుద్ది చెప్పండి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముగ్గురు బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే... ముస్లింలను బీసీల జాబితాలో చేర్చకుండా అడ్డుకుంటాం... కాంగ్రెస్ కు గుణపాఠం చెబుతాం. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన పెద్ద భోగస్. ఎన్నికల సంఘం తెలంణాలో 3.35 లక్షల మంది ఓటర్లుంటే... జనాభా మాత్రం 3 కోట్ల 70 లక్షల మంది మాత్రమే ఉన్నారట. తెలంగాణలో 4 కోట్ల 30 లక్షల మంది ఉన్నారని మేధావులు, నిపుణులు, గణాంకాలు చెబుతున్నయ్. మరి 70 లక్షల మంది ఎటు పోయారు? ఇదేమి అన్యాయం. కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీలు 51 శాతం ఉంటే రేవంత్ రెడ్డి కుల గణన సర్వేలో 46 శాతానికి ఎట్లా పడిపోయారు? బీసీలను అణిచివేసే కుట్ర జరుగుతోందనడానికి, బీసీలను దెబ్బతీయడానికి కాంగ్రెస్ కుట్ర చేస్తుందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి.అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అంజిరెడ్డిని, టీచర్స్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్క కొమరయ్యను భారీ మెజారిటీతో గెలిపించి నీతి, నిజాయితీకి పట్టం కట్టాలని కోరుతున్నా అని అన్నారు.



# సేవే పరమావధిగా అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

## - పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు





**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి8(ది క్రైమ్ న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రం మరియు బిక్కునూర్ మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించిన ట్రస్మా బలపరిచిన పట్టభధ్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పట్టభధ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంతోమంది పట్టభధ్రుల ఎమ్మెల్సీగా ఎన్నుకోబడి పట్టబధ్రులను పట్టించుకున్న పాపాన పోలేదని నిన్న మొన్న వచ్చి పట్టభధ్రులకి ఇది చేస్తాం అది చేస్తామని మోసం చేస్తున్నారని 22 సంవత్సరాలుగా ప్రజాసేవలో ప్రజా సమస్య లో పట్టబదుల సమస్యలను పరిష్కరించుతో వారి శ్రేయస్సుకై కృషి చేస్తున్న వ్యక్తినని పట్టబధ్రులు ఆలోచించి తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే పట్టబధ్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పట్టభధ్రులకు అవసరమైన లైబ్రరీలను అభివృద్ధికి కృషి చేస్తానని ఈ రోజుల్లో పెడదారులు పడుతున్న యువతను ప్రోత్సహించడానికి రిసోర్స్ సెంటర్లో ఏర్పాటు చేసి వాటి ద్వారా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇప్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు. ట్రస్మా అనే సంఘాన్ని స్థాపించి 22 సంవత్సరాలుగా సేవలందిస్తున్నానని ఒక్కసారి అవకాశం ఇవ్వండి మార్పు చేసి చూపిస్తానని అన్నారు.

# సింగరేణికి వినతిపత్రం

## అందజేసిన అధికారుల సంఘం



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సింగరేణి కోల్ మైన్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఎస్సీసీఎల్) బ్రాంచ్ పిలుపు మేరకు, సింగరేణి రామగుండం రెండవ ఏరియా అధికారులు శనివారం ఏరియా జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య కు వినతి పత్రం అందజేశారు. సాయంత్రం ఏరియా అధికారుల సంఘం నాయకత్వంలో జిఎం ను కలిసి సమస్యల పరిష్కారాన్ని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అధికారులు అందించిన వినతిపత్రంలో ముఖ్యమైన సమస్యలలో 1). వేతనాల్లో భాగమైన పీఆర్పీ చెల్లింపు విషయంలో నెలకొన్న జాక్యం. 2). కార్పొరేట్ స్ట్రక్చర్ మీటింగ్ హామీల అమలు. 3). డైరెక్టర్ పదవుల భర్తీ లో జాప్యం, తదితర సమస్యలను పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో సీఎంఓఏఐ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని అధికారుల సంఘం నాయకులు వ్యాఖ్యానించారు. వినతి పత్రం అందించిన వారిలో సింగరేణి ఏరియా అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి పీ. నరసింహులు, అధ్యక్షులు ఎస్.మధుసూదన్, కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు నరేశ్, జనార్ధన్, రామకృష్ణ, సుగుణాకర్, నితిన్, సంజీవ్ అధిక సంఖ్యలో ఏరియా అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కు అల్బెండాజోల్ మాత్రల పంపిణీ పై అవగహన కల్పించిన ఎంఇఓ. సీతాలక్ష్మి.





**ధర్మపురి, ఫిబ్రవరి 8, ,(ది క్రైమ్ న్యూస్):** నేషనల్ డి వార్మింగ్ డే అల్బెండాజోల్ మాత్రల పంపిణీ పై ఉపాధ్యాయులకు అవగాహన సమావేశంను నిర్వహించినట్లు ఎం.ఈ. ఓ ఎస్. సీతాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా ధర్మపురి మండల విద్యాధికారిణి ఎస్. సీతాలక్ష్మి స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ధర్మపురిలో శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు మండలంలోని సమస్త గవర్నమెంట్ మరియు ప్రైవేట్ ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవగాహన సమావేశం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. పిల్లల ఎదుగుదలలో నులిపురుగుల దుష్పరిణామాలు, అల్బెండాజోల్ మాత్రల పంపిణీ ఆవశ్యకత పై ఉపాధ్యాయులకు వైద్యుల సమక్షంలో అవగాహన కల్పించి పిల్లలందరికీ తమ తమ పాఠశాలల్లోవైద్య సిబ్బంది ఆధ్వర్యంలో విధిగా ప్రభుత్వఆదేశానుసారం ఇట్టి మాత్రలు ఇవ్వాలని తగు సూచనలిచ్చారు. ఈ సమావేశంలో ధర్మపురి వైద్యాధికారి డాక్టర్ ఆస్మా తరుణం, ఎ. శ్రీనివాస్ సి. హెచ్ .ఓ, సతీష్ కుమార్. హెచ్. ఇ. ఓ, భూంలాల్,మహేంద్ర,శోభన్‌హెల్త్అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# అడ్రియాల లాంగ్వాలు ప్రాజెక్టుని సందర్శిన



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 08:** సింగరేణి సంస్థ ఆర్.జి–త్రీ ఏరియాలోని అడ్రియాల లాంగ్వాలు ప్రాజెక్టుని మంథని కోర్టు జడ్జి ఎమ్.స్వాతి సందర్శించటం జరిగింది. వారికి ప్రాజెక్టు ఆఫీసర్ కె. నాగేశ్వర్ రావు పుష్పగుచ్చంతో సాదరంగా ఆహ్వానం పలికినారు. అలాగే వారికి అడ్రియాల లాంగ్ వాల్ మైన్ యొక్క విశిష్టత మైన్ యొక్క పనితీరును వివరించటం జరిగింది. తదనంతరం ఎమ్.స్వాతి అడ్రియాల మైన్ అండర్ గ్రౌండ్‌లో లాంగ్వాల్ యంత్రాల పనితీరు నీ సందర్శించినారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు ఆర్.యాదయ్య, ఆర్.జి–త్రీ సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీర్ పాల్గొన్నారు.

# భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు



**ధర్మపురి, ఫిబ్రవరి 8, (ది క్రైమ్ న్యూస్):** భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహా స్వామి వారి ఆలయంలో అధికారులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు బీష్మ ఏకాదశి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి ముందుగా పవిత్ర గోదావరి నదిలో స్నానం చేసిన తర్వాత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని అలాగే అనుబంధ దేవాలయంలలో గల స్వామివార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# రానున్న రోజుల్లో తెలంగాణ గడ్డ కాషాయ అడ్డాగా మారుతుంది

## • బిజెపి నాయకులు నాగసముద్రాల సంతోష్

**ఇల్లంతకుంట (ది క్రైమ్ న్యూస్):** సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలో బిజెపి దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్ ఆధ్వర్యంలో డిల్లి అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించిన సందర్భంగా బిజెపి శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు నాగ సముద్రాల సంతోష్ మాట్లాడుతూ..... దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎలక్షన్లో 70 సీట్ల గాను 48 సీట్లతో బిజెపి ఘన విజయం సాధించగా విజయనికి అహర్నిశలు కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు, బిజేపికి అధికారం కట్టబెట్టిన ఢిల్లీ ఓటర్ మహాశయులకు ఇల్లంతకుంట బిజెపి మండల శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞత తెలియజేశారు. అరవింద్ కేజ్రివాల్ అవినీతి అధికార దుర్వినియోగానికి ఢిల్లీ ప్రజలు విసుగెత్తిపోయి కాంగ్రెస్ పార్టీని వరుసగా మూడుసార్లు 0 సీట్లతో చీపురుతో చీకొట్టడంతో ఢిల్లీ నుండి గల్లి వరకు దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీ సుపరిపాలనను



కోరుకుంటున్నారనడానికి ఈ గెలుపు నిదర్శనమన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ గడ్డ కాషాయ అడ్డగా మారుతుందని, తెలంగాణలో ప్రతి గల్లీలో ఉన్న బిజెపి కార్యకర్త తెలంగాణలో కాషాయ జెండా ఎగరవేసేందుకై కృషి చేస్తూ కాంగ్రెస్ అవినీతి పాలనను అంతమొందించేందుకే సిద్ధంగా ఉన్నారన్నారు.తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి వైపే యువత,ఉపాధ్యాయుల చూపు ఉందని ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే విద్యార్థులు, యువత, ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో పోరాటం చేసి సమస్యలను పరిష్కరించేవరకు కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మేకల మల్లేశం, దేశెట్టి శ్రీనివాస్, అమ్ముల అశోక్, ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి, పున్ని సంపత్ ,వజ్జపల్లి శ్రీకాంత్, గజ్జల శ్రీనివాస్ ,లొంకోజు చంద్రం, పెనకాసి అనిల్, దూది సుధీర్, పయ్యావుల బాలయ్య, నాయిని శ్రీనివాస్, కోమటిరెడ్డి అనిల్, గొర్రె అఖిల్, ఎల్క వర్ధన్ వివిధ గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానకొండూర్‌లో ఘనంగా ప్రభుత్వ పాఠశాల 146వ వార్షికోత్సవ వేడుకలు

**మానకొండూర్ (ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం సాయంత్రం పాఠశాల 146వ వార్షికోత్సవ వేడుకలను యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి డి.జనార్ధన్ రావు ముఖ అతిదిగా హాజరై సరస్వతీ మాతకు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో జనార్ధన్ రావు మాట్లాడుతూ.... పాఠశాలలో చదివే విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. 1879 లో ప్రారంభమైన ఈ పాఠశాలకు ఘనమైన చరిత్ర తో పాటు ఎంతో మంది విద్యార్థులను విద్యావేత్తలుగా తీర్చిదిద్దిందన్నారు. జిల్లాలో మూడు మీడియాలు ఉన్న ఏకైక ప్రభుత్వ పాఠశాల అని అన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిదులను




ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంఈఓ మధుసూదనాచారి, బీసీ బాలుర వసతిగృహ సంక్షేమ అధికారి రాజు మహమ్మద్ ,ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి లక్ష్మణ్, శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, సంపత్, విద్యాసాగర్, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని మాజీ కౌన్సిలర్ సూచన

## - తన కుమారుని పేరును ఇండ్ల జాబితాలో నుండి తొలగింపు

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 08 (ది క్రైమ్ న్యూస్):** మున్సిపాలిటీ లోని 14 వార్డ్ మాజీ కౌన్సిలర్ చింత సువర్ణ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో నిరుపేదలకు అవకాశం కల్పించాలని తన ఔదార్యాన్ని చాటారు. వివరాల్లోకి వెళితే ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో నిరుపేదలకు అవకాశం కల్పించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. మున్సిపాలిటీ అధికారుల సర్వేలో అనుకోకుండా స్వయంగా తన కుటుంబ సభ్యులకు కూడా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జాబితాలో పేరు రావడంతో ఆ విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ వెంటనే తన వారి పేర్లను లబ్దిదారుల జాబితా నుంచి తొలగించాలని, ఇతర



నిరుపేద కుటుంబాలకు ఆ ఇండ్లు కేటాయించాలని వార్డ్ ఆఫీసర్ మానసకు సూచించారు. దీంతో వార్డ్ ఆఫీస్ కౌన్సిలర్ సూచన మేరకు కౌన్సిలర్ కుటుంబ లబ్దిదారుల పేర్లను వెంటనే తొలగించినట్లు పేర్కొన్నారు.తమ ప్రభుత్వం నిరుపేదల పక్షపాతి అని, పేదలకు ఎల్లవేళలా అండగా ఉంటామని, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అడుగు జాడల్లో నడుస్తూ ప్రజలకు అండగా నిలబడతామన్నారు. అనుకోకుండా లబ్దిదారుల జాబితాలో వచ్చిన కుటుంబ సభ్యుల పేర్ల తొలగింపు, నిరుపేదలకు ఆ ఇండ్లు కేటాయించాలని అధికారులను కోరడంతో వార్డ్ కౌన్సిలర్ చింత సువర్ణ నిజమైన ప్రజా సేవ పట్ల వార్డు ప్రజలు అభినందనలు తెలిపారు.

# హెల్మెట్, రాంగ్‌రూట్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్

## - రాంగ్ రూట్‌లో వెళ్తే శిక్ష తప్పదు - రాంగ్రూట్ వెళ్తున్న 74 మంది వాహనాదారులకు జరిమానా

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలో ప్రధాన రహదారులపై తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు గాయల పాలు అవుతున్నారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేయడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. దానిలో భాగంగా శనివారం పెద్దపల్లి లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రాంగ్ రూట్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రాంగ్ రూట్ లో వెళ్తున్న 74 మంది వాహనదారుల కు జరిమానాలు విధించడం జరిగింది. అనంతరం వారికి అవగాహన కల్పించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. దగ్గరే కదా – రాంగ్ రూట్ లో వెళ్దాం, ఏమీ కాదులే అని అనుకుంటున్నారా? అర్జంట్ పని ఉంది రాంగ్ రూట్ లో ప్రయాణం చేయడం చాలా మీతో పాటు ఎదుటి వాహనదారులకు చాలా ప్రమాదం అని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేయడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు సీఐ అన్నారు. గత జనవరి మాసంలో నెల రోజులు అవగాహన అన్ని వర్గాల ప్రజలకు కల్పించినాము పట్టణం లోని జంక్షన్ లలో రాంగ్




రూట్ లో వెళ్లరాదని ఫ్లెక్సీ లు కూడా ఏర్పాటు చేసిన ప్రజలలో మార్పు రావటం లేదని, రేపటి నుండి ఎవరినైనా రాంగ్ రూట్ ప్రయాణం చేస్తే బారీగా జరిమానాలు విధించడంతో పాటుగా వాహనాలు సిజ్ చేయడం జరుగుతుందని, రాంగ్ రూట్ వెళ్లే వారి వలన సరైన మార్గం లో వెళ్లే వారికి ప్రమాదం ఉంది కావున వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీఐ తెలిపారు.

# మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయం నందు బహిరంగ వేలం ప్రకటన

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి8(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ పోలీసు కమీషనరేట్‌లోని పోలీసు వాహనాలకు వినియోగించి తొలగించిన బ్యాటరీలు, టైర్లు ఇతర విడిభాగాలు, వినియోగించిన ఆయిల్ వేలం ద్వారా అమ్మకం కొరకు సోమవారం నాడు, ఉదయం 10.00 గం.లకు కరీంనగర్ పోలీస్ హెడ్ క్వాటర్స్, మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయం నందు బహిరంగ వేలం నిర్వహించబడుతుంది. ఆసక్తి గల బిడ్డర్ లు తమ ఆధార్ కార్డ్ తో బహిరంగ వేలంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి. ఇతర ఏదైనా సమాచారం కోసం రిజర్వు ఇన్స్పెక్టర్ మోటార్ ట్రాన్స్పోర్ట్ ఆఫీస్ ఎమ్ టి ఓ ఫోన్ నంబర్ 8712670725 కు సంప్రదించగలరు.

# ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం పట్ల బిజెపి శ్రేణుల సంబరాలు



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి8(ది క్రైమ్ న్యూస్):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం పట్ల కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీ బిజెపి తోట సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. 26 ఏళ్ల తర్వాత చారిత్రక తీర్పు నిచ్చి, బిజెపికి పట్టం కట్టిన ఢిల్లీ ఓటర్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అనిల్, రంగనాయకుల శ్రీనివాస్, ఉస్కో మల్ల సంజీవ్, బాసబత్తుల మహేష్, తదితర నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రముఖులు పాల్గొన్నారు.


# తప్పిపోయిన బాలుడిని చైల్డ్ వేల్ఫర్‌కి అప్పగింత...



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి8(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్‌లోని జ్యోతి నగర్ ఆదర్శ మారుతీ సుజుకి షో రూమ్ దగ్గర సాయంత్రం 5:30 గంటలకు సంవత్సరంనర బాలుడు తిరుగుతు కనిపించాడు.షో రూమ్ లోని వాళ్ళు కరీంనగర్ టూటౌన్ పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి పోలీసులకు అప్పగించారు.బంధువుల సమాచారం తెలియక పోవడం తో ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి బాలుడిని శిశు గృహ కరీంనగర్ కి తరలిచారు.బాలుడి చిరునామా తెలిసిన వారు కరీంనగర్ టూటౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ సృజన్ రెడ్డి కోరారు.మానవ దృక్పథం తో బాలుడి కి సీఐ డ్రెస్ తీసుకొని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు మహేష్, సాయికిరణ్ కి అప్పగించారు.


# డయాబెటిస్ ఎన్ని రకాలు..

## ఎలా సంభవిస్తుంది? నివారణ చర్యలు ఏమిటి?



డయాబెటిస్ చాలా సాధారణ సమస్యగా మారుతోంది. నేడు ప్రతి ఇంట్లో ఒకరు మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నారు. భారతదేశంలో ఈ సంఖ్య చాలా వేగంగా పెరుగుతోంది. ఇప్పుడు యువత చిన్న వయస్సులోనే ఈ వ్యాధికి గురవుతున్నారు. డయాబెటిస్ అనేది చాలా తీవ్రమైన సమస్య. ఇది శరీరంలో రక్తంలో చక్కెర స్థాయి పెరుగుదల కారణంగా సంభవిస్తుంది. దానిని నియంత్రించకపోతే అది క్రమంగా శరీరంలోని ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుంది. ప్రకారం, 2030 నాటికి భారతదేశంలో మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య రెట్టింపు అవుతుంది. మధుమేహం రావడానికి గల కారణాలను, దానిని నివారించే మార్గాలను తెలుసుకుందాం. మధుమేహం అంటే ఏమిటి? శరీరంలో రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరిగినప్పుడు ఈ సమస్యను డయాబెటిస్ అంటారు. వాస్తవానికి, శరీరంలోని రక్తంలో గ్లూకోజ్‌ను నియంత్రించే పని ఇన్సులిన్ ద్వారా జరుగుతుంది. ఇది ప్యాంక్రియాస్‌లో ఉత్పత్తి అవుతుంది. ప్యాంక్రియాస్‌లో ఇన్సులిన్ ఉత్పత్తి అయిన తర్వాత రక్తంలో ఉండే గ్లూకోజ్‌ను నియంత్రిస్తుంది. కానీ కొన్ని కారణాల వల్ల క్లోమం తగినంత పరిమాణంలో ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేకపోయినప్పుడు, శరీరంలో గ్లూకోజ్ స్థాయి పెరిగి మధుమేహం సమస్య ప్రారంభమవుతుంది. మధుమేహం రకాలు మధుమేహం ప్రధానంగా రెండు రకాలుగా విభజించబడింది: టైప్–1, టైప్–2 మధుమేహం. ప్యాంక్రియాస్‌లో ఏదైనా లోపం కారణంగా చిన్నతనం నుండి ఇన్సులిన్ ఉత్పత్తి కానప్పుడు, పిల్లవాడు టైప్–1 డయాబెటిస్‌కు గురవుతాడు. అతని శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి చేయలేకపోవటం వలన అతని జీవితాంతం ఇన్సులిన్ ఇవ్వబడుతుంది. టైప్–2 మధుమేహం మన అనారోగ్య జీవనశైలి కారణంగా వయస్సు పెరిగేకొద్దీ వస్తుంది. కానీ ఈ రోజుల్లో యువత అనారోగ్య జీవనశైలి చిన్న వయస్సులోనే టైప్–2 డయాబెటిస్‌కు కారణం అవుతోంది. టైప్ 2 డయాబెటిస్‌కు కారణాలు అనారోగ్య జీవనశైలి ఒత్తిడి బయట జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం క్రమరహిత జీవనశైలి తక్కువ శారీరక శ్రమ ఊబకాయం మధుమేహం నివారణ జీవనశైలి మెరుగుదల ఆరోగ్యకరమైన, పోషకమైన ఆహారాన్ని తీసుకోవడం ఆహారంలో ఆకుపచ్చని కూరగాయలు, సీజనల్ పండ్లను తీసుకోవడం తగినంత నీరు తాగడం ఒత్తిడిని తగ్గించండి శారీరకంగా చురుకుగా ఉండటం రోజూ అరగంట పాటు వ్యాయామం లేదా వాకింగ్ చేయడం స్థూలకాయాన్ని నియంత్రిస్తుంది కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు వంటి వ్యాధులను నివారించడం బయట జంక్, ఫాస్ట్ ఫుడ్ తక్కువగా తినండి

# జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారా? అయితే కాసిన్ని ఖర్జూరాలు తినండి..



ఏడాది పొడవునా మార్కెట్‌లో లభించే పండ్లలో ఖర్జూరం ఒకటి. వివిధ రకాల ఖర్జూరాలు మార్కెట్లో లభిస్తుంటాయి. అన్ని రకాల ఖర్జూరాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే వీటిని 'సూపర్ ఫుడ్' అని కూడా పిలుస్తారు. ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. రోజూ ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం. ఖర్జూరంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి6, కె అధికంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఖర్జూరంలో పోషక విలువలు చాలా



ఎక్కువ. ఖర్జూరం తినడం వల్ల ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి చక్కెరలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. శరీరానికి వెంటనే శక్తి అందుతుంది. అందుకే ఉపవాసం తర్వాత ఖర్జూరం తినడం మంచిది. ఖర్జూరం పొట్టకు చాలా మంచిది. ఖర్జూరాలు జీర్ణక్రియలో సహాయపడతాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. పీచు పుష్కలంగా ఉండటం వల్ల మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరం గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఖర్జూరాలు హృదయనాళ వ్యవస్థకు చాలా మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే శక్తి కూడా ఖర్జూరాలకు అధికంగా ఉంటుంది. ఖర్జూరంలో చక్కెర ఉన్నప్పటికీ ఇవి రక్తంలో చక్కెరను పెంచవు. అయినప్పటికీ డయాబెటిస్ పేషెంట్లు వీటిని తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు మెదడు ఆరోగ్యాన్ని పెంచడానికి, మెదడు పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

# వీరికి సంజీవని ఈ పండు.. రోజూ ఒకటి తిన్నారంటే ఈ వ్యాధికి దీన్ని మించిన దివ్యౌషధం లేదు.!

రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిలో ఒకటి పండ్లు తినడం. కొన్ని పండ్లను తీసుకోవడం వల్ల సహజంగా మీ శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాంటి వాటిలో అవకాడో ఒకటి. దీనిని బటర్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. ఈ పండు మన శరీరానికి చాలా పోషకాలను అందిస్తుంది. అవకాడోలో కూరగాయల మాదిరిగానే ఆరోగ్యకరమైన పదార్థాలు ఉంటాయి. ఇందులో కొవ్వు అధికంగా ఉన్నప్పటికీ, ఇది మీ శరీరాన్ని అదనపు కొవ్వు నుండి రక్షిస్తుంది.మీ శరీరం ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు ఈ పండును పచ్చిగా తినవచ్చు. అవకాడో మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతుంది. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్ట్రోక్ లేదా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.అవకాడోలో ఉండే కొవ్వు ఆమ్లాలు, లైపేస్ ఎంజైమ్ శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. అవకాడోలో విటమిన్ బి, విటమిన్ కె, విటమిన్ ఇ, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. అవకాడోలో ఉండే పొటాషియం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మీ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడోలో ఉండే ఫైబర్ మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.



## కొబ్బరినీళ్లు తాగే అలవాటుందా..? ఈ సమస్యలున్న వారు అస్సలు తాగకూడదంట.. ఇక మీ ఇష్టం..

ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఈ తరుణంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.. ముఖ్యంగా ఎండాకాలంలో చాలామంది డీహైడ్రేషన్ సమస్యతో బాధపడుతుంటారు. వాస్తవానికి.. శరీరంలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఒకవేళ నీటిశాతం తగ్గితే.. అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. బాడీ డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు కొబ్బరి నీరు అమృతంలా పనిచేస్తుంది.. వాస్తవానికి కొబ్బరి నీరు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ సి, విటమిన్ ఇ, ఐరన్, కాల్షియం, కాపర్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సాయపడతాయి.. కొబ్బరినీళ్లు ఎప్పుడు తాగినా తాగినా మంచిదే కానీ.. కొందరికి మాత్రం సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. కొన్ని సమస్యలున్న వారు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. ఏ వ్యాధితో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదో ఇప్పుడు తెలుసుకోండి. కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉన్నవారు: కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. మధుమేహ రోగులు: మధుమేహ వ్యాధిగ్రస్తులు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఎందుకంటే దానిలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువ. అందుకే.. కొబ్బరినీళ్లు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పెరుగుతుంది. అలర్జీ: అలర్జీ బాధితులు కొబ్బరినీళ్లు తాగకూడదు. కొబ్బరి నీరు తాగితే చర్మంపై దురద, మంట, చర్మం ఎర్రబడడం వంటి అనేక సమస్యలను ఎదుర్కొవలసి ఉంటుంది. అధిక రక్తపోటు: అధిక రక్తపోటుతో బాధపడేవారు కూడా సాధ్యమైనంతమేరకు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. అయితే, వైద్యుల సలహా మేరకు మాత్రం కొబ్బరి నీళ్లు తాగవచ్చు.



## కప్పు కాఫీ.. తాగితే అమేజింగ్ అంతే.! వీళ్లు మాత్రం అస్సలు జోలికి వెళ్లొద్దు..



ప్రపంచవ్యాప్తంగా కాఫీ లవర్స్ చాలామందే ఉంటారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కొంతమందికి కాఫీ తాగనిదే రోజు గడవదు. అంతలా ఎడిక్ట్ అవుతారు. ఉదయాన్నే బెడ్ కాఫీ తాగితేనే గానీ తమ రోజు మొదలుపెట్టరు. అయితే కాఫీ లిమిట్‌గా తాగితే ఫర్వాలేదు. కాని అధిక మోతాదులో తీసుకుంటేనే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ఈ వ్యాధులు ఉన్నవారు కాఫీని అస్సలు తాగకూడదు. మీరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటే.. అస్సలు కాఫీ తాగొద్దు. కాఫీలో కెఫిన్ శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడు నరాలపై ప్రభావం చూపిస్తుంది. అలాగే రక్త ప్రసరణ కూడా మందగిస్తుంది. అధిక మొత్తంలో కెఫిన్ శరీరంలోకి చేరితే.. మైగ్రేన్ మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది. మీకు హై-బీపీ ఉన్నట్లయితే.. కాఫీ తాగకండి. కాఫీ తాగడం వల్ల రక్తపోటు స్థాయి మరింతగా పెరుగుతుంది. దాని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అలాగే కాఫీ తాగడం వల్ల ఒత్తిడి పెరుగుతుంది. దీంతో బీపీలో హెచ్చుతగ్గులు ఉండొచ్చు. డయాబెటిక్ పేషెంట్లు కాఫీ తాగడం మానేయాలని చాలామంది ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కాఫీ తాగడం వల్ల డయాబెటిక్ రోగులకు అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. రక్తంలో చక్కెర స్థాయి అసమతుల్యంగా ఉన్నవారు కూడా కాఫీ తాగకూడదు. గర్భధారణ సమయంలో కాఫీ తాగడం మంచిది కాదు. కాఫీలో ఉండే కెఫిన్ శాతం మీ శరీరంలోని రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది. దీని వల్ల కడుపులో పెరుగుతున్న పిండానికి రక్తం సరఫరాలో అసమతుల్యత ఏర్పడుతుంది. ఒకవేళ మీకు ఒత్తిడిని ఎదురుకుంటున్నట్లయితే.. కాఫీ గురించి అస్సలు ఆలోచించొద్దు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కాఫీని ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో కార్టిసోల్ హార్మోన్‌పై అధిక ప్రభావం పడుతుంది. ఇది ఒత్తిడిని మరింత ఎక్కువ చేస్తుంది. కాగా, ఈ వార్త కేవలం పలు అధ్యయనాలు, వైద్య నిపుణుల రీసెర్చ్ ఆర్టికల్స్ ఆధారంగా ప్రచురించింది మాత్రమే. మీరు ఏదైనా డైట్ ఫాలో కావాలన్నా.. డాక్టర్ సలహా కచ్చితంగా తీసుకోండి.

## మీ బుజ్జాయి కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజుకొక్కసారి ఇలా చేయండి



మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో కన్ను ఒకటి. చూపు లేని లోకం అంధకారం అని పెద్దలు అందుకే అంటారు. కాబట్టి కంటి సంరక్షణ చాలా ముఖ్యం. ముఖ్యంగా నేటి డిజిటల్ యుగంలో పిల్లలు చిన్నప్పటి నుంచే ఫోన్ స్క్రీన్‌కు అలవాటు పడుతున్నారు. దీంతో పిల్లల కళ్ళు బాల్యం దశలోనే ప్రమాదంలో పడుతున్నాయి. కాబట్టి చిన్న వయసు నుంచే పిల్లల కళ్లకు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వయసు పెరిగే కొద్దీ సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయి. మీ కంటిపాప చూపును జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఆయుర్వేదాన్ని ఆశ్రయించవచ్చు. మంచి కంటి చూపుకు, కంటి సంరక్షణకు ఆయుర్వేద నివారణలు ఎంతో ఉపయోగపడతాయి. తర్పన్ అనేది ఒక రకమైన ఆయుర్వేద చికిత్స. ఇది కళ్ళను తేమగా ఉంచడానికి, దృష్టిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది కంటి దురదను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. నెయ్యిని కళ్లపై నెమ్మదిగా రాసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కళ్లను కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల కళ్లకు చాలా మంచిది. కళ్లలోకి చేరే రకరకాల దుమ్ము, కాలుష్య కారకాలను తొలగించి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే అధిక వేడి, చల్లటి నెయ్యిన కళ్లకు ఎప్పుడూ పూయకూడదు. అలాగే కళ్లపై ప్రత్యక్ష సూర్యకాంతి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల కళ్లలోకి యువి కిరణాలు నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సూర్యుడి నుండి కళ్ళను రక్షించడం కూడా అవసరమే. నేటి యుగంలో పిల్లల ముందు టీవీ, ల్యాప్‌టాప్, మొబైల్ స్క్రీన్‌లు కనిపిస్తున్నాయి. వాటిని నివారించలేం. అయితే పిల్లలను స్క్రీన్‌కు దూరం ఉంచడం మీ చేతుల్లో పనే. ఇది మీ పాపాయి కళ్లను కొంత వరకు కాపాడుతుంది. ఆయుర్వేదం ప్రకారం సోంపు గింజలు తినడం కళ్ళకు ఎంతో మేలు జరుగుతుంది. సోంపు గింజలు నోటి దుర్వాసనను తొలగించడంలో కూడా ఉపయోగపడతాయి. కాబట్టి రోజూ భోజనం తిన్న తర్వాత సోపు తింటే కళ్లకు మేలు చేస్తుంది. అలాగే త్రిఫల, ఉసిరి కళ్లకు చాలా మేలు చేస్తుంది. త్రిఫల పొడి, ఉసిరి పొడి కలిపి మీ చిన్నారికి ఆహారంలో ఇవ్వవచ్చు. దానితో పాటు కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా అలవాటు చేయాలి. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాన్ని పిల్లలకు తినిపిస్తే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

## గుండెల్లో మంట ఎక్కువైందా..? అయితే, ఈ 5హోం రెమెడీస్‌ని పాటించండి.!

గుండెల్లో మంట సమస్య జీర్ణవ్యవస్థకు సంబంధించినది. ఇది తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల మరింత తీవ్రమవుతుంది. దీనిని హార్ట్ బర్న్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ అని కూడా పిలుస్తారు. దీని కోసం అనేక రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. అయితే మీరు ఇంట్లో కొన్ని సహజ పద్ధతుల ద్వారా హార్ట్ బర్న్ సమస్యను వదిలించుకోవచ్చు. ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ లేని హోం రెమిడీస్తో మీరు గుండెల్లో మంట, అసౌకర్యాన్ని వదిలించుకోవచ్చు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం. ఆపిల్ సైడర్ వెనిగర్- యాపిల్ సైడర్ వెనిగర్ హార్ట్ బర్న్ నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. యాపిల్ సైడర్ వెనిగర్ రెండు టీస్పూన్లు ఒక గ్లాసు నీళ్లలో కలుపుకుని తాగితే ఎసిడిటీ తొలగిపోయి బరువు కూడా అదుపులో ఉంటుంది. లవంగం గుండెల్లో మంట విషయంలో లవంగాలు కూడా చాలా ప్రయోజనకరంగా పనిచేస్తాయి. మీరు కూడా ఆహారం జీర్ణం కాలేదనే సమస్యతో ఇబ్బంది పడుతున్నట్టయితే, రెండు లవంగాలను నోట్లో వేసుకుని చప్పరించవచ్చు. లవంగాల వినియోగం ప్రయోజనకరంగా ఉంటుంది. అంతేకాకుండా నోటి దుర్వాసనను దూరం చేయడంలో కూడా ఇది చాలా మంచిది. సెలెరీ ఆకుల వినియోగం- మీరు గుండెల్లో మంటను వదిలించుకోవడానికి సెలెరీని(కొత్తిమీర వంటి ఆకుకూర) కూడా ఉపయోగించవచ్చు. దీన్ని ఒక గ్లాసు నీళ్లలో రాత్రంతా నానబెట్టి, ఉదయాన్నే తాగండి లేదా కషాయం చేసి కూడా తాగవచ్చు. ఈ రెండు పద్ధతులు మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను తొలగిస్తాయి. కలబంద రసంఅజీర్ణం,గ్యాస్, అసిడిటీ నుండి ఉపశమనం అందించడంలో కూడా కలబంద రసం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని కోసం మీరు దాని గుజ్జు నుండి రసం తయారు చేసితాగొచ్చు. ఇది మీజీవక్రియ రేటునుకూడా మెరుగుపరుస్తుంది. మజ్జిగ తాగాలిమజ్జిగ తీసుకోవడంవల్ల గుండెల్లో మంట నుండి ఉపశమనం పొందవచ్చు. ఇందులో ఉండే అసిడిక్ ఎలిమెంట్స్ అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ నుండి ఉపశమనం కలిగిస్తాయి. వేసవిలో దీనిని తీసుకోవడం ద్వారా మీ పొట్టను చల్లగా ఉంచుకోవచ్చు.

## పోషకాల్లో తిరుగులేని పొద్దుతిరుగుడు.. తింటే అద్భుతమైన శక్తి

పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ బి6, ఫైబర్, ఐరన్, జింక్, కాపర్, ఫాస్పరస్ మరియు కాల్షియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ ఎముకలను బలోపేతం చేయడమే కాకుండా మీ జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుచుకోవచ్చు. అలాగే, అవి డయాబెటిక్ రోగులకు ఔషధం లాంటివి. ఎందుకంటే వీటి సహాయంతో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడంలో సహాయపడతాయి. పొద్దుతిరుగుడు పువ్వుకు ఎంత అందం ఉంటుందో, దాని గింజల్లో అంత ఆరోగ్యం దాగివుందని నిపుణులు అంటున్నారు. పొద్దుతిరుగుడు విత్తనాలు ఆరోగ్యానికి వరం లాంటివి. ప్రతిరోజూ వాటిని తినడం వల్ల ఈ అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. నేటి అనారోగ్యకరమైన జీవనశైలిలో, ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో పొద్దుతిరుగుడు విత్తనాలను చేర్చుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ నుండి రక్తపోటు వరకు నియంత్రించవచ్చు. పొద్దుతిరుగుడులో డైటరీ ఫైబర్, ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి. ఇవి అనేక వ్యాధులలో గొప్ప ప్రయోజనాలను అందిస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో అద్భుతమైన ఆరోగ్య నిధి దాగి ఉంది. శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఆహారంలో కొన్ని గింజలను చేర్చుకోవడం చాలా మేలు చేస్తుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను ఉపయోగించడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండే పొద్దుతిరుగుడు విత్తనాలను తీసుకోవడం ద్వారా, మీరు మలబద్ధకం సమస్య నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు విత్తనాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి వాటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, ఈ విత్తనాలను తీసుకోవడం ద్వారా మీరు చాలా వరకు ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు గింజలు డయాబెటిక్ రోగులకు ఒక ఔషధం లాంటివి., ఎందుకంటే వాటిలో పాలీసాచురేటెడ్ కొవ్వు పుష్కలంగా ఉంటుంది. కార్బోహైడ్రేట్ పరిమాణం తక్కువగా ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను తినడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. వాటిలో మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో సన్‌ఫ్లవర్ సీడ్స్ రెగ్యులర్ వినియోగం బరువు తగ్గడానికి, స్థూలకాయాన్ని అదుపులోకి తీసుకురావడానికి సహాయపడుతుంది. ఎముకల ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కూడా ఈ విత్తనాలు చాలా మేలు చేస్తాయి. మీరు కూడా కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఎందుకంటే ఇందులో కాల్షియం, మెగ్నీషియం, జింక్ మరియు ఇనుము మంచి మొత్తంలో ఉంటాయి. పొట్టను శుభ్రం చేయడంలో పొద్దుతిరుగుడు గింజలకు మరోకటి పోటీ లేదు. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, శరీరంలోని టాక్సిన్స్‌ను కూడా బయటకు పంపవచ్చు . ప్రతిరోజూ 2 టేబుల్ స్పూన్ల పొద్దుతిరుగుడు విత్తనాలు మీ ఆరోగ్యానికి వరం కంటే తక్కువ కాదు.


# బ్లూ ఆధార్ కార్డ్‌లో బయోమెట్రిక్ వివరాల అప్‌డేట్ కోసం ఎంత చెల్లించాలి?




ఆధార్ సంఖ్య వ్యక్తిగత గుర్తింపు మాత్రమే కాదు, ఎన్నో అవసరాలకు ఉపయోగపడుతుంది. చాలా ప్రభుత్వ కార్యాలయాల్లో ఆధార్ ప్రధాన వనరుగా పరిగణిస్తారు. దీంతో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరికీ ఆధార్‌ను తప్పనిసరి. బోర్డింగ్ స్కూల్ నుండి ఆసుపత్రి వరకు, ప్రతిచోటా ఆధార్‌ను ప్రాథమికంగా ఉపయోగపడుతుంది. పెద్దలకే కాకుండా పిల్లలకు కూడా ఆధార్ కార్డు అందుబాటులో ఉంది. దీనిని బ్లూ ఆధార్ కార్డ్ అంటారు. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బ్లూ ఆధార్ కార్డ్ తీసుకువచ్చింది కేంద్రం. దీనిని 2018లో ప్రారంభించింది. దీని ప్రకారం, ఈ బ్లూ ఆధార్ కార్డ్ 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు జారీ చేస్తారు. బాల్యంలో ఆధార్ కార్డు జారీ చేసినందున తల్లిదండ్రులు తమ పిల్లల బ్లూ ఆధార్ కార్డును రెండుసార్లు పునరుద్ధరించాలి. ఈ సందర్భంలో బ్లూ ఆధార్ కార్డ్‌లో బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేయడానికి ఎంత చెల్లించాలి? ఎలా అప్‌డేట్ చేయాలో వివరంగా చూద్దాం. బ్లూ ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్: 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బ్లూ ఆధార్ కార్డులు జారీ చేసిన తర్వాత వారు పెద్దయ్యాక వేలిముద్ర, ఐరిస్‌తో సహా వారి బయోమెట్రిక్ ఆధారాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ కారణంగా, పిల్లలు పెద్దలు కాగానే వారి బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేయడం తప్పనిసరి. దీని ప్రకారం, తల్లిదండ్రులు తమ పిల్లలకు 5 సంవత్సరాలు, 15 సంవత్సరాలు నిండినప్పుడు బ్లూ ఆధార్ కార్డును రెండుసార్లు పునరుద్ధరించాలి. దీని ప్రకారం, తల్లిదండ్రులు తమ పిల్లల ఆధార్ కార్డులను సేవా కేంద్రంలో ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు. దీనికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. 5, 15 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లల బ్లూ ఆధార్ కార్డును అప్‌డేట్ చేయకపోతే, రూ.100 రుసుము వసూలు చేస్తారు. బ్లూ ఆధార్ కార్డ్ కోసం ఎలా దరఖాస్తు చేయాలి? తల్లిదండ్రులు తమ 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బ్లూ ఆధార్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికి ఎలాంటి ప్రధాన పత్రాలు అవసరం లేదు. మీరు పిల్లల జనన ధృవీకరణ పత్రం లేదా ఆసుపత్రిలో తల్లిదండ్రులు ఉపయోగించే డిశ్చార్జ్ స్లిప్‌తో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. పిల్లలను పాఠశాలలో చేర్పిస్తే, ఆకార్డు కూడా ఉపయోగించవచ్చు. సంబంధిత పత్రాలతో వెబ్‌సైట్‌కి వెళ్లండి. మై ఆధార్‌పై క్లిక్ చేసి, ఆపై అపాయింట్‌మెంట్ బుకింగ్‌పై క్లిక్ చేయండి. కొత్త ఆధార్‌ని ఎంచుకుని, మీ మొబైల్ నంబర్, క్యాప్చా నమోదు చేయండి. ఆపై పిల్లల వయస్సు, అవసరమైన వివరాలను నమోదు చేయండి. అలాగే సమీపంలోని ఆధార్ సేవా కేంద్రంలో అపాయింట్‌మెంట్ బుక్ చేయండి. మీ పిల్లల కోసం మీరు ఇంకా బ్లూ ఆధార్ కార్డ్‌ని తీసుకోనట్లయితే పైన పేర్కొన్న విధానాలను అనుసరించడం ద్వారా మీరు దరఖాస్తు చేసుకోవచ్చని గమనించడం ముఖ్యం.

## మీరు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తున్నారా? అధిక వడ్డీ అందించే బ్యాంకులు ఇవే..!

ఫిక్స్‌డ్ డిపాజిట్ ఇప్పటికీ భారతీయ కస్టమర్‌లలో వారి డిపాజిట్‌ల సురక్షిత పెట్టుబడి కోసం ఉత్తమ ఎంపికగా పరిగణిస్తున్నారు. మీరు కూడా సమీప భవిష్యత్తులో మీ డిపాజిట్లను ఎఫ్‌డీలో పెట్టుబడి పెట్టడం ద్వారా బంపర్ లాభాలను సంపాదించాలని ఆలోచిస్తున్నట్లయితే, దేశంలోని పెద్ద ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులే కాకుండా, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు కూడా తమ కస్టమర్‌లకు ఎఫ్‌డీపై బంపర్ రిటర్న్‌లను అందిస్తాయి. ఎఫ్‌డీపై తమ కస్టమర్‌లకు 9.60 శాతం వరకు వడ్డీని అందిస్తున్న 10 స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల గురించి తెలుసుకుందాం. గరిష్టంగా 9.60% వడ్డీ సూర్యోదే స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సాధారణ కస్టమర్లకు 5 సంవత్సరాల ఎఫ్‌డీలపై 9.10% వడ్డీని, సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 9.60% వడ్డీని అందిస్తోంది. యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సాధారణ కస్టమర్లకు 1001 రోజుల ఎఫ్‌డీలపై 9% వడ్డీని, సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 9.50% వడ్డీని అందిస్తోంది. ఇది కాకుండా ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సాధారణ కస్టమర్‌లకు 1000 రోజుల ఎఫ్‌డీలపై 8.51% వడ్డీని, సీనియర్ సిటిజన్ కస్టమర్‌లకు 9.11% వడ్డీని అందిస్తోంది. ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సాధారణ కస్టమర్లకు 888 రోజుల ఎఫ్‌డీలపై 8.50% వడ్డీ, సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 9% వడ్డీని అందిస్తోంది. మరోవైపు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సాధారణ వినియోగదారులకు 2 సంవత్సరాల నుండి 3 సంవత్సరాల కంటే తక్కువ ఎఫ్‌డీలపై 8.50% వడ్డీని అందిస్తోంది. అయితే ఇది సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 9% వడ్డీని అందిస్తోంది. ఇక్కడ గరిష్టంగా 9% వడ్డీ మరోవైపు, జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సాధారణ కస్టమర్లకు 500 రోజుల ఎఫ్‌డీలపై 8.50% వడ్డీని, సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 9% వడ్డీని అందిస్తోంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సాధారణ కస్టమర్లకు 1000 రోజుల నుండి 1500 రోజుల ఎఫ్‌డీలపై 8.25% వడ్డీని, సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 8.85% వడ్డీని అందిస్తోంది. ఇది కాకుండా ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సాధారణ కస్టమర్లకు 560 రోజుల ఎఫ్‌డీలపై 8.25% వడ్డీని, సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 8.85% వడ్డీని అందిస్తోంది. శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సాధారణ కస్టమర్లకు 24 నెలల నుండి 36 నెలల ఎఫ్‌డీలపై 8.15% వడ్డీని, సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 8.65% వడ్డీని అందిస్తోంది. అదే సమయంలో, స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తన సాధారణ వినియోగదారులకు 24 నెలల 1 రోజు నుండి 36 నెలల ఎఫ్‌డీలపై 7.75 శాతం వడ్డీని ఇస్తోంది. అలాగే తన సీనియర్ సిటిజన్ కస్టమర్లకు 8.25 శాతం వడ్డీని ఇస్తోంది.




## ఎట్టకేలకు అమల్లోకి ఆ నిబంధన.. ఆ పని చేస్తే కొత్త కారు కొనుగోలుపై రూ.25 వేల డిస్కౌంట్



కొత్త కారు కొనుగోలు అనేది ప్రతి ఒక్కరి కల. అయితే ఇప్పటికే కారు ఉన్న వారు సూపర్ ఫీచర్స్‌తో మరో కారు కొనుగోలు చేయాలని భావిస్తూ ఉంటారు. అయితే కారు మోడల్ మరీ పాతదైతే కనీస ధర కూడా రాదు. ఈ నేపథ్యంలో సంవత్సరాల తరబడి చర్చల తర్వాత, కేంద్ర ప్రభుత్వం, ఆటోమొబైల్ పరిశ్రమ స్క్రాపింగ్ సర్టిఫికేట్‌తో కొత్త కారును కొనుగోలు చేసే వినియోగదారులకు తగ్గింపులను అందించడానికి నిబంధనలు అమల్లోకి వచ్చాయి. పండుగ సీజన్‌కు ముందు కారు కొనాలనుకునే వినియోగదారులకు ఇది పెద్ద ఉపశమనం కలిగించే వార్త అని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పాత కారుపై ఎంత తగ్గింపు వస్తుంది? నిబంధనలు ఏంటి? అనే అంశాల గురించి వివరాలను తెలుసుకుందాం. స్క్రాపేజ్ పథకం ఫ్లీట్ ఆధునికీకరణ పథకంలో భాగంగా కస్టమర్‌లు వారి పాత వాహనాలకు స్క్రాపేజ్ సర్టిఫికేట్‌ను సమర్పించినప్పుడు కొత్త వాహన కొనుగోళ్లపై తగ్గింపులను అందించాలి. ముఖ్యంగా పాత, తక్కువ సామర్థ్యం ఉన్న వాహనాల స్క్రాపింగ్‌ను ప్రోత్సహించడంతో పాటు కాలుష్యాన్ని తగ్గించడం, రహదారి భద్రతను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ పథకాన్ని తీసుకొచ్చారు. మారుతీ సుజుకి, టాటా మోటార్స్, హ్యుందాయ్, కియా, టొయోటా, ఇతర ప్యాసింజర్ వాహన తయారీదారులు స్క్రాప్ చేసిన వాహనాలపై కొత్త కార్ కొనుగోళ్లపై 1.5 శాతం తగ్గింపు లేదా రూ. 20,000 ఏది తక్కువైతే అది అందించాలి. మెర్సిడెస్ బెంజ్ ఇండియా ఒక అడుగు ముందుకు వేసి ప్రస్తుతం ఉన్న ఆఫర్‌లకు మించి రూ. 25,000 ఫ్లాట్ తగ్గింపును అందిస్తోంది. టాటా మోటార్స్, వోల్వో ఐషర్ కమర్షియల్ వెహికల్స్, అశోక్ లేలాండ్, మహీంద్రా మహీంద్రా, ఫోర్స్ మోటార్స్, ఇసుజు మోటార్స్, ఎస్ఎంఎల్ ఇసుజుతో సహా వాణిజ్య వాహన తయారీదారులు స్క్రాప్ చేసిన వాణిజ్య కార్గో వాహనాలకు ఎక్స్-షోరూమ్ ధరలో 3 శాతానికి సమానమైన డిస్కౌంట్లను అందించాలి. 3.5 టన్నులు. 3.5 టన్నుల లోపు వాహనాలకు 1.5 శాతం రాయితీ అందిస్తారు. అదనంగా భారీ, తేలికైన వాణిజ్య వాహనాలను స్క్రాప్ చేయడానికి డిపాజిట్‌కు సంబంధించిన ట్రేడెడ్ సర్టిఫికేట్‌ను ఉపయోగించే కొనుగోలుదారులకు వరుసగా 2.75శాతం, 1.25శాతం తగ్గింపులు అందుబాటులో ఉన్నాయి. అయితే ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా స్వచ్ఛందంగా వాహనాలను స్క్రాపింగ్ చేయడం ఆచరణకు నోచుకోవడం లేదు. 2025 మార్చి నాటికి 90,000 పాత ప్రభుత్వ వాహనాలను స్క్రాప్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని కోసం 60రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ సెంటర్లు, 75 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

## క్యాప్సికం సాగుతో లక్షల్లో లాభం.. అద్భుతమైన బిజినెస్ ఐడియా

సాధారణంగా క్యాప్సికం ధర మార్కెట్‌లో ఇతర కూరగాయల కంటే మెరుగ్గా ఉంటుంది. ఈ పంట సాగు ద్వారా రైతులు భాగానే సంపాదిస్తున్నారు. సాధారణ కూరగాయల్లాగే దీన్ని కూడా అన్ని రకాల వాతావరణాల్లో పండించవచ్చు. సత్ఫలితాలు రావడంతో రైతులకు మంచి ఆదాయం వస్తుంది. క్యాప్సికమ్‌ను బెల్ పెప్పర్ అని కూడా అంటారు. క్యాప్సికమ్‌లో విటమిన్ సి, విటమిన్ ఎ కూడా లభిస్తాయి. అంతే కాకుండా ఐరన్, పొటాషియం, జింక్, క్యాల్షియం తదితర పోషకాలు కూడా మార్కెట్‌లో క్యాప్సికమ్‌కు డిమాండ్ పెరుగుతోంది. ఇందులో రంగు క్యాప్సికమ్‌కు అత్యధిక డిమాండ్ ఉంది. భారతదేశంలో క్యాప్సికం దాదాపు 4780 హెక్టార్లలో సాగు అవుతోందని గణాంకాలు చెబుతున్నాయి. దీని వార్షిక ఉత్పత్తి 42230 టన్నులు. భారతదేశంలో క్యాప్సికమ్ పండించే ప్రధాన రాష్ట్రాలు హర్యానా, పంజాబ్, మధ్యప్రదేశ్, జార?ండ్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక మొదలైవి ఉన్నాయి. ఈ రాష్ట్రాల్లో క్యాప్సికమ్‌ను పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారు రైతులు. దీనికి అత్యధిక డిమాండ్ హొటళ్లలో ఉంది. ఇక్కడ దీనిని సలాడ్‌గా కూడా ఉపయోగిస్తారు. క్యాప్సికమ్ సాగు ఇతర మిరపకాయల మాదిరిగానే క్యాప్సికం సాగును ఏ సీజన్‌లోనైనా ప్రారంభించవచ్చు. ఇది కొద్దిగా వర్షం నుండి రక్షించుకోవచ్చు. రైతులు కుండీలలో లేదా పొలంలో సాగు చేసుకోవచ్చు. మీరు కుండీలలో క్యాప్సికమ్ సాగు చేయాలనుకుంటే ఒక కుండలో 10 కిలోల మట్టిని నింపండి. కుండలో సుమారు మూడింట ఒక వంతు కంపోస్ట్ నింపండి. దీని తరువాత కుండలో క్యాప్సికమ్ మొక్కను నాటండి. ఈ టెక్నిక్‌తో క్యాప్సికమ్‌ను చాలా సులువుగా నాటడంతోపాటు భారీ ఆదాయాన్ని పొందవచ్చు. క్యాప్సికమ్ సాగు కోసం నేల విలువ 6 ఉండాలి. క్యాప్సికమ్ మొక్క 40 డిగ్రీలవరకుఉష్ణోగ్రతనుతట్టుకోగలదు.నాటిన75రోజులతర్వాతమొక్కదిగుబడి ప్రారంభమవుతుంది. ఒక హెక్టారులో దాదాపు 300 క్వింటాళ్ల క్యాప్సికం ఉత్పత్తి అవుతుంది. క్యాప్సికమ్ నుండి సంపాదన ప్రస్తుతం మార్కెట్‌లోకి రంగుల క్యాప్సికం కూడా వస్తోంది. ఎరుపు, పసుపు, ఆకుపచ్చ, తెలుపు క్యాప్సికమ్‌కు డిమాండ్ పెరిగింది. ఒక మొక్క మంచి 10 నుండి 15 పండ్లను ఉత్పత్తి చేస్తుంది. ఎకరానికి 200 నుంచి 250 క్వింటాళ్ల క్యాప్సికం ఉత్పత్తి అవుతుంది. దీని ద్వారా మీరుసులభంగాలక్షలరూపాయలు సంపాదించవచ్చని నిపుణులు చెబుతున్నారు. అలాగే మీరు పండించే సమయంలో మార్కెట్ రేటు ఎలా ఉంటుందనే దానిపై ఆధారపడి మీకు లాభం వస్తుంది.



# వ్యాపారం

## పదేళ్ల 'స్విగ్గీ' మనోళ్లదేనని తెలుసా..? తొలిరోజు ఎన్ని ఆర్డర్స్ వచ్చాయంటే.. ఆసక్తికర విషయాలు




అరచేతిలో ప్రపంచం.. ఇంట్లో కూర్చునే అన్నింటిని ఆపరేట్ చేయొచ్చు.. వంట చేయకుండానే నచ్చిన రెస్టారంట్ల నుంచి ఇష్టమైన ఆహారాన్ని తెప్పించుకుని ఆస్వాదించవచ్చు.. ఇలా ప్రస్తుతకాలంలో చాలా మంది బయట దొరికే రుచికరమైన ఫుడ్ ను ఎంజాయ్ చేస్తున్నారు.. బిజీలైఫ్, పని ఒత్తిడి, సమయం లేకపోవడం వల్ల చాలా మంది వంట చేయకుండా ఫుడ్ డెలివరీ యాప్స్ స్విగ్గీ, జొమాటో లపై ఆధారపడుతున్నాయి.. ఈ యాప్స్ కూడా అదేవిధంగా ప్రజలకు సౌకర్యవంతంగా సేవలు అందిస్తున్నాయి. అందరికీ చేరువ అవుతూ.. ఎండనకా.. వాననకా.. పగలు రాత్రి అనే తేడా లేకుండా రుచికరమైన ఫుడ్ ను ఎప్పటికప్పుడు అందిస్తున్నాయి. అయితే.. ఫుడ్ డెలివరీ ప్రయాణంలో.. స్విగ్గీ సంస్థ పదేళ్లు పూర్తి చేసుకుంది. దశాబ్దం నాటి తీపి గుర్తులను పంచుకుంటూ ఆ సంస్థ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ శ్రీహర్ష మాజేటి సోషల్ మీడియాలో ఒక పోస్టు షేర్ చేశారు. ఈ సందర్భంగా తమ సంస్థ ఫస్ట్ డే ఆర్డర్ల గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. 2014లో ఆగస్టు 6న తాము స్విగ్గీని ప్రారంభించామని .. ఫుడ్ ఆర్డర్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసినట్లు తెలిపారు. కానీ, మొదటిరోజు తమకు ఒక్క ఆర్డరూ కూడా రాలేదన్నారు. మరుసటి రోజు తొలి ఆర్డర్ అందుకున్నట్లు తెలిపారు. అదే తమ జర్నీలో అసలైన ప్రారంభానికి గుర్తు అని.. తమ తొలి భాగస్వాముల్లో ఒకటైన ట్రఫుల్స్ రెస్టారంట్ నుంచి ఆహారం కోసం తమకు రెండు ఆర్డర్లు వచ్చినట్లు తెలిపారు. అప్పటి నుంచి వారితో తమ భాగస్వామ్యం బలపడిందన్నారు. ఒక దశలో ఒక్క రోజులో 7261 ఆర్డర్లు కూడా అందుకున్నట్లు శ్రీహర్ష వెల్లడించారు. శ్రీహర్ష పోస్ట్.. ఈ సందర్భంగా స్విగ్గీ సంస్థ ఎదుగుదల గురించి కూడా వెల్లడించారు. ఫుడ్ డెలివరీ కాన్సెప్ట్ అప్పుడప్పుడే అందరికీ చేరువవుతోన్న తరుణంలో తమపై విశ్వాసం ఉంచిన రెస్టారంట్లకు శ్రీహర్ష కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం 3లక్షల రెస్టారంట్లతో కలిసి పనిచేస్తున్నామని.. ఇది తమకెంతో గర్వకారణమని తెలిపారు. ఆ మద్దతే ప్రతి ఇంట్లో తమ పేరు వినిపించేందుకు కారణమైందని పేర్కొన్నారు. కాగా.. కర్ణాటక రాజధాని బెంగళూరు కేంద్రంగా 2014లో స్విగ్గీ ప్రారంభమైంది. శ్రీహర్ష మాజేటి, నందన్ రెడ్డి, రాహుల్ భాగస్వామ్యంలో స్విగ్గీ సంస్థను ప్రారంభించారు. దాదాపు 600 నగరాలకు దీని కార్యకలాపాలు విస్తరించాయి. అంతేకాకుండా నిత్యావసరాలను వేగవంతంగా సరఫరా చేసే సేవల విభాగం ఇన్‌స్టామార్ట్ లో కూడా స్విగ్గీ భాగస్వామ్యంగా ఉంది.

## ఎఫ్‌డీల్లో పెట్టుబడితో రాబడి వరద.. ఏయే బ్యాంకులు ఎంత వడ్డీ ఇస్తున్నాయంటే..?



భారతదేశంలో పెట్టుబడిపై స్థిరమైన ఆదాయాన్ని ఇచ్చే పథకాల్లో పెట్టుబడికి ఆసక్తి చూపుతున్నారు. ఇలాంటి వారికి ఫిక్స్‌డ్ డిపాజిట్లు మొదటి ఎంపికగా ఉంటున్నాయి. తక్కువ-రిస్క్ ఆప్షన్లను ఇష్టపడే వారికి ఫిక్స్డ్ డిపాజిట్లు ప్రముఖ పెట్టుబడి ఎంపికగా మారాయి. అయితే భారతదేశంలో ఇబ్బడిముబ్బడిగా బ్యాంకులు ఉండడంతో ఏయే బ్యాంకులు ఎంత వడ్డీ అందిస్తున్నాయో? తెలుసుకోవడం కష్టంగా ఉంది. ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా బ్యాంకులు ఎఫ్‌డీలను ప్రోత్సహించాలాని కోరిన విషయం విధితమే ఈ నేపథ్యంలో ఎఫ్‌డీల్లో పెట్టుబడితో ఏయే బ్యాంకులు అధిక వడ్డీను ఆఫర్ చేస్తున్నాయో? ఓసారి తెలుసుకుందాం. ఒక సంవత్సరం కాలవ్యవధి ఒక సంవత్సరం ఎఫ్‌డీ కోసం ఇండస్ ఇండ్ బ్యాంక్ అత్యధిక వడ్డీ రేటును 7.75 శాతం అందిస్తుంది. అంటే మీ రూ. 10,000 పెట్టుబడి రూ.10,798కి పెరుగుతుంది. ఆర్‌బీఎల్ బ్యాంక్ 7.5 శాతం రేటుతో మీ డబ్బును రూ. 10,771కి పెంచుతోంది. బంధన్ బ్యాంక్, యస్ బ్యాంక్ రెండూ 7.25 శాతం రేటును అందిస్తాయి. ఫలితంగా రూ. 10,745 మెచ్యూరిటీ సొమ్మును పొందవచ్చు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 7.1 శాతం రేటును అందిస్తాయి. అంటే దాదాపు మొత్తం రూ. 10,729 పొందవచ్చు. రెండు సంవత్సరాల కాలవ్యవధి మీరు రెండు సంవత్సరాల ఎఫ్‌డీను ఎంచుకుంటే ఆర్‌బీఎల్ బ్యాంక్ 8 శాతం వడ్డీ రేటుతో రూ.10,000 డిపాజిట్‌పై రూ.11,717 మెచ్యూరిటీ సొమ్ముగా అందిస్తుంది. ఇండస్ ఇండ్ బ్యాంక్ 7.75 శాతం ఆఫర్ చేయడంతో రూ. 11,659, డీసీబీ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, రెండూ 7.5 శాతం ఆఫర్ చేసి మీ పెట్టుబడిని రూ. 11,602కి పెంచుతాయి. ఐసీఐసీఐ బ్యాంక్ 7.25 శాతం ఆఫర్ చేయడం వల్ల మెచ్యూరిటీ మొత్తం రూ.11,545కి చేరుకుంది. మూడు సంవత్సరాల కాలవ్యవధి మూడు సంవత్సరాల ఎఫ్‌డీలపై డీసీబీ బ్యాంక్ అత్యధికంగా 7.55 శాతం రేటును అందిస్తుంది. అంటే రూ. 10,000 పెట్టుబడి మెచ్యూరిటీతో రూ. 12,516 అవుతుంది. ఆర్‌బీఎల్ బ్యాంక్ 7.5 శాతం అందించడం వల్ల ఇది మీ పెట్టుబడి రూ.12,497కు పెరుగుతుంది. యస్ బ్యాంక్, ఐడీఎఫ్ ఫస్ట్ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఒక్కొక్కటి 7.25 శాతం ఆఫర్ చేస్తున్నాయి. ఐదు సంవత్సరాల కాలవ్యవధి ఐదు సంవత్సరాల ఎఫ్‌డీ విషయానికి వస్తే డీసీబీ బ్యాంక్ 7.4 శాతం అందిస్తుంది. అందువల్ల రూ. 10,000 పెట్టుబడి పెడితే మెచ్యూరిటీ సొమ్ము రూ. 14,428కి పెరుగుతుంది. ధనలక్ష్మి బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, యస్ బ్యాంక్ ఒక్కొక్కటి 7.25 శాతం ఆఫర్ చేస్తున్నాయి. అందవుల్ల మీ పెట్టుబడి రూ.14,323కి పెరుగుతుంది.

## కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేశ్ వర్మ

### -4,089 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):** న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానంలో పర్వేశ్ వర్మ 4,089 ఓట్ల భారీ ఆధిక్యంతో ఆప్ అధినేత, మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించారు. కాగా.. గెలుపు అనంతరం ఆయన ఓ ట్వీట్ చేశారు. హిందీలో 'జైశ్రీరామ్' అని రాసుకొచ్చారు. ప్రస్తుతంపర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ పేరు దేశ వ్యాప్తంగా సంచలనం కావడంతో ఆయన ట్వీట్ కూడా వైరల్ అవుతోంది. ఇదిలా ఉండగా.. పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మను ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి పోటీదారుగా చెబుతున్నారు. ప్రవేశ్ వర్మ 1977 నవంబర్ 7న ఢిల్లీలో జన్మించారు. ఆయన భారతీయ జనతా పార్టీ (బిజెపి) సీనియర్ నాయకుడు, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి దివంగత సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు. అతని తల్లి పేరు రాంప్యారి వర్మ. ప్రవేశ్ వర్మ స్వాతి సింగ్‌ను వివాహం చేసుకున్నారు. ప్రవేశ్ వర్మ తన ప్రాథమిక విద్యను ఢిల్లీ పబ్లిక్ స్కూలలో పూర్తి చేశారు. దీని తరువాత అతను కిరోరి మాల్ కళాశాల నుంచి గ్రాడ్యుయేషన్ డిగ్రీని పొందారు. అంతర్జాతీయ వ్యాపారంలో ఎంబీఏ పూర్తి చేశారు.

## మా అమ్మను గృహనిర్బంధం చేశారు

### -మెహబూబా కూతురు ఇల్తిజా ఆరోపణ

**శ్రీనగర్,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):** తనను, తన తల్లి, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీలను శనివారం గృహ నిర్బంధంలో ఉంచినట్లు పిడిపి నాయకురాలు ఇల్టిజా ముఫ్తీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో వీడియోను పోస్టు చేసారు. బుధవారం సైన్యం కాల్పుల్లో మరణించిన ట్రక్ డ్రైవర్ కుటుంబాన్ని పరామర్శించడానికి పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ సోపోర్‌కు వెళ్ళాలని అనుకున్నారు. ఆమె మాట్లాడుతూ 'నా తల్లిని, నన్ను గృహ నిర్బంధంలో ఉంచారు. సైన్యం వసీం మీర్‌ను కాల్చి చంపిన సోపోర్‌ను సందర్శించడానికి ఆమె వెళ్లాల్సి ఉన్నందున మా గేట్లు మూసివేశారు' అని ఇల్టిజా ముఫ్తీ ఎక్స్ లో ఒక పోస్ట్‌లో తెలిపారు. మఖాన్ దిన్ కుటుంబాన్ని కలవడానికి నేను కథువాను సందర్శించాలనుకున్నాను. నన్ను బయటకు వెళ్లడానికి కూడా అనుమతించడం లేదు. ఎన్నికల తర్వాత కూడా కాశ్మీర్‌లో ఏమీ మారలేదు. ఇప్పుడు బాధితుల కుటుంబాలను ఓదార్చడం కూడా నేరంగా పరిగణించ బడుతోందని ఆమె పేర్కొన్నారు.

## స్థానిక ఎన్నికలకు స్పీడ్ పెంచిన ఎన్నికల సంఘం

### జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌ల ఎంపిక

**హైదరాబాద్,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే క్రమంలో ఎన్నికల సంఘం స్పీడ్‌ను పెంచింది. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేసింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇవ్వనుంది. ఇప్పటికే మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లకు ఎంసీహెచ్‌ఆర్డీలో ఎన్నికల సంఘం ట్రైనింగ్ ఇచ్చింది. జిల్లా కలెక్టర్లకు తెలంగాణ ఎలక్షన్ కమిషన్, కీలక ఆదేశాలు జారీ చేసింది. మండల, జిల్లా పరిషత్, పంచాయతీ రిటర్నింగ్ అధికారులను ఫిబ్రవరి 10వ తేదీ లోపు ఎంపిక పూర్తి చేయాలని ఆదేశించింది. పంచాయితీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం ఎంపిక చేసిన రిటర్నింగ్ అధికారులకు ఫిబ్రవరి 12లోపు శిక్షణ పూర్తి కావాలని తెలిపింది. పోలింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు ఈ నెల 15లోపు శిక్షణ పూర్తి చేయాలని సూచించింది. పోలింగ్ సిబ్బందికి మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్‌తో శిక్షణ పూర్తి చేయాలని తెలంగాణ ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది.

## ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చావుదెబ్బ : హరీశ్‌రావు

**హైదరాబాద్,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):** ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కొట్టారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు మిగిలిందని విమర్శించారు. మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ ఘోర పరాజయంలో రాహుల్, రేవంత్ రెడ్డి పాత్ర అమోఘమని సెటైర్లు గుప్పించారు. ఇక్కడ హామీలు అమలు చేయకుండా, ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రాన కాంగ్రెస్‌కు ఓట్లు పడతాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ గ్యారెంటీల నిజస్వరూపం దేశవ్యాప్తంగా బట్టబయలైందని ఆక్షేపించారు. ఢిల్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆగమాగం చేసిన కులగణన ఆ పార్టీకి బెడిసికొట్టిందని విమర్శించారు. ఇప్పటికైనా తప్పులు ఒప్పుకొని, ప్రజలకు క్షమాపణ చెప్పి కులగణను మళ్లీ నిర్వహించాలని సూచించారు. అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసిన తర్వాత అప్పుడు ఇతర రాష్ట్రాల్లో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేసుకోవాలని హితవు పలికారు. లేదంటే రేవంత్ ఎక్కడ అడుగుపెట్టినా ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హరీష్‌రావు హెచ్చరించారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి నోటీసులు

**హైదరాబాద్,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):** మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి అల్వాల్ పోలీసులు ఇండియన్ కోడ్ సెక్షన్ 35(3) ప్రకారం శుక్రవారం నోటీసులు జారీ చేశారు. గతేడాది మార్చిలో జీహెచ్‌ఎంసీ అల్వాల్ సర్కిల్ కార్యాలయంలోకి విధుల నిర్వహణకు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి వెళ్తుండగా ఎమ్మెల్యే, ఆయన అనుచరులు అడ్డుకుని విధులకు ఆటంకం కలిగించారని డీసీ అల్వాల్ పోలీసులకు 6 మార్చి, 2024లో ఫిర్యాదు చేశారు. డిప్యూటీ కమిషనర్‌పై ఎమ్మెల్యే ఆయన అనుచరులు భౌతికదాడికి ప్రయత్నించడంతో పాటు అసభ్యంగా మాట్లాడారని, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆయన అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీసీ లిఖిత పూర్వకంగా పోలీసులను కోరారు. దీంతో దర్యాప్తు చేపట్టిన అల్వాల్ పోలీసులు ఎమ్మెల్యేతో పాటు మరో ఇద్దరికి నోటీసులను పంపారు.

## అసెంబ్లీ సాక్షిగా మాదిగలను అవమానించారు : మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):** నిండు అసెంబ్లీలో కేసీఆర్ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని అణగ తొక్కుతా అని అవమానిస్తే, 40 నిమి షాల ప్రసంగంలో రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ పేరు తీయకుండా అవమానించారన్నారని, ఎన్నో ఏళ్లుగా సమాజానికి దూరంగా ఉన్న తనను నరేంద్ర మోదీ గుర్తించి గుండెలకు హత్తుకుని హృదయంలో పెట్టుకున్నారన్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తన 30 ఏళ్ల పోరాటంలో ప్రతి చోటా తనతో పాటే నడిచిందన్నారు. తన 30 ఏళ్ల పోరాటంలో జాతి కోసం కొన్ని రోజులు కష్టపడితే సమాజంలో జరిగే అనేక కష్టనష్టాలపై పోరాటం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్‌కు ఉందని మందకృష్ణ మాదిగ అన్నారు. సమాజంలో అట్టడుగు వర్గం నుంచి వచ్చిన తమ ఉద్యమాన్ని గుర్తించి గుండెలకు హత్తుకున్న నరేంద్ర మోదీని, ఉద్యమానికి అడుగడుగున బాసటగా నిలిచిన సమాజానికి తాను రుణపడి ఉంటానని అన్నారు. సమావేశంలో మాజీ ఎంపీ బి.వెంకటేష్ నేత, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాదరావు, బీజేపీ దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, వివిధ సంఘాల నాయకులు సాయి కృష్ణ, సుధాకర్ గండే, పిట్ట శ్రీనివాస్ రెడ్డి,పెద్దాపురం నరసింహ, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, దాసన్న తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫోకస్

**హైదరా బాద్, ఫిబ్రవరి 8(హైదరాబాద్ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. లోకల్ బాడీ ఎన్నికలకు కేడర్‌ను గులాబీ పార్టీ సిద్ధం చేస్తోంది. శని వారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో వికారా బాద్ జిల్లా నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలపై కేడర్‌కు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలని గులాబీ పార్టీ పట్టుదలతో ఉంది. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా బీఆర్ఎస్ ఉంది. ఈ నేపథ్యంలో గ్రామాలను ప్రభావితం చేసే స్థానిక సంస్థల ఎన్నికలపై కారు పార్టీ దృష్టి సారించింది. మాజీమంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బీసీ నేతల సమావేశం ఆదివారం జరగనుంది. ఆదివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నారు. బీసీల కులగణనతోపాటు ప్రస్తుత రాజకీయాలపై బీఆర్ఎస్ తరఫున కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉంది.

# మోడీ రాజకీయాలతో చిత్తయిన కేజ్రీవాల్

### -సొంత నియోజకవర్గంలోనే ఓటమి చెందేలా వ్యూహాలు

### -మోడీని ఎదిరించాలని చూసి దెబ్బతిన్న ఆమ్ ఆద్మీ




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8(హైదరాబాద్ న్యూస్):** రాజకీయాల్లో ఎత్తులు పై ఎత్తులు..వ్యూహాలు, ప్రతి వ్యూహాలు సహజం. ఎదుటి పార్టీని బట్టి వ్యూహాలు పన్నాలి. అలా రాజకీయాలను మలుపుతిప్పడంతోనే అధికారం సాధ్యం. బిజెపి ఇప్పుడు ఇదే ఎత్తుగడలతో పనిచేస్తోంది. బిజెపి ఎక్కడా మడికట్టుకుని పాతకాలపు బూజుపట్టిన సిద్ధాంతాలతో లేదు. మోడీ అధికారం చేపట్టాక, రాజకీయాల గతిని మార్చారు. అందుకే ఆప్‌ను దెబ్బ కొట్టేందుకు తిరుగలేని వ్యూహం రచించారు. అవినీతి వ్యతిరేక నినాదంతో వచ్చిన కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయే వరకు వేచిచూసింది. అక్కడి నుంచే ఇక ఎదురుదాడితో రాజకీయం మొదలు పెట్టి, ఢిల్లీలో తిరుగులేని దెబ్బ కొట్టింది. బెంగాల్లో అనుసరించిన వ్యూహాన్ని బిజెపి ఢిల్లీలో అనుసరించింది. మమతా బెనర్జీ బెంగాల్లో గెలిచినా, ఎమ్మెల్యేగా ఓడారు. ఆమెను కదలకుండా చేయడంలో వ్యూహం పన్నారు. ప్రచారంలో దూకుడు ప్రదర్శించకుండా చేశారు. ఇప్పుడు కేజ్రీవాల్ విషయంలో అదే చేశారు. కేజ్రీవాల్‌ను ఓడించేందుకు వేసిన ఎత్తులు ఫలించాయి. వ్యూహాలు అనుకూలించాయి. ఆమ్ ఆద్మీ పేరుతో నేనో సామాన్యుడిని.. మీలో ఒకడినంటూ రాజకీయాల్లోకి వచ్చి.. ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు గెలిచి.. ముఖ్యమంత్రిగా పనిచేసిన అరవింద్ కేజ్రీవాల్ మరో సామాన్యుడి చేతిలో ఓడిపోయారు. ఢిల్లీ సీఎంగా ఉంటూ.. జాతీయ రాజకీయాల్లో మోదీని నిలువరించే నాయకుడిని తానేనంటూ దేశ వ్యాప్తంగా ఆప్‌ను విస్తరించే పనిలో పడ్డారు. ఢిల్లీ తర్వాత పంజాబ్‌లో ఆప్‌ను అధికారంలోకి తీసుకొచ్చి దేశం దృష్టిని ఆకర్షించారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్‌ను కాదని, తనకు మద్దతు ఇచ్చేలా రాజకీయ వ్యూహాలు పన్నారు. చివరికి మోదీ పన్నిన వ్యూహంలో చిక్కుకున్నారు. న్యూఢిల్లీ శాసనసభ స్థానం నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించిన అరవింద్ కేజ్రీవాల్.. నాలుగోసారి అదే నియోజవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయారు. తన ప్రత్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్‌పై స్వల్ప తేడాతో ఓటమి చెందారు. తక్కువ మెజార్టీతో ఓడిపోయినప్పటికీ ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బగా చూడాల్సి ఉంటుంది. తనను చూసి మిగిలిన 69 మంది ఆప్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేసిన కేజ్రీవాల్.. తన సొంత నియోజకవర్గంలో ఓడిపోవడం బిగ్ షాక్‌గా చెప్పుకోవాలి. ముఖ్యంగా ఢిల్లీలో అధికారంలోకి రావడంతో పాటు కేజ్రీవాల్‌ను ఓడించాలని మోదీ టార్గెట్‌గా పెట్టుకున్నారు. బయటకు చెప్పకపోయినప్పటికీ కేజ్రీవాల్‌ను రాజకీయంగా దెబ్బతీయాలంటే ఆయన సొంత నియోజకవర్గంలో ఓడించాలని టార్గెట్ ఫిక్స్ చేసి మరీ కేజ్రీవాల్‌ను ఓడించారనే ప్రచారం జరుగుతోంది. కేజ్రీవాల్ దేశ వ్యాప్తంగా తన పార్టీని విస్తరించే పనిలో మోదీని టార్గెట్ చేశారు. పరుష పదజాలంతో కేంద్రప్రభుత్వాన్ని టార్గెట్ చేయడంతో పాటు.. ముఖ్యంగా మోదీపై పదునైనా విమర్శలు చేసేవారు. కాంగ్రెస్ పరిస్థితి ప్రస్తుతం అంతంత మాత్రంగానే ఉండటంతో ఢిల్లీలో ఈసారి గెలిస్తే దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాలనే ఆలోచనలో కేజ్రీవాల్ ఉన్నారు. కాంగ్రెస్ లేకుండా అన్ని ప్రాంతీయ పార్టీలతో కలిపి ఓ కూటమిని ఏర్పాటుచేయాలనే ప్లాన్‌లో ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఈ క్రమంలో కేజ్రీవాల్‌ను ఎమ్మెల్యేగా తన సొంత నియోజవకర్గంలో ఓడించాలనే లక్ష్యంతో పర్వేష్‌ను రంగంలోకి దింపారు. మోదీ తన లక్ష్యసాధనలో సక్సెస్ అయినట్లు ప్రస్తుతం ఫలితాల సరళి చూస్తే అర్థమవుతోంది. విద్యావంతులు, ఉద్యోగులు ఓట్లు వేసే పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపులోనూ కేజ్రీవాల్ వెనుకబడ్డారు. ఆ తర్వాత ఈవీఎంల ఓట్ల లెక్కింపులో రెండు, మూడు రౌండ్లు స్వల్ప మెజార్టీ కనబర్చినప్పటికీ రెండు నుంచి మూడు వందలకు మించి అధిక్యం కనబర్చలేదు. మొత్తం 13 రౌండ్లకు గానూ మొదటి రౌండ్‌లో కేజ్రీవాల్‌పై పర్వేశ్ 74 ఓట్ల మెజార్టీ సాధించారు. రెండో రౌండ్‌లో కేజ్రీవాల్ 328 ఓట్లు ఎక్కువ సాధించారు. దీంతో కేజ్రీవాల్ స్వల్ప అధిక్యాన్ని కనబర్చారు. మూడో రౌండ్‌లో కేజ్రీవాల్ దాదాపు 90 ఓట్లు పర్వేష్‌పై ఎక్కువగా సాధించారు. ఆ తర్వాత నాల్గవ రౌండ్ పర్వేష్ అధిక్యం సాధించగా.. ఐదో రౌండ్‌లో కేజ్రీవాల్ అధిక్యాన్ని సాధించారు. ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదో రౌండ్‌లో పర్వేష్ అధిక్యాన్ని సాధించారు. దీంతో పది రౌండ్లు ముగిసే సమయానికి పర్వేష్ .. కేజ్రీవాల్‌పై 1844 ఓట్ల అధిక్యాన్ని కనబర్చారు. మిగిలిన మూడు రౌండ్ల లెక్కింపు తర్వాత పర్వేష్ స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు.

# ఇలా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి

- అప్పుడు కూటమి ఏర్పాటు అవసరమేముంది
- ఢిల్లీ ఫలితాల తీరుపై కాశ్మీర్ సిఎం ఓమర్ అబ్దుల్లా
- ఆప్, కాంగ్రెస్‌ల తీరుపై అసహనం



**శ్రీనగర్,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):** దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగానే ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్‌ను దాటి దూసుకుపోతోంది. అధికార ఆమ్‌ఆద్మ ఓడిపోగా, కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవలేదు. దీనిపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ ఆప్, కాంగ్రెస్‌లకు చురకలు అంటించారు. దిల్లీలో బలం ఉన్న ఆప్‌కు కాంగ్రెస్ సహకరించలేదని, అందువల్లే ఎన్నికల ఫలితాల్లో వెనకబడిపోతున్నారని మండిపడ్డారు. ఇంకా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి అంటూ వారి తీరుపై అసహనం వ్యక్తంచేశారు. దిల్లీ ఎన్నికల విషయంలో 'ఇండియా' కూటమిలో భాగమైన కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. దాంతో ఇరుపార్టీలు వేరువేరుగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించాయి. అంతేకాకుండా ఎన్నికల ప్రచారాల సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆప్‌పై పలు ఆరోపణలు చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఇండియా కూటమికి ప్రాముఖ్యం తగ్గిపోయిందంటూ ఆప్ సహా కూటమి నేతలు అసహనం వ్యక్తంచేశారు. దీనివల్ల ఆగ్రహానికి గురైన ఒమర్‌అబ్దుల్లా కలిసికట్టుగా లేకపోతే కూటమికి ముగింపు పలకాలంటూ వ్యాఖ్యానించారు. కేంద్రంలోని ఎన్డీయే సర్కారును గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిగా ఏర్పడ్డాయి. ఎన్నికల సమయంలో స్థానిక పార్టీలు బలంగా ఉన్న ప్రాంతాల్లో కాంగ్రెస్ పోటీ చేయకుండా వారికే అవకాశం ఇవ్వాలనే ఒప్పందంతో ఈ కూటమి ఏర్పడింది. కాగా ఆప్ అధికారంలో ఉన్న దిల్లీలో తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే అప్పటికే జరిగిన లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయాన్ని ఎదుర్కోవడంతో ఆప్ దానికి అంగీకరించలేదు. దీంతో రెండు కూటమి పార్టీలు ఒంటరి పోరుకు సిద్ధమయ్యాయి. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం పేలవమైన పనితీరుపై ప్రతిపక్ష వర్గాల మధ్య మేధోమథనం తీవ్రమైంది. ఇండియా అలయన్స్‌లో ముఖ్యమైన భాగస్వామి అయిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీ ఫలితాలపై సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌ను పంచుకున్నారు. రామాయణాన్ని షేర్ చేసిన ఒమర్ అబ్దుల్లా, 'మీలో మీరు మరింత పోరాడండి' అని రాశారు. దీని ద్వారా, ఎన్నికల సమయంలో ఇండియా అలయన్స్‌లో స్పష్టంగా కనిపించిన విభేదాలపై ఆయన వ్యంగ్య వ్యాఖ్య చేశారు. ఇంకా కొట్లాడుకోండి, ఇంకా దారుణ ఫలితాలు చూస్తారంటూ ఒమర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఢిల్లీ ఫలితాలపై స్పందిస్తూ.. రామాయణం వీడియోని షేర్ చేశారు ఒమర్ అబ్దుల్లా..ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రారంభ ట్రెండ్స్‌లో, భారతీయ జనతా పార్టీ మెజారిటీ సాధిస్తున్నట్లు కనిపిస్తోంది. అదే సమయంలో, ఆమ్ ఆద్మీ పార్టీ బీజేపీ నుంచి గట్టి పోటీని ఎదుర్కొంటోంది. ఢిల్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 36 సీట్లు అవసరం. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు కావల్సిన మేజిక్ ఫిగర్‌ను బీజేపీ దాటేసినట్లు కనిపిస్తుంది.

# అక్రమ వలసదారులను వెనక్కి పంపితే తప్పా..?

- ట్రంప్ తీరుతో మోడీని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్
- విదేశాంగ విధానం తెలియని కాంగ్రెస్ నేతలు



**వాషింగ్టన్,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):** అమెరికాలో అక్రమంగా తిష్టవేసిన వివిధ దేశాల వారిని గుర్తించి వెనక్కి పంపించే విషయంలో అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న చర్యలపై విమర్శలు రావడం సహజం. వీరంతా వీసా తీసుకుని అక్కడ తిష్టవేసిన వారు కాదు. మెక్సికో నుంచి నదులు, పర్వతాలు దాటి అక్రమంగా చేరినవారు మాత్రమే. ఇలాంటివారికి ఆ దేశం ఎందుకు గుర్తిస్తుందన్నదే ప్రశ్న. మనదేశంలో అయితే రోహింగ్యాలు, లేదా బంగ్లాదేశీలు చేరితే మనం ఊరుకుంటాం . కానీ ఇతరదేశాలు ఊరుకోవని గుర్తించాలి. అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించ డానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్న తీరును అభినందించాల్సిందే. అక్రమంగా తిష్టవేసిన వారు ఏదేశం వారైన వెళ్లగొట్టినప్పుడు వెళ్లకతప్పదు. దీనిని కూడా కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది. అమానుషమని గొంతు చించుకుంటోంది. మన విదేశాంగ విధానమేంటని ప్రశ్నిస్తోంది. ప్లకార్డులు పట్టుకుని పార్మలెంట్ ముందు గగ్గోలు పెడుతోంది. అమెరికా నుంచి అక్రమంగా గెంటేసి వారి జాబితాలో భారత్‌తో పాటు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారు కూడా ఉన్నారు. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి - 17 ప్రత్యేక విమానంలో తొలుత 104 మందిని అమృత్‌సర్‌కు పంపించారు. మరో 418మందిని గుర్తించి పట్టుకున్నట్లు కూడా అమెరికా మన విదేశాంగాశాఖకు తెలిపింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు గుర్తించారు. వీరంతా మెక్సికో ద్వారా అక్రమంగా తమ దేశంలో ప్రవేశించారని, వీరివద్ద ఎలాంటి పత్రాలు లేవని తెలుసుకున్నారు. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ సారథ్యంలో అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలించారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం చేసింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తిప్పి పంపించారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. చొరబాట్ల ద్వారా అక్రమంగా మరో దేశంలో ఉంటున్న వారికి చట్టబద్ధత అనేది ఉండదు. ఈ విషయం తెలిసీ కాంగ్రెస్ రాజకీయం చేయడం, విమర్శలు చేయడం కేవలం రాజకీయ ఎజెండా తప్ప మరోటి కాదు.

# ఆమ్ ఆద్మీ..అమీర్ బన్‌గయే

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(హైదరాబాద్ న్యూస్):** అరవింద్ కేజ్రీవాల్.. దేశ రాజకీయాల్లో ఈ పేరు ఒక సంచలనంగా దూసుకుని వచ్చారు. అవినీతికి వ్యతిరేకంగా జన్‌లోక్‌పాల్ వ్యవస్థను తీసుకురావాలని గాంధేయవాది అన్నా హజారే చేసిన దీక్షతో ఒక్కసారిగా క్రేజ్ సంపాదించారు. మధ్యతరగతికి ప్రతిబింబంగా అందరి దృష్టిని ఆకర్షించిన ఆయన.. అన్నా హజారే ఉద్యమంతో ఎదిగి ఆ తర్వాత ఆప్‌ను నెలకొల్పి ఢిల్లీ గద్దెనెక్కారు. కామన్ మ్యాన్ ప్రోత్సాహంతో సింహాసనాన్ని అధిష్టించిన కేజ్రీవాల్.. ఇప్పుడు వాళ్లు కొట్టిన దెబ్బకు తల్లడిల్లుతున్నారు. తాజా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఈ మాజీ సీఎం దారుణ ఓటమిని మూటగట్టుకున్నారు. ఢిల్లీలో మధ్యతరగతి ప్రజలు ఎక్కువ. దేశం నలుమూలల నుంచి వచ్చిన మిడిల్ క్లాస్ జనాల్లో చైతన్యం కూడా ఎక్కువే. అందుకే మార్పుకు శ్రీకారం చుడతారు, తమ జీవితాలు మారుస్తారనే నమ్మకంతో కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్‌కు మద్దతుగా నిలిచారు. కానీ ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో ఆప్ జాతీయ కన్వీనర్ పూర్తిగా విఫలమయ్యారు. అవినీతిని నిర్మూలిస్తారని అనుకుంటే అదే ఆరోపణలతో పరువు పోగొట్టు కున్నారు. లిక్కర్ స్కామ్‌తో ఏకంగా జైలుకు వెళ్లొచ్చారు. కేజ్రీవాల్‌తో పాటు ఆప్ ముఖ్య నేతలు మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్ కూడా కటకటాల పాలయ్యారు. దీనికి తోడు ఢిల్లీ సీఎం అధికార నివాసానికి సుమారుగా రూ.33 కోట్ల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్లు కాగ్ నివేదికలో తేలింది. ఇవన్నీ చూసిన ప్రజలు తట్టుకోలేకపోయారు. మార్పు తీసుకొస్తారని భావిస్తే ఢిల్లీని మరింత అగాథంలోకి కేజ్రీవాల్ నెట్టేశారనే భావన ప్రజల్లో పెరిగిపోయింది. అవినీతిని అంతమొందిస్తాడని భావిస్తే అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోవడం, జైలు పాలవడం, గెలుపు కోసం సాధ్యం కాని అడ్డగోలు హామీలు ఇవ్వడం, విశ్వసనీయత కోల్పోవడం, లెఫ్టినెంట్ గవర్నర్‌తో వరుస వివాదాలు, యమునా నది ప్రక్షాళన చేయకపోవడం, వాతావరణ కాలుష్యం పెరగడం లాంటివన్నీ కేజ్రీవాల్ మీద ప్రజల్లో వ్యతిరేకత పెరిగేలా చేశాయి. దీంతో ఇన్నాళ్లూ ఆప్‌కు సపోర్ట్‌గా ఉన్న మధ్యతరగతి ప్రజలు ఒక్కసారిగా రివర్స్ అయ్యారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు తెలిపారు. అందుకే ఆ పార్టీ 27 ఏళ్ల తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది. కేజ్రీవాల్‌తో సహా జైలుకు వెళ్లొచ్చిన ఆప్ నేతలను మధ్యతరగతి ప్రజలు ఓడించారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఢిల్లీ జనాభాలో 40 శాతం ఉన్న మిడిల్ క్లాస్ ప్రజలు కొట్టిన దెబ్బ నుంచి కేజ్రీవాల్ కోలుకోవడం అసాధ్యమనే కామెంట్స్ వస్తున్నాయి.